నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

సంపుటి11 | సంచిక 90
గురువారం | 25 జనవరి 2018 | హైదరాబాద్ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, శుక్ల పక్ష తిథి : అష్టమి ఉ.10.40, భరణి తె.3.42, వర్జ్యం మ.1.46 నుంచి 3.19 వరకు
రాహుకాలం: మ.1.30 నుంచి 3.00 వరకు; దుర్ముహూర్తం: ఉ.10.00 నుంచి 10.48 వరకు, తిరిగి మ.2.48 నుంచి 3.36 వరకు, సూర్యోదయం : ఉ.6.53 గం; సూర్యాస్తమయం: సా. 6.04 గం.



కృష్ణకుమారి అస్తమయం

- కృష్ణకుమారి వయసు 83 ఏళ్లు
- కొంత కాలంగా అనారోగ్యం
- చివరి రోజుల్లో ఒంటరిగా గడిపిన నటి కృష్ణకుమారి
- బెంగుళూరు శివార్లలో ఫామ్ హౌస్
- భర్త కట్టించిన ఇంట్లోనే ఉండేందుకు కృష్ణకుమారి ఆసక్తి
- 110కి పైగా తెలుగు సినిమాల్లో నటించిన కృష్ణకుమారి

వివరాలు 10లో

మూడో దాణా కేసులో
లాలూకు ఐదేళ్ల జైలు



- దాణా స్కామ్‌లో మూడో కేసులోనూ లాలూను దోషిగా ప్రకటించిన కోర్టు
- రాంచిలోని సీబీఐ ప్రత్యేక కోర్టు నిర్ణయం
- ఇప్పటికే మరో రెండు కేసుల్లో లాలూకు శిక్షలు
- జగన్నాథ్ మిశ్రానూ దోషిగా ప్రకటించిన కోర్టు
- దారి మళ్లిన రూ. 33.67 కోట్లు

రాంచీ : మరో దాణా స్కామ్ కేసులో ఆర్జేడీ అధినేత, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌ను దోషిగా రాంచిలోని సీబీఐ ప్రత్యేక కోర్టు బుధవారం ప్రకటించింది. లాలూ దాణా స్కామ్‌కు సంబంధించి దోషిగా తేలిన మూడో కేసు ఇది. మరో రెండు కేసుల్లోనూ ఆయన ఇప్పటికే దోషిగా నిరూపితం అవడమే కాకుండా, కోర్టు శిక్షలు ఖరారు చేసింది. బీహార్ రాష్ట్రంలో 1990 తరువాత చోటు చేసుకున్న దాణా స్కామ్‌పై పలు కేసులను సీబీఐ కోర్టు విచారణ జరుపుతోంది. 1992-93లో చైబాసా ట్రెజరీ మిగతా 6లో

ఘనంగా రథ సప్తమి



రథ సప్తమి సందర్భంగా తిరుమాడ వీధుల్లో సూర్యప్రభ వాహనంపై విహరిస్తున్న శ్రీనివాసుడు


కొత్త తరహాలో ఉగ్రదాడులు

ప్రమాదం పొంచి ఉందన్న నిఘా వర్గాలు



- భారత్‌లో కొత్త తరహా దాడులకు ఉగ్రవాదుల ప్లాన్
- హెచ్చరించిన నిఘా సంస్థలు
- గణతంత్ర దినోత్సవాలు ముగిసే వరకు ఏమాత్రం అలసత్వం వద్దు
- ఢిల్లీ సహా అన్ని రాష్ట్రాలకు కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికలు
- ప్రముఖులు పర్యటించే ప్రాంతాల్లో 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి
- పాక్ ఉగ్ర స్థావరాలపై పంజా విసిరిన అమెరికా

న్యూఢిల్లీ : గణతంత్ర దినోత్సవాలు ముగిసే వరకు ఏమాత్రం అలసత్వం ప్రదర్శించవద్దని, ఉగ్రవాదులు దాడులకు పాల్పడవచ్చని కేంద్ర నిఘా సంస్థలు హెచ్చరికలు జారీ చేశాయి. ఢిల్లీ సహా అన్ని రాష్ట్రాల్లో ఉగ్ర దాడులకు పాల్పడే అవ కాశం ఉందని, ప్రముఖులు పర్యటించే ప్రాంతాల్లో 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని నిఘా సం స్థలు హెచ్చరించాయి. ప్రముఖులకు మిగతా 6లో



పవన్ పర్యటనలో అపశ్రుతి
చెప్పు విసిరిన యువకుడు



- ఖమ్మం జిల్లాలో ఘటన
- వాహనంపై పడిన చెప్పు
- దాడిని పట్టించుకోనన్న పవన్

వివరాలు 2లో

'పద్మావత్'పై కర్ణి సేన పగ



11లో

ఆప్‌కు ఊరట
ఉప ఎన్నికకు తొందర వద్దన్న హైకోర్టు



- అప్పటి వరకు ఉప ఎన్నికల తేదీ ప్రకటించవద్దు
- హైకోర్టును ఆశ్రయించిన 20 మంది ఆప్ ఎమ్మెల్యేలు
- ఇసి వివరణ కోరిన కోర్టు
- అనర్హతపై స్టే ఉత్తర్వుకు కోర్టు నిరాకరణ
- తదుపరి విచారణ 29న

వివరాలు 6లో



ఛత్తీస్‌గఢ్‌లో విరుచుకుపడ్డ మావోలు

నలుగురు జవాన్ల మృతి

- ఇరపనార్ అటవీ ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్
- పోలీసు బెటాలియన్‌పై మావోయిస్టుల దాడి ఎనిమిది మంది జవాన్లకు గాయాలు
- క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలింపు
- మావోయిస్టుల కోసం ముమ్మరంగా గాలింపు

వివరాలు 6లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

కాళేశ్వరంతో
తీరనున్న కష్టం

కేంద్ర కమిటీ ప్రశంసలు



- దేశ ప్రగతికి ఈ ప్రాజెక్ట్ తోడ్పాటు
- అనుకున్న విధంగానే వేగంగా పనులు
- నిర్ణీత కాల పరిమితిలో కాళేశ్వరం పూర్తి
- అన్ని రాష్ట్రాల్లో తాగు, సాగునీటి పథకాలకు ప్రాధాన్యం

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కాళేశ్వరం ప్రాజెక్ట్ దేశ ప్రగతికి తోడ్పడుతుందని కేంద్ర పర్యావరణ కార్యదర్శి సీకే మిశ్రా అన్నారు. ఈ ప్రాజెక్టు పనుల తీరు స్వయంగా తెలుసుకోవడానికి, కేంద్ర ప్రభుత్వం నుంచి కాళేశ్వరంకు ఇంకా ఏ విధమైన సహకారం, ప్రోత్సహం మిగతా 6లో



- తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి
- రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం
- రానున్న రోజుల్లో విమానయాన రంగం మరింత అభివృద్ధి
- దావోస్‌లో పలు ప్రముఖ కంపెనీలతో మంత్రి కెటీఆర్ చర్చలు

రండి రండి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొంటున్న మంత్రి కెటి రామారావు రెండో రోజు పలు ప్రముఖ కంపెనీలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశాల్లో అయా కంపెనీలను తెలంగాణలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. తెలంగాణ ప్రభుత్వ పారిశ్రామిక విధానం, తెలంగాణలోని పెట్టుబడుల అనుకూల వాతావరణాన్ని మంత్రి వారికి వివరించారు. ఉదయం ఏయిర్ ఏషియా గ్రూప్ సియివో అంతోనీ ఫెర్నాండెస్, ఉప కార్యనిర్వహనధికారిణి ఏయిరీన్ ఒమర్ తో మంత్రి సమావేశం అయ్యారు. దేశంలో రానున్న రోజుల్లో విమానయాన రంగం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. హైదరాబాద్లోని విమానాశ్రయం అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు గెలుచుకున్నదని తెలిపారు. నోవార్టిస్ కంపెనీ పబ్లిక్ పాలసీ హెడ్ పెట్రా లక్స్ తో మంత్రి సమావేశం అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ఫార్మసిటీ గురించి వివరించారు. నగరం ఇప్పటికే భారతదేశ లైఫ్ సైన్సెస్ క్యాపిటల్‌గా ఉందన్నారు. నగరంలో నొవార్టిస్ కార్యకలాపాల విస్తరణపైన ఈ సమావేశంలో చర్చ జరిగింది. నోవార్టిస్ కు నగరంలో అర్ అండ్ డి, డాటా సపోర్ట్, అనాలిటిక్స్ కార్యకలాపాలు కొనసాగిస్తున్నదని, హైదరాబాద్ నగరంలో సంస్థ అభివృద్ధి పట్ల తాము సంతృప్తిగా ఉన్నామని లక్స్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న 90 వేల చదరపు అడుగుల ల్యాబోరేటరీని రెట్టింపు చేయనున్నట్లు, కొత్తగా సూమారు మరో 150 మంది పరిశోధన సిబ్బందిని నియమించుకోనున్నట్లు తెలిపారు. కంపెనీ కార్యకలాపాల విస్తరణ ద్వారా నగరంలోని జినోమ్ వ్యాలీ అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుందని,పూర్తి వివరాలను నోవార్టిస్ త్వరలోనే అందిస్తుందని మంత్రి కెటి రామారావు తెలిపారు. మిత్సుబిషి హెవీ ఇండస్ట్రీస్ కార్యనిర్వహాక ఉపాధ్యక్షులు కెన్ కవాయి బృందంతో సమావేశం అయ్యారు. తమ కంపెనీ భారీ ప్రాజెక్టుల అవకాశాల మిగతా 6లో

అంతే ఇంతే!



సినిమాల్లో చెక్కులు, క్యాపిటల్చాయ్ ఇప్పుడేమో చెప్పులు వస్తున్నాయ్

ఖర్మకొద్దీ బాబు సీఎం

- రాజకీయాలను మార్చేందుకే నేను వచ్చా
- మన కర్మకు చంద్రబాబు సీఎం అయ్యారు : వై.ఎస్.జగన్
- బాబు టెంకాయ కొడతారే తప్ప పనులు చేయరు
- విదేశాలకు వెళ్లిన బాబు ఒక కంపెనీ తేలేదు ఒక ఉద్యోగం ఇవ్వలేదు
- కానీ విమాన ప్రయాణ ఖర్చుల కింద రూ.200 కోట్ల రాష్ట్రానికి భారంగా వేశారు
- ప్రజా సంకల్ప యాత్ర సభలో వై.ఎస్.జగన్ ధ్వజం

(సూళ్లూరుపేట సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పుడు దేశాలు పట్టుకొని తిరుగుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మండిపడ్డారు. గడిచిన నాలుగేళ్లలో చంద్రబాబు 22సార్లు విదేశీ పర్యటనలు చేశారని, అయినప్పటికీ ఒక్క ఉద్యోగం కూడా తీసుకురాలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విదేశీ పర్యటనల కోసం సాధారణ విమానాల్లో కాకుండా ఖరీదైన ప్రైవేట్ విమానాల్లో చంద్రబాబు తిరిగారని విమర్శించారు. ఓ పక్క రాష్ట్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే తన విదేశీ పర్యటనలకోసం కనీసం రూ.200 కోట్లు ప్రజాధనం వృధా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 70వ రోజు ప్రజాసంకల్పయాత్రలో మిగతా 6లో



గజల్‌కు బెయిల్



- నాంపల్లి కోర్టు ఉత్తర్వులు జారీ
- రూ. 10 వేల నగదు, ఇద్దరు వ్యక్తుల పూచీకత్తు
- వారంలో రెండు సార్లు పంజాగుట్ట
- పోలీస్ స్టేషన్ ముందు హాజరు కావాలని ఆదేశాలు
- ఏ-2 నిందితురాలు పార్వతికి ముందస్తు బెయిల్ మంజూరు

2లో

బ్యాంకులకు భారీ ఉద్దీపన

- భారత చరిత్రలో అతిపెద్ద రీకాపిటలైజేషన్ ప్లాన్
- వెల్లడించిన కేంద్రం
- మొండి బకాయిలను వసూలు చేస్తామన్న అధికారులు
- ఎస్‌బీఐకి రూ. 8,800 కోట్లు
- ఐడీబీఐకి రూ. 10,610 కోట్లు



5లో

సూర్య
హైదరాబాద్
గురువారం
25 జనవరి 2018
2

గజల్ శ్రీనివాస్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: లైంగిక వేధింపుల కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో ఉన్న గజల్ శ్రీనివాస్‌కు బుధవారం నాంపల్లి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అలాగే ఏ-2 నిందితురాలిగా ఉన్న పార్వతికి కూడా ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ప్రతి బుధ, ఆదివారాల్లో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని కోర్టు షరతు విధించింది. రిమాండ్‌లో ఉన్న శ్రీనివాస్‌కు బెయిల్ మంజూరు చేయాలంటూ ఆయన తరపు న్యాయవాది వేసిన పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. గజల్‌కు బెయిల్ ఇవ్వద్దంటూ పంజాగుట్ట పోలీసులు కౌంటర్ వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ కేసులో ఇంకా చాలామందిని విచారించాల్సి ఉందని, ఈ కేసులో రెండో నిందితురాలిగా ఉన్న పార్వతిని ఇప్పటి వరకు ఎందుకు అరెస్టు చేయలేదని కోర్టు పోలీసులను ప్రశ్నించింది. పరారీలో ఉన్నందున అమెను అరెస్టు చేయలేదని పోలీసుల తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. కాగా..పార్వతి కూడా ముందస్తు బెయిల్ కోసం కోర్టులో పిటిషన్ ధాఖలు చేసింది. గజల్‌తో పాటు పార్వతి ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ జరిగిన అనంతరం కోర్టు ఈ మేరకు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

టీడీపీ ఆఫీస్‌లో పరిటాల రవి వర్ధంతి

విజయవాడ, మేజర్‌న్యూస్: టీడీపీ కార్యాలయంలో పరిటాల రవి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, దేవినేని చందు, ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దేవినేని మాట్లాడుతూ కార్మికశాఖ మంత్రిగా పరిటాల రవి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఎన్నో పోరాటాలు చేసిన పరిటాల రవి ఆనాటి కుట్రలకు బలి అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే పేరూరు డ్యాం, భైరవనదిప్ప ప్రాజెక్ట్ టెండర్లు పిలుస్తామని తెలిపారు.

బాబు పాలనలో రాజ్యాంగ స్ఫూర్తి ఏది?

వైసీపీ నేత విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మేజర్‌న్యూస్: రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా, రాజ్యాంగ నిర్మాతలు ఊహించినదానికి భిన్నంగా చంద్రబాబు పాలన సాగుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి మండిపడ్డారు. ప్రతిపక్షం, మహిళలు, దళితులు, మీడియాపై దాడులు పెరిగిపోయాయని, అన్యాయం, అక్రమాలు, ధనార్జనే ధ్యేయంగా టీడీపీ పాలన సాగుతుందని ఆయన విమర్శించారు. వైసీపీ సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి ఆయన బుధవారం విశాఖపట్నంలో విలేకరులతో మాట్లాడారు. వ్యవస్థలను మేనేజ్ చేసే ఘనుడు చంద్రబాబు అని, ప్రభుత్వంలోని న్యాయ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నుంచి 22మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారని, వారిలో కొందరిని మంత్రులుగా చేసి రాజ్యాంగ వ్యవస్థను నీరుగార్చారని విజయసాయిరెడ్డి విమర్శించారు. అనర్హత వేటువేయాల్సిన ఫిరాయింపు ఎమ్మెల్యేలకు మంత్రిపదవులు ఇవ్వడం ఇదే తొలిసారి అని అన్నారు. ఒక సామాజిక వర్గానికి కొమ్ము కాస్తూ.. మిగతా సామాజిక వర్గాలను, ప్రజలను విస్మరించేలా కార్యనిర్వాహక యంత్రాంగం వ్యవహరిస్తోందని అన్నారు. భూసేకరణ చట్టంలో తనకు అనుకూలంగా మార్పులు చేసుకొని, ప్రాజెక్టులన్నింటినీ తన మనుషులకు వచ్చేలా చంద్రబాబు చూశారని ఆరోపించారు. ప్రాజెక్టులు, కాంట్రాక్టుల ద్వారా ఆర్జించిన అవినీతి సొమ్మును మనీలాండరింగ్ ద్వారా విదేశాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. డీజీపీ నియామకం విషయంలో అకస్మాత్తుగా మార్పులు చేసి తన అడుగులకు మడుగులొత్తేవాళ్లని నియమించుకున్నారని దుయ్యబట్టారు. ఫైబర్ గ్రిడ్ పేరుతో డిజిటల్ మీడియాతో నియంత్రించే పరిస్థితిని చంద్రబాబు తీసుకొచ్చారని, తనకు గిట్టని చానెళ్లను, వ్యతిరేక చానెళ్లను లాకౌట్ చేసే పరిస్థితి కల్పించారని అన్నారు. అనుమతిలేని బోటులో రాష్ట్రపతి సతీమణిని ప్రయాణించేలా చేసి చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రానికి అపకీర్తి తెచ్చిందని అన్నారు. వైసీపీ కార్యకర్తలను నడిరోడ్డుమీద నరికి చంపినా అందుకు బాధ్యులను అరెస్టు చేయడం లేదని, చట్టవ్యతిరేక శక్తులను బాబు ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. ఏపీకి ప్రత్యేక హోదా సంజీవిని హోదా సాధించేవరకు పోరాటం చేస్తూనే ఉంటామని విజయసాయిరెడ్డి అన్నారు.

బీజేపీతో కలుస్తామని చెప్పలేదు : వైసీపీ నేత విజయసాయిరెడ్డి

రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎవరితోనైనా కలిసి పని చేస్తామని జగన్ చెప్పారే తప్ప బీజేపీతో కలుస్తామని చెప్పలేదని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా నిజంగా సంజీవినే అని అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం వైసీపీ పోరాడుతుందని తెలిపారు. ఏపీకి రైల్వే జోన్ కోసం పార్లమెంట్‌లోఎన్నో సార్లు అడిగామని, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ వచ్చే వరుకు పోరాడుతామని ఎంపీ విజయసాయి స్పష్టం చేశారు.

రాజకీయాల్లో పవన్ పాపం పసివాడు

కాంగ్రెస్ నాయకురాలు రేణుకాచౌదరి



ఖమ్మం, మేజర్‌న్యూస్: రాజకీయాల్లో జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పాపం పసివాడు టైపు అంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, కేంద్రమాజీ మంత్రి రేణుకా చౌదరి ఎద్దేవా చేశారు. తెలంగాణ యాత్రలో భాగంగా జన సేన అధినేత పవన్ కళ్యాణ్ బుధవారం ఖమ్మంలో పర్యటించారు. ఈ సంద ర్భంగా రేణుకా చౌదరి మాట్లాడుతూ పవన్ తనస్థాయికి మించి ఊహిం చుకుం టున్నారన్నారు. పవన్ వల్ల కాంగ్రెస్‌కు వచ్చే నష్టమేమీ లేదన్నారు. 2019 ఎన్నికల్లో జిల్లాలో పార్టీని ముందుండి నడిపిస్తానన్నారు. ఎవరు అడ్డువస్తారో చూస్తానంటూ రెచ్చిపోయిన ఆమె, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో గెలుపు కాంగ్రెస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. తాను ముఖ్యమంత్రి రేసులో లేనని, అంత ఆశ కూడా తనకు లేదని రేణుకా చౌదరి స్పష్టం చేశారు. అయితే, కాంగ్రెస్‌లోని ప్రతి కార్యకర్త సీఎం అభ్యర్థేనని పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వానివి మాటలే తప్ప, చేతలు లేవని విమర్శించారు.

మార్చి 24న ఓటర్ల తుదిజాబితా

ఎన్నికల సంఘం సీఈవో అనూప్‌సింగ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : మార్చి 24న రాష్ట్ర ఓటర్ల తుదిజాబితా ప్రకటిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈవో అనూప్‌సింగ్ తెలిపారు. 2018 ఓటర్ల జాబితా విడుదలపై ఆయన షెడ్యూల్‌ను ప్రకటించారు. రాష్ట్రంలో పోలింగ్ స్టేషన్ల ప్రతిపాదనలపై కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ఇంకా అనుమతి రాలేదన్నారు. రాష్ట్రంలోని 83 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి షెడ్యూల్‌ను విడుదల చేశారు. 2018 జనవరి ఒకటవ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ నెల 23న డ్రాఫ్ట్ రోల్ ప్రకటన, ఈనెల 23 నుంచి ఫిబ్రవరి 14 వరకు అభ్యంతరాలు, సవరణలు, ఫిబ్రవరి 4 నుంచి 11వరకు ప్రత్యేక అవగాహన శిబిరాలు, మార్చి 5న అభ్యంతరాల అనంతరం జాబితా, మార్చి 15న ఓటర్ల డాటా అప్‌డేట్, మార్చి 22న తుదిజాబితా ప్రింటింగ్, మార్చి 24న ఓటర్ల తుదిజాబితా ప్రకటిస్తారు.

బీసీ ధ్రువీకరణ పత్రం పొందిన రోజే పండుగ

కాపు ఉద్యమనేత ముద్రగడ



గుంటూరు, మేజర్‌న్యూస్: బీసీ కుల ధ్రువీకరణపత్రం పొందిన రోజే కాపులకు నిజమైన పండుగ రోజని మాజీ మంత్రి, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం తెలిపారు. ఆయన చీరాల వెళుతూ మార్గమధ్యలో బాపట్ల, పొన్నూరుల్లో విలేకర్లతో మాట్లాడారు. అసెంబ్లీ లో కాపు రిజర్వేషన్ బిల్లు ఆ మోదం పొందిందన్నారు. విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పిం చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు. కాపుజాతిని బీసీలలో చేర్చే విధంగా పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేసి రాష్ట్రపతి ఆమోదముద్ర వేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం పోస్టులకు నోటిఫికేషన్లను ప్రకటించబోతుందని ఆ ఉద్యోగాలకు కాపులకు బీసీ కోటాలో ఉద్యోగవకాశాలు కల్పించాలని కోరారు. అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్ళు గడుస్తున్నా రిజర్వేషన్లు అమలుల్లోకి రాకపోవడంతో కాపు నిరుద్యోగులు ఉద్యోగాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాపులు సుఖపడేవిధంగా ఆకలి తీర్చే కాపు బీసీ రిజర్వేషన్లపై అన్యాయం చేయవద్దని యువతలో పెరుగుతున్న ఉద్రిక్తతను తగ్గించాలని కోరారు. పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి, జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యతో కాపులను బీసీలలో చేర్చాలని, సెన్సార్ చేయవద్దని కోరామన్నారు.

పవన్‌పై వీహెచ్ మరోసారి ఫైర్

- సంస్కృతి గురించి పవన్ మాట్లాడడం హాస్యా స్పదం
- తానెమో మూడు పెళ్లిళ్లు చేసుకోవచ్చు
- ఆయన రెండవ భార్య పెళ్లి చేసుకుంటానంటే బెదరిస్తారా?
- ఏఐసీసీ కార్యదర్శి వీహెచ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: అవినీతి, అక్రమాలపై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడటం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, ఏఐసీసీ కార్యదర్శి వి.హనుమంతురావు ప్రశ్నించారు. బుధవారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ ప్రాణహిత ప్రాజెక్టు పేరుమార్చి రూ. 50 వేల కోట్ల మేర అక్రమాలకు పాల్పడ్డారన్నాని, ఇది పవన్‌కల్యాణ్ కు కన్పించలేదా? అని ప్రశ్నించారు. టీ-జాక్ చైర్మన్ కోదండరాంను రాష్ట్రంలో తిరగనివ్వడం లేవని, మాదిగ రిజర్వేషన్ల కోసం దీక్ష చేసిన మందకృష్ణమాదిగను అరెస్ట్ చేశారని, ఆవేమీ పవన్‌కళ్యాణ్‌కు కనిపించడం లేదా? అని వీహెచ్ ప్రశ్నించారు. పవన్ మీద అనేక ఆరోపణలు వచ్చాయన్న ఆయన, వాటికి వేటికి సమాధానం చెప్పలేదని ఆయన వ్యాఖ్యానించారు. సంస్కృతిపై గొప్పలు చెబుతున్న పవన్ కళ్యాణ్ , ఎన్ని పెళ్లిళ్లు చేసుకోవాలో చెబితే బాగుండేదని ఎద్దేవా చేశారు. సంస్కృతి, సంప్రదాయాల గురించి మాట్లాడే పవన్, మూడు పెళ్లిళ్లు చేసుకోవచ్చా ?అని ప్రశ్నించారు. పవన్ అయితే మూడు పెళ్లిళ్లు చేసుకోవచ్చు కానీ ఆయన విడాకులిచ్చినా ఆమె మాత్రం మల్లి పెళ్లిచేసుకోవద్దా ? అని నిలదీశారు. పవన్ తన రెండో పెళ్ళాన్ని మరో పెళ్లి చేసుకోవద్దని, తన అభిమానులద్వారా బెదిరించింది నిజం కాదా ? అంటూ వీహెచ్ సూటిగా ప్రశ్నించారు. పవన్ తను ఫాలో అవుతున్న సంస్కృతి పై వచ్చిన ఆరోపణలకు ఎందుకు స్పందించరని? నిలదీశారు. సంస్కృతిని ఫాలో కాని పవన్ కళ్యాణ్ సంస్కృతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అవినీతి పై పోరాడుతానంటున్న పవన్ కు ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అవినీతి కనబడటం లేదా ? వీహెచ్ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన 38వేల కోట్ల అవినీతి పవన్‌కు కనబడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ రాసిచ్చిన స్పీచ్ నే పవన కళ్యాణ్ చదువుతున్నారని, అలా కాకుండా వాస్తవాలు తెలుసుకుని కేసీఆర్ కు పవన్ భజన చేయడం మానుకోవాలని సూచించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ,తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌లకు పవన్‌కళ్యాణ్ రాజకీయ పావుగా మారాడని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ నిన్న చంద్రబాబు, నేడు కేసీఆర్ కు భజన చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కులాల మధ్య చిచ్చు పెడుతున్న పవన్ ప్రశ్నించకపోవడం ఆయన నైజాన్ని తెలియజేస్తోందన్నారు. ఎవరితో ఎన్ని భజనలు చేయించుకున్నా , కేసీఆర్ కు టైం దగ్గర పడిందని వి.హనుమంతరావు అన్నారు. కేటీఆర్, చంద్రబాబు ఇక్కడ తిట్టుకుంటారని, విదేశాల్లో కలిసి ఫోటోలు దిగుతున్నారన్నారు.

వైసీపీ రోజురోజుకు ఉనికి కోల్పోతోంది

టీడీపీ నేత బోండా ఉమా



విజయవాడ, మేజర్‌న్యూస్: వైసీపీ రోజురోజుకు ఉనికి కోల్పోతోందని టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమా విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ కేసుల నుంచి తప్పించుకునేందుకే జగన్ యాత్రలు చేపట్టారని ఆరోపించారు. ప్రతిపక్ష నేతగా జగన్ రాష్ట్ర అభివృద్ధికి ఒక్క సలహా ఇచ్చారా అని ప్రశ్నించారు. ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కోర్టుల్లో కేసులు వేయిస్తున్నా రని ఆయన మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందన్న అక్కసు తో జగన్ పక్క రాష్ట్రాల వారిని రెచ్చగొడుతున్నారని బోండా ఉమా విరుచుకు పడ్డారు. స్వార్థం కోసం రైతులు, ప్రజలకు అన్యాయం చేస్తున్నారన్నారు. జగన్ మాటలను, ప్రచారాలను ప్రజలు నమ్మడం లేదని బోండా ఉమా తెలిపారు.

ఆర్టీఎ భవన అగ్నిప్రమాద ఘటనపై మంత్రి ఆరా

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఖైరతాబాద్‌లోని ఆర్టీఎ కార్యాలయం పాత భవనం అగ్నిప్రమాదానికి గురైన ఘటనపై మంత్రి మహేందర్ రెడ్డి ఆరా తీశారు. బుధవారం ఆయన ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అగ్నిప్రమాదానికి కూలినిక భవనంలోని విద్యుత్ తీగలు దొహదం చేశాయని జేటీసీ పాండురంగ నాయక్ వివరించారు. ఈ సందర్భగంగా పాత కాలిన రికార్డుల వివరాలను మంత్రి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఈ ఘటనపై విచారణ జరిపిస్తామని చెప్పారు. అలాగే భవనం మరమత్తులకు రూ. 10లక్షలు వెంటనే విడుదల చేస్తామని చెప్పారు

నియోజకవర్గాల పెంపు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం : టీటీడీపీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: అసెంబ్లీ నియోజకవర్గాల పెంపు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఇ.పెద్దిరెడ్డి అన్నారు. బుధవారం ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గాలను ఎప్పుడో పెంచాల్సిందన్నారు. నియోజకవర్గాల పెంపుతో టీఆర్ఎస్‌కు వచ్చే లాభమేమీ ఉండదన్నారు. అంతిమంగా ఓటు వేయాల్సింది ప్రజలేనన్నారు. సీఎం కేసీఆర్‌ను పవన్ కల్యాణ్ పొగడటం వెనుక ఆంతర్యమేమిటో తెలియదని, ఎవరు ఎవరితో కలిసి వెళ్తారో ఇప్పుడే చెప్పలేమని పెద్దిరెడ్డి వ్యాఖ్యానించారు.

బీసీల జనాభా ప్రకారం గురుకులాలు

- అబ్దుల్లాపూర్‌మెట్ గురుకుల పాఠశాలలో ఐఐటీ
- నీట్ కోచింగ్ సెంటర్ ప్రారంభించిన మంత్రి జోగు రామన్న



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రెసి డెన్షియల్ పాఠ శాలలను ఏర్పాటు చేస్తున్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్‌మెట్‌లో గల గురుకుల పాఠశాలలో ఐఐటీ, నీట్ కోచింగ్ సెంటర్‌ను మంత్రి జోగురామన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ ఛైర్మన్ తాడూరిశ్రీనివాస్, బీసీ వెల్ఫేర్ కమిషనర్ అనిత రాజేందర్, బీసీ గురుకుల సెక్రటరీ మల్లయ్య భట్టు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోగురామన్న మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడినంక బీసీ జనాభాకు తగ్గట్టుగా సీఎం కేసీఆర్ గురుకులాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా 386 మంది విద్యార్థులకు నీట్, ఐఐటీ కోచింగ్ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా... గత ప్రభుత్వాల హయాంలో జనాభాలో అధిక శాతం ఉన్న బీసీ సామాజిక వర్గానికి కేవలం 23 రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేశారు. ఇక సీఎం కేసీఆర్ ఏకంగా ఎస్సీలకు గతంలో 130 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండగా మరో 130 అదనంగా మంజూరు చేశారు. ఎస్టీలకు గతంలో 70 ఉండగా వారికి మరో 50 పాఠశాలలను పెంచారు. మైనార్టీలకు 71 నూతన రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేసిన ప్రభుత్వం బీసీలకు మాత్రం మొండి చేయి చూపింది. జనాభాలో 12 శాతం ఉన్న మైనార్టీల కోసం 71 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం అభినందించాల్సిందే. కానీ...! జనాభాలో 59 శాతం ఉన్న బీసీ సామాజిక వర్గాలకు నూతన రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేయకపోవడంతో బీసీలు ఆందోళన చెందుతున్నారు. బీసీలలో ఉన్న అనైక్యతే కాలకులకు వరంగా మారింది. స్వాతంత్ర్యం వచ్చి ఆరు దశాబ్దాలు గడిచినా నేటికీ బీసీలు ఉన్నత స్థానాలకు ఎదగక పోవడానికి ముఖ్యకారణం విద్యే. ఆ విద్యను దూరం చేసే విధంగా ఎత్తుగడలను వేస్తోన్న పాలకులు బీసీలను నేటికీ ఓటుబ్యాంకుగానే వాడుకుంటున్నాయి. ఇక గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు పాలకుల నిర్లక్ష్యం కారణంగానే చదువులకు దూరమవుతున్నారు. ఆయా పాఠశాలల్లో సరియైన మౌలిక వసతులు లేకపోవడం ఒక కారణం కాగా, సిబ్బంది కొరత మరో కారణంగా మారింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం లేక పోవడంతో కొంత మంది పేదవర్గాల ప్రజలు ప్రైవేటు పాఠశాలలను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల ఫీజుల ధాటిని తట్టుకోలేని పేద విద్యార్థుల చదువులు అర్ధాంతరంగా నిలిచి పోతున్నాయి. 1972-73లో ఉమ్మడి రాష్ట్రానికి పివి.నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొత్తగా 3 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశారు. అనంతరం బీసీ నేత ఆర్.కృష్ణయ్య పోరాటం ఫలితంగా 1983లో అప్పటి సీఎం నందమూరి తారకరామారావు జిల్లాకు 2 చొప్పున 46 రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేశారు. అలాగే అదే సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీలకు జిల్లాకు రెండు రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేస్తూ... ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఉమ్మడి రాష్ట్రంలో ఏకంగా 617 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. కాగా తెలంగాణ రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే.

పవన్‌పై చెప్పు దాడి

వైరాలో పవన్ వాహనం

తగిలి కాలు విరగ్గొట్టుకున్న అభిమాని



(ఖమ్మం-సూర్యప్రతినిధి) : జనసేన అధినేత, పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్‌పై ఖమ్మం జిల్లా పర్యటనలో చెప్పు దాడి జరిగింది. బుధవారం ఉదయం కొత్తగూడెం నుంచి ఖమ్మం వస్తున్న పవన్ కళ్యాణ్ రోడ్డు మార్గం ద్వారా ఖమ్మం వస్తుండగా ఈ సంఘటన జరగడం కలకలం లేపింది. రోడ్డు పక్కన ఉన్న జనం లోంచి ఆగంతకుడు విసిరిన చెప్పు వాహనం బాయ్‌నెట్‌పై పడింది. తనపై దాడులు చేసినా పట్టించుకోనని, ఎదురు దాడి చేయనని ఖమ్మం సమావేశంలో కొమరం పులి చెప్పటం కొసమెరుపుగా ఉంది. కొత్తగూడెం సింగరేణి కాలరీస్ గెస్ట్‌హస్ నుంచి భారీ కాన్వాయ్‌తో బయలు దేరిన పవన్‌కళ్యాణ్ రోడ్డు వెంట ఉన్న గ్రామాల్లో తనకోసం వేచి ఉన్న ప్రజలకు అభివాదం చేస్తూ వచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని తల్లాడవద్దకు రాగానే తన కారులో నుంచి పవనకళ్యాణ్ పైకి లేచి ప్రజలకు అభివాదం చేస్తుండగా ఈ సంఘటన జరిగింది. అయితే అది ఆయనకు మాత్ర తగలలేదు. ఇది ఎవరో ఆకతాయిల పని అయిఉంటుందని తెలుస్తుంది. పోలీసులు చెప్పువేసిన వ్యక్తిని గుర్తించే పనిలో పడ్డారు. తెలంగాణలో తొలి విడత పర్యటన చేసిన పవన్ కళ్యాణ్‌కు ప్రజలు బ్రహ్మరథం పడతారని కార్యకర్తలు భావించినా పెద్దగా స్పందన కనిపించలేదు. మండల కేంద్రాలలో సైతం వందల సంఖ్యలోనే ఆయన్ను చూసేందుకు ప్రజలు వచ్చారు. ఒక్క వైరాలోనే రెండువేల మందికి పైగా రోడ్లపై కనిపించారు. వైరా మండల కేంద్రంలో ఆయన్ను దగ్గరగా చూసేందుకు తాటిపూడి గ్రామానికి చెందిన జువ్వాజి పుల్లారావు అను యువకుడికి కాలు విరిగింది. పవన్ వాహనం నడుపుతున్న డ్రైవర్ కానీ, పవన్ కళ్యాణ్‌కాని ఈ సంఘటనను గమనించకుండానే వెళ్ళిపోయారు. అనంతర అతణ్ణి స్థానికులు 108 ద్వారా ఖమ్మం తరలించారు.

పవన్ వైఖరిపై భగ్గుమంటున్న కాంగ్రెస్ నేతలు

- హవ్వా...! సీఎం కేసీఆర్‌పై ప్రశంపలు కురిపించడమా?
- కేసీఆర్ పాలనఅంత నచ్చితే పార్టీ విలీనం చేసుకో
- అప్పుల ఊబిలో నెట్టినందుకు కేసీఆర్ హార్డ్‌వర్కరా?
- దళిత, గిరిజన, బడుగుల సమస్యలు పవన్‌కు పట్టవా?
- పవన్‌పై శరపరంపరగా ప్రశ్నాస్త్రాలు సంధిస్తున్న కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణలో జనసేనాని పర్యటనపై కాంగ్రెస్ నేతలు ఒంటికాలిపై లేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆయన ప్రశంసలతో ముంచెత్తడాన్ని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. తెలంగాణ సమస్యల అధ్యయనం పేరిట రాజకీయయాత్ర చేస్తోన్న పవన్‌కళ్యాణ్, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పొగడ్తలతో ముంచెత్తడం ఏమిటనీ రాష్ట్ర కాంగ్రెస్‌నేతలు ప్రశ్నిస్తున్నారు. సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యమంటున్న పవన్‌కు రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, బీసీలు, ఎంబీసీలు, దళితులు, గిరిజనుల సమస్యలెదుర్కొంటున్న సమస్యలు కనిపించడం లేదా? అని నిలదీస్తున్నారు. పవన్ కల్యాణ్‌కు కేసీఆర్ పాలన అంతగా నచ్చితే జనసేన పార్టీని టీఆర్ఎస్‌లో విలీనం చేయాలని సీఎల్పీ ఉప నేత జీవన్‌రెడ్డి సలహా ఇచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కొండగట్టు నుంచి జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ రాజకీయ యాత్రపై ప్రారంభించిన విషయం తెలిసిందే. అధికారపార్టీకి వంత పాడేందుకే పవన్ రాజకీయయాత్ర చేస్తున్నారని విమర్శిస్తున్న కాంగ్రెస్ నేతలు ఆయనపై నిప్పులు చెరుగుతున్నారు. పవన్‌ను లక్ష్యంగా చేసుకుని ఐఏసీసీ కార్యదర్శి వీహెచ్, సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ నేత విజయశాంతి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌తోపాటు పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. సకలజనుల సమ్మె జరిగిన సమయంలో పవన్‌ను ఓ టూరిస్ట్ అని సంబోధించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు పవన్‌కు తెలంగాణలో పర్యటించేందుకు వీసా ఎలా జారీ చేశారని విజయశాంతి ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ వంటి టూరిస్ట్ నేతకు స్వేచ్ఛ కల్పించిన ప్రభుత్వం, ఉద్యమ నేతల రాష్ట్రంలో పర్యటిస్తామంటే అనుమతినివకుండా అడ్డుకోవడం శోచనీయమని విమర్శించారు. తెలంగాణ కోసం పోరాడిన జేఏసీ నేతలకు కూడా పవన్ మాదిరిగా వీసాలిస్తే వారికి కనీసం తాము తెలంగాణలో ఉన్నామన్న భావన కలుగుతుందంటూ విజయశాంతి ఎద్దేవా చేశారు. జేఏసీ,



ఎమ్మార్పీఎస్ నేతలను నిర్భంధిస్తున్న తీరును చూస్తుంటే, తెలంగాణ బిడ్డల పరిస్థితి ఎంత దయనీయంగా మారిందో ఇట్టే అర్థమవుతుందన్నారు. సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల రిలీయిన అజ్ఞాతవాసి చిత్రం ఐదుషోలకు అనుమతిచ్చినందుకు పవన్, కేసీఆర్ భజన చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా కేసీఆర్‌కు భజన చేస్తున్న పవన్‌తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన కేసీఆర్ హార్డ్‌వర్కరని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని జీవన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అంతా బాగుందటున్నా పవన్ కళ్యాణ్ తానెందుకు రాజకీయయాత్ర చేస్తున్నారో చెప్పాలని ఏఐసీసీ కార్యదర్శి వీహెచ్ డిమాండ్ చేశారు. మేం దాని ప్రకారమే నడుచుకుంటాం కానీ నీకు మాత్రం కమిట్మెంటే లేదు. హార్డర్ వర్కర్, స్మార్ట్ సీఎం అని కేసీఆర్‌కు కితాబునిస్తున్న పవన్‌కు ఆయన గురించి ఎం తెలుసని ప్రశ్నించారు. కేసీఆర్ నిజంగానే ప్రజల మనిషి అయితే ప్రగతి భవన్ దగ్గరికెళ్లిన ఒక్క రైతునయినా సీఎం ఇప్పటి వరకూ కలిశారా?అని ఆయన నిలదీశారు. నిరుద్యోగ యువత వెళ్లింటే కలిశారా? అన్న ఆయన, అసలు కేసీఆర్ ప్రగతి భవన్ ఎందుకు కట్టారో నాకైతే అర్థం కాలేదని, కనీసం పవన్‌కళ్యాణ్‌కైన అర్థమయిందా? అని ఎద్దేవా చేశారు. దమ్ముంటే పవన్ కళ్యాణ్ ఆంధ్రాలో తిరుగాలని, అక్కడ తిరగనివ్వరని అందుకే తెలంగాణలో తిరుగుతున్నారని అన్నారు. ముద్రగడ పద్మనాభం ఏం తప్పు చేశారని ఆయన అరెస్టులు, గృహనిర్భంధం చేస్తున్నారని ప్రశ్నించిన వీహెచ్, పవన్ కల్యాణ్‌ను స్వేచ్ఛగా రాజకీయయాత్ర చేసుకునేందుకు అవకాశమిచ్చిన కేసీఆర్, మందకృష్ణ మాదిగ, కోదండరాంలను ఎందుకు రాష్ట్ర వ్యాప్త యాత్రలు చేసుకోనివడంల లేదో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. జనవరి 27 నుంచి మనిద్దరం కలిసి తిరుగుదాం రా పవన్, ఎక్కడెక్కడా అన్యాయం జరిగిందో నీకు చూపిస్తానని వీహెచ్ చెప్పుకొచ్చారు. తెలంగాణలో రోజు రోజుకూ పెరుగుతున్న ఇసుక మాఫియా ఆగడాలు, కులవివక్ష, దళితులపై దాడులను ప్రశ్నించలేని పవన్ కల్యాణ్, కేసీఆర్‌కు భజన చేస్తూ కాలక్షేపం చేస్తున్నారని వీహెచ్ మండిపడ్డారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు చెక్క భజన చేసే పవన్ కల్యాణ్‌కు రాజకీయ పార్టీ ఎందుకనీ ఏపీసీసీ అధికార ప్రతినిధి తులసిరెడ్డి విమర్శించారు.సినిమాల్లో సీన్ ముగియడంతో పవన్ రాజకీయాల్లోకి వచ్చారంటూ ఆయన ఎద్దేవా చేశారు. ప్రశ్నించడానికే రాజకీయాల్లోకి వచ్చానని చెప్పే పవన్ ప్రశ్నించేరకం కాదని చెక్కభజన చేసేరకమంటూ అపహాస్యం చేశారు. కాంగ్రెస్‌నేతలు తనని లక్ష్యంగా చేసుకుని ఎన్ని విమర్శలు చేస్తున్నా పవన్ మాత్రం వాటిని పెద్దగా పరిగణలోకి తీసుకున్నట్లు కనిపించడం లేదు. తాను పాజిటివ్ రాజకీయాల్నే చేస్తానని చెప్పుకొస్తున్నారు.

జోనల్ వ్యవస్థపై ఉప సంఘం తీవ్ర కసరత్తు

- ఆరుజోన్లు, రెండు మల్టీ జోన్ల ఏర్పాటు?
- త్వరలోనే సీఎంకు నివేదించనున్న ఉపసంఘం
- ప్రభుత్వం ఆమోదిస్తే, రాష్ట్రపతికి నివేదించే ఛాన్స్

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: నూతన కొత్త జోనల్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్న కసరత్తు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. కొత్త జోనల్ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించి ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘం, గత కొన్ని రోజులుగా భారీగా కసరత్తు చేస్తోంది. సచివాలయంతోపాటు శాఖాధిపతుల కార్యాలయాల్లోని పోస్టుల భర్తీకి అన్ని జోన్లకూ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని ఉపసంఘం ప్రతిపాదించనుంది. ప్రస్తుత జోనల్ వ్యవస్థలో రాష్ట్రంలో రెండు జోన్లు మాత్రమే ఉన్నాయి. వీటి స్థానంలో ఆరు జోన్లను, రెండు మల్టీ జోన్లను ఏర్పాటు చేయాలని ఉపసంఘం భావిస్తున్నది. ఈ మేరకు సిఫారసు చేస్తూ సీఎం కేసీఆర్‌కు త్వరలో నివేదిక సమర్పించే అవకాశాలున్నాయి. ప్రభుత్వం వాటిని ఆమోదిస్తే, కొత్త జోనల్ వ్యవస్థ ఏర్పాటు ప్రతిపాదనలను రాష్ట్రపతి ఆమోదానికి పంపిస్తారు. ఇదే క్రమంలో రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని 371(డి) అధికరణం సవరణ జరగాల్సి ఉంటుంది.

అనంతరం రాష్ట్రంలో ఆరు జోన్లు, రెండు మల్టీ జోన్లు ఏర్పాటవుతాయి. మల్టీ జోన్లకు సంబంధించి 15 జిల్లాలను ఒకదాని పరిధిలో, మిగిలిన 16 జిల్లాలను మరో జోన్ పరిధిలో చేర్చాలని నిర్ణయించింది. జనాభా ప్రాతిపదికన అంటే, కొత్తగా ప్రతిపాదిస్తున్న ఆరు జోన్లలో ప్రతి జోన్‌లోనూ సమాన జనాభా ఉండేలా విభజన చేయాలని ఉప సంఘం యోచిస్తోంది. ఏయే జిల్లాలను ఏయే జోన్లలో చేర్చాలన్న అంశాన్ని త్వరలో నిర్ధారించనుంది. కొత్తగా ప్రతిపాదిస్తున్న జోనల్ వ్యవస్థలోనూ గతంలో మాదిరిగా జిల్లా, జోనల్, మల్టీ జోనల్, రాష్ట్రస్థాయి కేడర్లు యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించినా, రాష్ట్ర పోస్టులను తగ్గించాలని, జోనల్, మల్టీ జోనల్ పోస్టులను పెంచాలని ఉపసంఘం ప్రతిపాదించనుంది. సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాల్లోని పోస్టుల్లో ప్రతి జోన్‌కు, అంటే రెండు మల్టీ జోన్‌లకూ సమాన నిష్పత్తిలో ఉద్యోగాలు దక్కేలా జోనల్ వ్యవస్థ రూపుదిదుకునే అవకాశాలున్నాయి.

తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య హైస్పీడ్ రైలు

- ఉత్తరాది రాష్ట్రాల్లో బుల్లెట్ రైలు ప్రాజెక్టుల ప్రతిపాదనలు
- ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలపై దృష్టి సారించిన కేంద్రం
- బెంగళూరు, చెన్నై, చెన్నై, హైదరాబాద్‌లకు స్పీడ్ రైళ్లు
- హైదరాబాద్, అమరావతి మధ్య స్పీడ్ రైలు ఏర్పాటుకు కసరత్తు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : త్వరలో ఏపీ-తెలంగాణ రాష్ట్రాల రాజధానుల మధ్య హైస్పీడ్ రైలు ఏర్పాటుకు ఈ బడ్జెట్‌లో కేంద్రం ప్రకటన చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ప్రధాన నగరాల మధ్య హైస్పీడ్ రైళ్లు ప్రవేశపెడతామన్న బీజేపీ హామీలో భాగంగా తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య హైస్పీడ్ రైలు ఏర్పాటుకు కేంద్ర రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ ప్రతిపాదన గనుక పట్టాలెక్కితే ఇరు రాష్ట్రాల్లో గణనీయమైన అభివృద్ధి జరిగే అవకాశాలున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల రాజధానులను హైస్పీడ్ రైలుతో అనుసంధానం చేసేందుకు కేంద్రం కసరత్తు చేస్తోందని హస్తినవర్గాలు చెబుతున్నాయి. హైదరాబాద్-అమరావతి మధ్య బుల్లెట్‌రైలుతో పాటు 8 లైన్ల ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మించాలని రెండేళ్ల క్రితమే తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపగా, ఆ దిశగా అడుగులు పడుతున్నాయి. దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు బుల్లెట్ రైలు తరహా హైస్పీడ్ రైళ్లు నడువుతామని బీజేపీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఢిల్లీ ముంబై, అహ్మదాబాద్-ముంబై, ముంబై-చెన్నై, ఢిల్లీ-కోల్‌కతా, ఢిల్లీ-నాగ్‌పూర్ సెక్షన్లలో హైస్పీడ్ రైళ్లను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. గతేడాదిలో అహ్మదాబాద్-ముంబై మధ్య బుల్లెట్‌రైలు ప్రాజెక్టు జపాన్ సహకారంతో నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. ఇక అందులో భాగంగానే ఢిల్లీ నుంచి వారణాసి మీదుగా కోల్‌కతా వరకు మరో ప్రాజెక్టుకు కేంద్రం రూపకల్పన చేస్తోంది. దక్షిణాదిలో కూడా బెంగళూరు చెన్నై, చెన్నై-హైదరాబాద్ మధ్య హైస్పీడ్ రైళ్లు ప్రారంభించాలని కేంద్రం యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రతిపాదన మేరకు రైల్వేశాఖ సహకారంతో రోడ్డు, రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ హైదరాబాద్-అమరావతి మధ్య బుల్లెట్ రైలు నిర్మాణానికి సంబంధించి అధ్యయనం చేస్తోంది. గతేడాది నవంబర్‌లో హైదరాబాద్‌లో మెట్రోరైలును ప్రకటించిన మోదీ, తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య హైస్పీడ్ రైలుపై ప్రకటన చేస్తారని అందరూ ఊహించారు. అయితే అలాంటిదేమీ లేకపోవడంతో, ఈ బడ్జెట్‌లో ఖచ్చితంగా బుల్లెట్ రైలు ప్రస్తావని ఉంటుందని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆశిస్తున్నారు. హైదరాబాద్ అమరావతి మధ్య హైస్పీడ్ రైలు, 8 లేన్ల ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణ ప్రతిపాదనలు కార్యరూపం దాలిస్తే ఎంతో సమయం కలిసివస్తుందని అందరూ భావిస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి విజయవాడకు బస్సు ద్వారా దాదాపు ఆరు గంటల సమయం పడుతుండగా, రైలు ద్వారా 5.30 గంటల నుంచి 6.30 గంటల సమయం పడుతుంది. ఈ మార్గంలో హైస్పీడ్ రైలు ఏర్పాటు చేస్తే, 270 కిలోమీటర్ల గమ్యాన్ని 40 నుంచి 50 నిమిషాల్లో చేరుకునే అవకాశం ఉంటుందని నిపుణులంటున్నారు. ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాలిస్తే ఇరు రాష్ట్రాల్లో రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు ఖాయమని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న జాతీయ రహదారి 65ను 8 లేన్లతో ఎక్స్‌ప్రెస్ హైవేగా విస్తరించడం, ఇబ్రహీంపట్నం నుంచి కృష్ణానదిపై 8 లేన్లతో వంతెన, హైస్పీడ్ రైల్ కారిడార్‌లో భాగంగా బుల్లెట్ రైలు కోసం మరొక వంతెన నిర్మించి అమరావతితో అనుసంధానం చేయాలని భావిస్తున్నారు. మొత్తానికి తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య హైస్పీడ్ రైళ్లు ప్రారంభమైతే అతి తక్కువ సమయంలో గమ్యం చేరుకోవచ్చునని, ఈ ప్రాజెక్ట్ ద్వారా ఇరు రాష్ట్రాల రాజధానుల్లో గణనీయమైన అభివృద్ధిని చూడవచ్చునని నిపుణులు చెబుతున్నారు.

ఫిబ్రవరి 1 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- 27న నైతిక, మానవ విలువలు
- 29న పర్యావరణ విద్య పరీక్ష

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఫిబ్రవరి ఒకటి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ పరీక్షల నిర్వాహణకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1,600 కేంద్రాలు ఏర్పాటుచేశామని ఇంటర్‌బోర్డు అధికారులు తెలిపారు. ఆన్‌లైన్‌లో పరీక్షలను నిర్వహించనున్నామని, దీనివల్ల ప్రశ్నాపత్రం లీక్ అయ్యే ప్రమాదం ఉండదని పేర్కొన్నారు. ఫస్టియర్ విద్యార్థులకు ఈ నెల 27 నైతిక, మానవ విలువల పరీక్ష, 29న పర్యావరణ విద్య పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు ఉంటుందని వివరించారు.విద్యార్థులు తమ, తమ కళాశాలల్లో హాల్‌టికెట్లు పొందవచ్చని తెలిపారు.


సకాలంలో సహకార సంఘాల ఎన్నికలకు 'నో'ఛాన్స్

- ఈ నెలాఖరుతో ముగియనున్న పాలకవర్గ గడువు
- సహకార సంఘాలకు 2013లో ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నికలు
- సహకార వ్యవస్థ పునర్ వ్యవస్థీకరణ సర్కార్ నిర్ణయం
- రైతు ప్రయోజనాలే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అడుగులు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: అన్నదాతలకు అండగా నిలిచే వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గ ఎన్నికలు సకాలంలో జరిగే అవకాశాలు కన్పించడం లేదు. ఈ నెల 31తో పాలకవర్గం గడువు ముగియనుండగా, వీటి కాలపరిమితిని పొడిగిస్తారా ? ప్రత్యేక అధికారులను నియమిస్తారా ? అన్న విషయమై ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. దీంతో సహకారసంఘాల ఎన్నికల నిర్వహణపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఉమ్మడి జిల్లా పరిధిలో ఉన్న సహకార సంఘాలు, జిల్లాల పునర్విభజనతో పక్క జిల్లాలకు వెళ్లాయి. అయితే జిల్లాల పునర్విభజన జరిగినప్పటికీ, ఉమ్మడిగానే డీసీసీబీ, డీసీఎంఎస్‌లు కొనసాగుతున్నాయి. సహకార సంఘాల కాల పరిమితి ఈ నెల 31తో ముగియనున్నందున తాత్కాలిక ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ఇప్పటిదాకా సేవలందిస్తున్న సంఘాలన్నీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013లో ఎన్నికైన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం టెస్కాబ్ ఆవిర్భవించింది. టెస్కాబ్ ఛైర్మన్‌గా కరీంనగర్ కేడీసీసీబీ అధ్యక్షుడు కొండూరు రవీంద్రరావు నియమితులయ్యారు. టెస్కాబ్ షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రక్రియ గతేడాది జూన్ లోనే ప్రారంభం కావాల్సి ఉండగా, రిజర్వు బ్యాంక్ అనుమతి పొంది సహకార సంఘాలను పునర్ వ్యవస్థీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. దీంతో కొత్త జిల్లాల పరిధి ప్రకారం సంఘాల ఆస్తులు, అప్పులను పునర్ వ్యవస్థీకరించాల్సి ఉంటుంది. ఆ తరువాత ఓటర్ల జాబితాను తయారు చేసి, ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ మొత్తం పూర్తి కావాలంటే మరో నాలుగైదు నెలలు సమయం పట్టే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. రైతు సహకార సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, జిల్లా సహకార మార్కెటింగ్ సంస్థలు అన్నదాతలకు ఆర్థికంగా బాసటగా నిలుస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. కొత్త రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణలో వీటిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని భావించిన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల ప్రయోజనాలు పరిరక్షించేలా, డిపాజిటర్లకు భరోసా కల్పించేలా, నిబంధనలు మరింత పటిష్టం చేసే చర్యలకు నడుంబిగించారు. ఈ క్రమంలోనే రాష్ట్ర సహకార ఎన్నికల సంస్థను కూడా ఏర్పాటు చేశారు. వచ్చే శాసనసభా బడ్జెట్ సమావేశంలో సమగ్ర సహకార చట్టాన్ని ప్రవేశపెట్టాలని కూడా భావిస్తోన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియ జరగాలంటే ఆర్బీఐ అనుమతి పొందడం, ప్రస్తుతం ఉన్న సహకార సంఘాలను రద్దు చేయడం వంటివి చేయాలి. ఈ క్రమంలో సహకార సంఘాలకు నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహించడం ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చని అధికారులంటున్నారు. గతంలో ఎన్నికల గడువు పూర్తయిన తరువాత కొన్ని సందర్భాల్లో పాలకవర్గ పదవీ కాలాన్ని పొడగించడం జరిగింది. మరికొన్ని సందర్భాల్లో ప్రత్యేక అధికారులను నియమించిన దాఖలాలున్నాయి. ఒకవేళ పాలకవర్గం కాలపరిమితిని పొడగించకపోతే, డీసీసీబీకి కలెక్టర్ లేదా ఐఏఎస్ హోదా కలిగిన అధికారిని, డీసీఎంఎస్‌లకు జిల్లా సంయుక్త కలెక్టర్‌ను నియమించే అవకాశాలున్నాయని అధికారులు వివరించారు. పిఏసీఎస్‌లకు ఆయా మండలాల ఎంపీడీవోలు, తహశీల్దార్లకు బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయన్నారు. మొత్తానికి కొత్త జిల్లాల ప్రకారం సంఘాల ఆస్థులు, అప్పులను విభజించడం, కొత్త ఓటర్ల జాబితాను తయారు చేయడం వంటి కారణాల దరిమిలా సకాలంలో సహకార ఎన్నికలు జరిగే అవకాశాలు లేకపోగా, ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో సహకార ఎన్నికలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

వెయ్యి కిలో మీటర్లు పూర్తి చేసుకోనున్న ప్రజా సంకల్ప యాత్ర

వెంకటగిరిలో స్తూపం : విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మేజర్‌న్యూస్: పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర ఈ నెల 29వ తేదీతో నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలో వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకుంటుందని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వెంకటగిరి నియోజకవర్గంలో స్తూపాన్ని ఏర్పాటుచేస్తామని విజయసాయిరెడ్డి తెలిపారు. మూడువేల కిలోమీటర్లు వైఎస్ జగన్ పాదయాత్ర కొనసాగుతుందని అన్నారు. ప్రజల సమస్యలు, ఆకాంక్షలు తెలుసుకొని.. ఎన్నికలనాటికి వారి సమస్యలకు పరిష్కారమార్గాన్ని ఆలోచించి, ప్రజల మన్ననలు పొందేవిధంగా పరిపాలన అందించేం దుకు వైఎస్ జగన్ పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు. ప్రజాసంకల్పయాత్ర వెయ్యికిలోమీటర్లు నేర్తిచేసుకున్న సందర్భంగా ప్రతి మండలంలోనూ, నియోజకవర్గస్థాయిలోనూ, జిల్లాస్థాయిలోనూ మార్చ్ లేదా పాదయాత్ర వంటి కార్యకలాపాలు చేపట్టాలని, దేశ వ్యాప్తంగా తెలుగువారు ఉన్నచోట, విదేశాల్లో వైసీపీ అభిమానులు ఉన్నప్రాంతాల్లోనూ ఈ కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు.

ప్రజా సంకల్ప యాత్ర 70వ రోజు సాగిందిలా



ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రతిపక్షనేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 70వ రోజు పూర్తి చేసుకొంది. బుధవారం ఉదయం నెల్లూరు జిల్లా ఉమ్మాలపేట శివారు నుంచి ఆయన పాదయాత్రను ప్రారంభించారు. ఈసందర్భంగా క్యాంపు కార్యాలయం ప్రజలు, అభిమానులు, కార్యకర్తలతో నిండిపోయింది. వేలాది మంది ప్రజలు వైఎస్ జగన్‌తో కలిసి నడిచారు. దారిపొడువునా ప్రజలు ఆయనకు తమ సమస్యలను విన్నవించుకుంటున్నారు. వారికి వైఎస్ జగన్ భరోసానిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా ఆయన రాజుపాలెం చేరుకున్నారు. ఈసందర్భంగా జననేతకు స్థానిక నేతలు, కర్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అక్కడ నుంచి శిరసనంబేడు చేరుకున్నారు. అనంతరం చావలి చెక్‌పోస్టు, తాడ్వాయ్‌పాడు మీదగా నాయుడుపేట వరకూ ప్రజసంకల్పయాత్ర కొనసాగింది.

సంపాదకీయం

editpage@suryaa.com

"బీజేపీని ఎదుర్కోవడానికి కాంగ్రెస్‌తో చేతులు కలపాలని ప్రస్తుత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వర్గం బలంగా వాదిస్తుండగా దీనిని ప్రకాశ్ కారత్ వర్గం తీవ్రంగా వ్యతిరేకించింది. దీంతో కేంద్ర కమిటీ ముందు రెండు ముసాయిదా తీర్మానాలను ఉంచారు. చివరికి 55-31 తేడాతో కారత్ వర్గంవైపే కేంద్ర కమిటీ మొగ్గు చూపింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో హైదరాబాద్‌లో జరగబోయే పార్టీ కాంగ్రెస్‌లో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు. మూడు రోజుల కేంద్ర కమిటీ సమావేశంలో ఏచూరి, కారత్ వర్గాల మధ్య ఉన్న విభేదాలు బయటపడ్డాయి.ఎశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత సీపీఎం నేత జ్యోతిబసుకు ప్రధాన మంత్రి అయ్యే అవకాశం వదులుకోవటం చారిత్ర క తప్పిదమే ననుకుంటారు. నాడు జ్యోతిబసు ప్రధాని అభ్యర్థిత్వాన్ని సీతారాం ఏచూరి, కారత్‌లు గట్టిగా వ్యతిరేకించిన వారే నేడు మరోతప్పు చారిత్రిక చేస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఏదీ ఏమైనా 54 ఏళ్ల క్రితం, అంటే, 1964లో ఏకారణంగానైతే సీపీఐ రెండు పార్టీలుగా విడిపోయిందో, ఇప్పుడు అలాంటి కారణంతోనే పార్టీలో రెండు చీలికలు ఏర్పడ్డాయని చెప్పవచ్చని పార్టీ శ్రేణులు కూడా చెప్తున్నాయి"

తీరు మారని మార్క్సిస్టులు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌తో చేతులు కలిపే విషయమై సీపీఐ(ఎం)లో జరుగుతున్న రగడ సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. క్రమశిక్షణకు మారుపేరుగా నిలచే సిపిఎంలో పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారత్, ప్రస్తుత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరిల వర్గాలుగా విడిపోవటం పట్ల ఆ పార్టీ అంతర్గత చర్చలలోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. 2019 ఎన్నికలలో బీజేపీని ఎదుర్కోవడానికి కాంగ్రెస్‌తో చేతులు కలపాలని ప్రస్తుత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి వర్గం బలంగా వాదిస్తుండగా దీనిని ప్రకాశ్ కారత్ వర్గం తీవ్రంగా వ్యతిరేకించింది. దీంతో కేంద్ర కమిటీ ముందు రెండు ముసాయిదా తీర్మానాలను ఉంచారు. చివరికి 55-31 తేడాతో కారత్ వర్గంవైపే కేంద్ర కమిటీ మొగ్గు చూపింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో హైదరాబాద్‌లో జరగబోయే పార్టీ కాంగ్రెస్‌లో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు. మూడు రోజుల కేంద్ర కమిటీ సమావేశంలో ఏచూరి, కారత్ వర్గాల మధ్య ఉన్న విభేదాలు బయటపడ్డాయి. 2014 నుంచి ఈ విభేదాలను రూపుమాపడానికి పలుమార్లు పార్టీ పొలిట్‌బ్యూరో, కేంద్ర కమిటీలు సమావేశమైనా.. ఫలితం లేకపోయింది. బీజేపీకి వ్యతిరేకంగా అన్ని లౌకికవాద పార్టీలను ఏకతాటిపైకి తెచ్చి లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఏర్పాటు చేయాలని ఏచూరి తన ముసాయిదా తీర్మానంలో ప్రతిపాదించారు. అయితే కారత్ వర్గం మాత్రం దీనిని వ్యతిరేకించింది. ఇలా చివరిసారి 1964లో రెండు వేర్వేరు తీర్మానాలను కమ్యూనిస్టులు ఎదుర్కొన్నారు. అప్పుడే కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా కాస్తా.. సీపీఎం, సీపీఐగా విడిపోయింది.తాజా పరిణామలలోనూ కాంగ్రెస్‌తో పొత్తు విషయం నాయకుల మధ్య విభేదాల కుంపటి రాజేసిందా? అంటే అవుననే అంటున్నాయి రాజకీయ వర్గాలు. కాంగ్రెస్‌తో పొత్తు విషయంలో చివరాఖరుకి పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారట్ మాట నెగ్గింది. దీనిని ఓటమిగా భావించిన ఏచూరి... పార్టీకి రాజీనామా చేస్తానని అక్కడే ప్రకటించడం గమనార్హం. అయితే కేంద్ర కమిటీ అందుకు అంగీకరించకుండా పదవిలో కొనసాగాల్సిందిగా ఆయనను కోరింది. పొలిట్‌బ్యూరో, కేంద్ర కమిటీ నన్ను ప్రధాన కార్యదర్శిగా ఉండాలన్నాయి కాబట్టే ఉన్నాను. మీ ప్రశ్నకు ఇదే సమాధానం అని సమావేశం అనంతరం ఏచూరి విలేకరులతో వ్యాఖ్యానిం చారు. తాజా పరిణామాల నేపథ్యంలో పార్టీ పరిస్థితి ఏం జరగనుందోనన్న ఆందోళన కార్యకర్తల లోనూ నెలకొంటటం సాధారణమే.

బీజేపీ లాంటి మతోన్మాద పార్టీలను ఎన్నికల్లో ఓడించేందుకు కాంగ్రెస్ లాంటి లౌకికవాద పార్టీలను కలువుకుపోవాలని సీతారాం ఏచూరి ప్రతిపాదించగా, బీజేపీ నాజీ లాంటి కరడుగట్టిన పార్టీ కాదని, ఏకీకత అధికారాన్ని చెలాయించే పార్టీ అని, దాన్ని ఎదుర్కొనేందుకు విద్యార్థి నాయకుడు కన్నయ్య లాంటి వాళ్లను కలువుకోవాలని, కాంగ్రెస్‌లాంటి బూర్జువా పార్టీల సహాయం అవసరం లేదని కారత్ తీర్మానం ప్రవేశపెట్టారు.ఈ రెండు తీర్మానాల గురించి చర్చించిన సీపీఎం పార్టీ సీతారాం ఏచూరి తీర్మానాన్ని వ్యతిరేకించి కారత్ తీర్మానాన్ని ఆమోదించింది. అనంతరం తుది నిర్ణయం కోసం పార్టీ సెంట్రల్ కమిటీకి పంపించింది. పార్టీ సెంట్రల్ కమిటీ కూడా సీతారాం ఏచూరి తీర్మానాన్ని తిరస్కరించింది. ఏప్రిల్ హైదరాబాద్‌లో జరుగనున్న పార్టీ కాంగ్రెస్‌కు రెండు తీర్మానాలను పంపించేందుకు సీతారాం వర్గం చేసిన చివరి ప్రయత్నాన్ని బీవీ రాఘవులు అడ్డుకోవటం గమనార్హం.

గతంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవాలన్న వ్యూహం పశ్చిమబెంగాల్‌లో అమలు చేయటం వల్ల ఆరేళ్ల పాటు అధికారంలో ఉన్న పార్టీని చేజేతులా నిస్సత్తువ చేసుకుని మమతా బెనర్జీకి అధికారాన్ని అప్పగించాల్సి వచ్చిందని,. ప్రస్తుతం త్రిపురలో అధికారంలో ఉన్న కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని తిరిగి నిలుపుకునేందుకు వీలుగా కృషి జరగాలంటే అక్కడ వ్యతిరేకిగా ఉన్న కాంగ్రెస్‌ని ప్రత్యర్థిగానే చూడాలన్నది కమిటీ చెపుతోంది. నిజమే కేరళలోనూ ఈ తరహాలోనే కాంగ్రెస్‌ని దూరంగా ఉంచినందునే అధికారాన్ని నిలబెట్టుకుంటూ వస్తున్నా యి కమ్యూనిస్టు పార్టీలు.

ప్రస్తుతం జాతీయ పార్టీలుగా ఎర్రపార్టీలు ఉన్నప్పటికీ ఇప్పటికిప్పుడు కేంద్రంలో అధికారంలోకి వచ్చే పరిస్థితిలో లేవు. అలాగే జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలు రెండూ దొందుకు దొందే అన్న అభిప్రాయంతో సిపిఎం ఉంది. దేశ రాజకీయాలు క్షణక్షణం మారుతున్న తరుణంలో ఇప్పటికే వరుస విజయాలతో ముందుకు దూసుకుపోతూ ఎలాగోలా ఆయా రాష్ట్రాలలో పాగా వేసి అధికారమే లక్ష్యంగా బిజెపి పెద్దలు వ్యూహాలు రచిస్తున్న తరుణంలో తాము అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సైతం బిజెపికి స్థానం దక్కేలా చూడకూడదన్నది కేంద్ర కమిటీ పెద్దల ఆలోచన. ప్రస్తుతం బిజెపిని బూచిగా చూపి, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని ముందుకు సాగటం వల్ల పెద్దగా ఉపయోగం ఉండదు సరికదా ప్రభావం కేరళ, త్రిపుర లాంటి రాష్ట్రాల మీద పడే అవకాశం ఉంది. పైగా ఈ రాష్ట్రాలలో ప్రధాన ప్రత్యర్థిగా కాంగ్రెస్‌తోనే యుద్ధం చేయాల్సి ఉంటుంది కూడా. ఈ కారణాల తోనే కేంద్ర కమిటీ ఏచూరి ప్రతిపాదనలకు నో చెప్పిందన్నది వాస్తవం. ఒకప్పుడు సందర్భావసరాలను బట్టి కాంగ్రెస్‌తో తాము అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పోరాడుతునే, కేంద్ర స్థాయిలో మాత్రం కలసి నడిచేవి కమ్యూనిస్టులు. బిజెపి ఎదుగుదల, కాంగ్రెతో పొత్తు విషయంపై సిపిఎంలో గత రెండేళ్లుగా చర్చ జరుగుతునే ఉంది. ఏళ్ల తరబడి ఈ అంశంపై చర్చించడం వల్ల పార్టీకి నష్టం కలిగించేదిగా భావించే చివరికి కేంద్ర కమిటీలో నిర్ణయం తీసుకుంది. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత సీపీఎం నేత జ్యోతిబసుకు ప్రధాన మంత్రి అయ్యే అవకాశం వదులుకోవటం చారిత్ర క తప్పిదమే ననుకుంటారు. నాడు జ్యోతిబసు ప్రధాని అభ్యర్థిత్వాన్ని సీతారాం ఏచూరి, కారత్‌లు గట్టిగా వ్యతిరేకించిన వారే నేడు మరో చారిత్రిక తప్పు చేస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

ఏదీ ఏమైనా 54 ఏళ్ల క్రితం, అంటే, 1964లో ఏకారణంగానైతే సీపీఐ రెండు పార్టీలుగా విడిపోయిందో, ఇప్పుడు అలాంటి కారణంతోనే పార్టీలో రెండు చీలికలు ఏర్పడ్డాయని చెప్పవచ్చని పార్టీ శ్రేణులు కూడా చెప్తున్నాయి.

'నాగా' కైవసానికి కమలం వ్యూహం

సత్య ఎంవిఎస్, 833011972

- నాగాలో కూటమికి మంగళం పాడేందుకు యోచన
- కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రిని చేర్చుకున్న బిజెపి
- ఈశాన్య రాష్ట్రాలలో కాంగ్రెస్‌ని మట్టి కరిపించడమే లక్ష్యం
- నిఫియాతో పొత్తుకు సిద్ధమవుతున్న కమలనాథులు
- ఈ మేరకు పావులు కదుపుతున్న రామ్ మాధవ్



కాంగ్రెస్ ముక్త భారత్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బిజెపి అధ్యక్షుడు అమిత్ షా అహర్నిశలు భథ షి చేస్తున్నారని చెప్పుకుంటున్నారు కాని వారిద్దరి లక్ష్యం ప్రాంతీయ లేదా ఆయా రాష్ట్రాలకు పరిమితమైన పార్టీలను అంతం చేయడమేనా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఈ విషయంలో తన, మన అన్న భేదాన్ని బిజెపి ఏమీ పాటించదలుచుకోనట్లు మిత్రపక్షాలతో అనుసరిస్తున్న వైఖరిని బట్టి అర్థమవుతోంది. ఒక మిత్రపక్షం ఉండగానే మరో పార్టీకి ప్రేమ సంకేతాలు పంపడం, తమ మిత్రపక్షాలు అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు అవసరమైనంత అండదండలివ్వకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మిత్రపక్షాలే కాదు, ఏ పార్టీని బిజెపి నిద్రపోనివ్వడం లేదు.

ఇందుకు ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగుదేశం పార్టీతో కలసి నడుస్తునే మరోవైపు విపక్ష వైఎస్సార్ కాంగ్రెస పార్టీతో జతకలిసేందుకు స్థానిక నాయకత్వంతోనే ప్రతిపాదనలు పంపే ఏర్పాట్లు చేస్తుండటం గమనించదగ్గదే. ఇప్పటికే త్వరలో ఎన్నికలు జరగనున్న ఈ శాన్యరాష్ట్రాలపై పాగాకు సిద్ధం అవుతున్న బిజెపి నాగాలాండ్‌లో నెలకొన్న పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తోంది. నాగాలాండ్ రాజకీయాలు ఎప్పు దూ అస్పష్టంగానే ఉంటాయి. ఇక్కడ పార్టీ ఫిరాయింపులే ప్రధాన పాత్ర పోషిస్తా యి. ప్రస్తుతం భాజపా మద్దతుతో నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పీఎఫ్)కు చెందిన టీఆర్ జెలియాంగ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. డెమొక్రాటిక్ అలయెన్స్ ఆఫ్ నాగాలాండ్ పేరుతో ఈ కూటమి ఏర్పాటయింది. అయితే తాజా ఎన్నికలలో మిత్రుల మధ్య సీట్ల సర్దుబాటుపై అవగాహన కుదరకపోవడంతో ఈ కూటమి కుప్పకూలే అవకాశం ఉందన్నది రాజకీయ వర్గాలు చెపుతున్నాయి.

సుమారు 11.89 లక్షల ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం 2187 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరగనున్న త్రిపుర, మేఘాలయ కన్నా నాగాలాండ్ సమస్యాత్మకం కావడంతో పెద్ద యెత్తున ఇక్కడ బలగాలను మోహరించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. రాష్ట్రంలో ప్రస్తుతం త్రిముఖ పోటీ జరగనుంది. అధికార నాగా పీపుల్స్ ఫ్రంట్, కాంగ్రెస్, బీజేపీల మధ్య గట్టి పోటీ నెలకొంది. 88 శాతం క్రిస్టియన్లు, ఎటువైవు మొగ్గు చూపితే వారు అధికారంలోకి రావడం ఖాయం. దీంతో అన్ని పార్టీలు వారిపై దృష్టి కేంద్రీకరించాయి. ముఖ్యమంత్రి టీ.ఆర్. జెలియాంగ్ అధికార నాగా పీపుల్స్ ఫ్రంట్ కు పెద్దదిక్కు. కాంగ్రెస్, బీజేపీలకు సమర్థులైన నాయకులు లేరు. కేంద్ర నాయకులపైనే ఆయా పార్టీలు ఆధార పడుతున్నాయి. ఆ పార్టీలకు ఇది ఒకరకంగా మైనస్సే.

ఈ క్రమంలోనే ఎన్‌పీఎఫ్ నుంచి బయటకు వచ్చి సొంత పార్టీ పెట్టుకున్న మాజీ ముఖ్యమంత్రి నైఫియు రియోతో భాజపా పొత్తుపెట్టుకొనే సూచనలు కనిపిస్తున్నాయి. దీంతో అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతున్న బిజెపి నేతలు ఇక్కడ ఎన్నికల ఇన్‌చార్జిగా రాంమాధవ్‌ని నియమించిన నాడే ఫిరాయింపులు భారీగా ఉండబోతున్నట్లు కనిపించింది. ఇందుకు తగ్గట్టే ఆతని కృషి ఫలించింది. బుధవారం అనూహ్యంగా బీజేపీ ప్రధాన కార్యదర్శి, ఈశాన్య రాష్ట్రాల ఇంఛార్జ్ రామ్ మాధవ్ ఆధ్వర్యంలో దీమాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ముఖ్యమంత్రి చిషితోపాటు 12 మంది బీజేపీలో చేరారు. ఇందులో పలువురు మాజీ ఎమ్మెల్యేలతోపాటు స్వతంత్ర మాజీ ఎమ్మెల్యే జకోబ్ జిమోమి ఉండటం గమనార్హం. కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేఎల్ చిషితోపాటు కాంగ్రెస్ కీలక నేతలు ఆ పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరటం నిజంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి భారీ ఎదురుదెబ్బ తగిలిందనే చెప్పక తప్పదు.

గత ఎన్నికల్లో కేవలం నాలుగు స్థానాలనే సాధించిన బీజేపీ ఈసారి అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని ఆశిస్తోంది. కనీసం బలమైన విపక్షంగా అయినా ఆవిర్భవించడమే దాని లక్ష్యం. ఇందుకోసం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిరణ్ రిజిజును ఎన్నిలక పర్యవేక్షకుడిగా నియమించింది. అరుణాచల్ ప్రదేశ్ కు చెందిన రిజిజు ఈశాన్య ప్రాంతంలో పార్టీకి కళ్లు, చెవులుగా పనిచేస్తున్నారు. మొత్తం ఈశాన్య రాష్ట్రాల పర్యవేక్షకుడు రామ్ మాధవ్ నాగాలాండ్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అజోయ్ ఫుమ్ ప్రజల్లో పెద్దగా పట్టున్న నాయకుడు కాదు. మోడీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ వ్యతిరేకత, కాంగ్రెస్ వైఫల్యం తమకు కలిసి వస్తాయని కమలనాథుల అంచనా. ఇక ప్రధాన ప్రతిపక్షం పరిస్థితి దయనీయంగా ఉంది. 2013 ఎన్నికల్లో ఎనిమిది స్థానాలు సాధించిన హస్తం పార్టీ అచేతనంగా ఉంది. ఇప్పటికే నాగాలో పట్టుకోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తున్న తరుణంలో మార్చిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ ఏర్పాటు చేసిన ఎనిమిది మందితో కూడిన సమన్వయ కమిటీలో కేఎల్ చిషి కూడా సభ్యుడు కావడం గమనార్హం. అరవై స్థానాలున్న అసెంబ్లీలో గత ఎన్నికల్లో నాగా పీపుల్స్ ఫ్రంట్ 45 స్థానాలు సాధించింది. 8 స్థానాలను కాంగ్రెస్, 4 స్థానాలతో బీజేపీ ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. నాటి ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన నాగా పీపుల్స్ ఫ్రంట్ నాయకుడు నిఫియు 2014 లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. దీంతో టీఆర్ జెలియాంగ్ కు అధికార పగ్గాలు అందాయి. అనంతరం తలెత్తిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో జెలియాంగ్ పదవి కోల్పోగా ఆయన స్థానంలో లిజెట్సు ముఖ్యమంత్రి అయ్యారు. ఈయన 2017 ఫిబ్రవరి నుంచి జులై వరకూ అధికారంలో కొనసాగారు. తిరిగి ముఖ్యమంత్రి పగ్గాలు అందుకున్న జెలియాంగ్ క్రమంగా రాజకీయంగా బలపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి నిఫియురియు, ముఖ్యమంత్రి జెలియాంగ్ తో విభేదాల కారణంగా పార్టీకి దూరమయ్యారు. నేషనల్ డెమొక్రటిక్ ప్రొగ్రసివ్ పార్టీ పేరుతో కొత్త పార్టీ పెట్టారు. నాగా పీపుల్స్ ఫ్రంట్ లో బీజేపీ భాగస్వామి. ఈ పార్టీతోనే ఎన్నికలకు వెళ్లాలని ముందు భావించింది. అయితే అందుకు నాగా పీపుల్స్ ఫ్రంట్ అంగీకరించకపోవడంతో మాజీ ముఖ్యమంత్రి నిఫియురియు పార్టీ ఎన్.డి.పి.పితో కలిసి ఎన్నికలనున ఎదుర్కొనేందుకు సిద్ధపడుతుంది. నిజానికి ఎన్పీఎఫ్, బీజేపీల మధ్య గత పదిహేనేళ్లుగా మంచి అనుబంధమే ఉంది. నాగా పీపుల్స్ ఫ్రంట్ పరిస్థితి అంత సజావుగా ఏమీ లేదు. పార్టీలో అంతర్గత సమస్యలు, ప్రభుత్వ వ్యతిరేకత, కూటమి నుంచి బీజేపీ బయటకు వెళ్లడం ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోలన చెందుతోంది. బీజేపీతో పాటు కలిసి వెళితే క్రిస్టియన్ ఓటు బ్యాంకు దూరమవుతుందన్న భయంతో దానిని పక్కన పెట్టింది. నాగా శాంతి ఒప్పందం వివరాలను ఇప్పటివరకూ వెల్లడించకపోవడం కూడా ఒక కారణం.

నాగాలాండ్ రాష్ట్రంలో నిత్యం ఏదోఒక చోట ఘర్షణలు తలెత్తడం అనివార్య పరిణామం. నాగాలు, నాగేతర వర్గాల అంతర్గతంగా గొడవల కారణంగా రాష్ట్రం నిత్యాగ్ని గుండంగా మారుతుంది. దశాబ్దాల తరబడి పరిష్కారం కాని నాగా సమస్య రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మారుస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే నెల 27న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నాగా శాంతి ఒప్పందం తేలేంత వరకూ ఎన్నికలను వాయిదా వేయాలని వివిధ పార్టీలు, వర్గాలు డిమాండ్ చేసినప్పటికీ ఎన్నికల నిర్వహణకే కేంద్ర ఎన్నికల సంఘం మొగ్గుచూపింది. దీంతో వివిధ ప్రజాసంఘాలు నాగా వర్గాలు ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చాయి. అధికార నాగా పీపుల్స్ ఫ్రంట్, జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు ఎన్నికల బాయ్ కాట్ పిలుపుపై మౌనం వహించాయి. అధికారికంగా స్పందించడం లేదు.

చరిత్రలో ఈరోజు

జనవరి 25

1905: ప్రపంచంలోని అతిపెద్దదైన 3106 క్యారెట్ల కల్లినన్ వజ్రం దక్షిణ ఆఫ్రికా గనుల్లో కనుకొనబడింది.
1918 : రష్యన్ సామ్రాజ్యం నుండి సోవియట్ యూనియన్ ఏర్పడింది.
1939 : చిలీ దేశంలో వచ్చిన భూకంపంలో దాదావు పదివేల మంది మరణించారు.
1971: నరరూప రాక్షసుడుగా పేరొందిన ఉగాండా నియంత ఈడీ అమీన్ సైనిక కుట్ర ద్వారా అధికార పగ్గాలు చేజిక్కించుకున్నాడు.
1918: కొండవీటి వెంకటకవి, ప్రసిద్ధ కవి, హేతువాది చలనచిత్ర సంభాషణ రచయిత మరియు వ్యాసకర్త జననం.

చిలీలో భూకంపం


1939 జనవరి 25న చిలీలో భూకంపం సంభవించి, సుమారు 10 వేల మంది మరణించారు. ఒక భూకపం /ఎర్త్ క్వేక్ (ట్రేమార్) భూమి యొక్క పటలంలో అకస్మాత్తుగా విడుదలయ్యే శక్తి వలన భూ ప్రకంపనాల ఫలితముగా జనిస్తుంది. భూకంపాలను సీస్మోమీటర్‌తో కొలుస్తారు. దీనినే సీస్మోగ్రాఫ్ అని కూడా అంటారు. భూకంపము యొక్క తీవ్రతను తెలియచేసే రిక్టర్ తీవ్రతను కొలిచినప్పుడు తీవ్రత 3, అంతకన్నా తక్కువ అయినవుడు దాని ప్రభావం చాలా తక్కువగా ఉంటుంది. ఆ తీవ్రత 5 లేదా అంత కంటే ఎక్కువగా ఉన్నప్పుడు దాని ప్రమాద తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. భూకంపం వచ్చినప్పుడు ప్రాథమిక, గౌణ, దీర్ఘ తరంగాలు ఏర్పడతాయి. మొదటి రెండు తరంగాలు కలిసి, దీర్ఘ తరంగాలుగా ఏర్పడి ప్రాణ, ఆస్తి నష్టం సంభవిస్తుంది.

సోవియట్ యూనియన్



సోవియట్ యూనియన్ 1918 జనవరి 25న రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన సోషలిస్టు రాజ్యం. ఇది యురేషియాలో 1922 నుండి 1991 వరకు విలసిల్లింది. 1991లో దీని నుండి దీని 14 రిపబ్లిక్ రాష్ట్రాలు విడిపోయాయి. 1917లో రష్యా విప్లవం, 1918-1921లో రష్యన్ ప్రజా యుద్ధాల తరువాత, రష్యన్ సామ్రాజ్యం నుండి సోవియట్ యూనియన్ ఉద్భవించింది. ఈ సోవియట్ యూనియన్ అనేక సోవియట్ రిపబ్లిక్‌ల సమూహం. సోషలిస్టు సోవియట్ రిపబ్లికుల సమితి. దీని విస్తీర్ణము 82,41,910 చ.మైళ్ళు. జనసంఖ్య14 కోట్ల 80 లక్షలు. దీని రాజధాని మస్క్వా నదీతీరంలోని మాస్కో నగరం. రష్యా పూర్వపు రాజధాని సెయింట్ పీటర్స్‌బర్గ్. దీనినే లెనిన్‌గ్రాడ్ అని కూడా పిలిచేవారు. సోవియట్ విచ్ఛిన్నమైన రష్యా విసీర్ణపరంగా అతిపెద్ద దేశంగా నేటికి నిలిచింది.

కొండవీటి వెంకటకవి



కొండవీటి వెంకటకవి జనవరి 25, 1918న జన్మించి, ఏప్రిల్ 7, 1991న మరణించారు. వీరు ప్రసిద్ధ కవి, హేతువాది, చలనచిత్ర సంభాషణ రచయిత. వీరి అసలు పేరు కొండవీటి వెంకటయ్య. వీరు గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా విప్పర్ల గ్రామంలో జన్మించారు. ఈయన ప్రాథమిక విద్యాభ్యాసము తండ్రివద్ద జరిగింది. కవితా రచనకు తన 14వ ఏటనే శ్రీకారం చుట్టిన వీరు అనేక గ్రంథాలు రచించారు. 1932లో వీరు కర్షకా! శతకాన్ని రచించారు. ఇది మూడు ముద్రణలు పొందింది. 1942లో హితబోధ రచించారు. 1940లో చెన్న కేశవ శతకం వెలువరించారు. దివంగతులైన ప్రముఖుల గురించి దివ్య స్మృతులు 1954లో వీరు నెహ్రూ చరిత్ర మొదటి భాగం ప్రకటిస్తూ తాము బహుళ ప్రబంధయుతుడని పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు వీరిని 1977లో పిలిపించి దానవీరశూరకర్ణ చిత్రానికి సంభాషణలు రాయించారు. ఈ సినిమాతోనే ఆయన చలనచిత్ర రంగంలో తొలిగా పరిచయమయ్యారు. తరువాత శ్రీమద్విరాటపర్వం (1980), శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర (1984) చిత్రాలకు కూడా సంభాషణలు సమకూర్చారు.

విభజన సవాళ్లు అధిగమిస్తూ ముందుకు



శిరందాసు నాగార్జున,
9440222914

- ఆర్థిక లోటు ఉన్నా ఆగని పథకాలు
- ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్న లక్ష్యాలు
- ఘర్షణ ధోరణి లేకుండా కేంద్రం నుంచి నిధులు
- సామాజిక సాధికారికత, నైపుణ్యాభివృద్ధికే ప్రాధాన్యం
- 2050 నాటికి అత్యుత్తమ రాష్ట్రంగా మార్చాలని సంకల్పం



ఎవరు ఎన్ని చెప్పినా ప్రస్తుతానికి ఆంధ్రప్రదేశ్ లో ఎతిరుగులేని నేత చంద్రబాబు నాయుడు. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ ఆయనకున్న అపార అనుభవంతో నిలదొక్కుకునేలా చేస్తున్నారు. తుది నిర్ణయం తీసుకున్న తరువాత ఏపీ నేతల అభిప్రాయాలు, ఆలోచనలు చెప్పడానికి అవకాశం లేకుండా, కొంపలు మునిగిపోతున్నట్లు ఆదరాబాదరగా అశాస్త్రీయంగా రాష్ట్రాన్ని విభజించారు. రాజధాని లేదు. ఆర్థిక లోటు. విద్యుత్ కొరత. ఉమ్మడి రాష్ట్రంలో ఆదాయవనరులు హైదరాబాద్‌లో కేంద్రీకృతం కావడం వీటన్నిటి నేపథ్యంలో రాష్ట్రాన్ని దయనీయమైన స్థితిలో వేరు చేశారు. అయినా చంద్రబాబు మొక్క వోని దీక్షతో, పట్టుదలతో రాష్ట్రానికి నూతన రాజధానితోపాటు జలవనరులు, ఈ-ప్రగతి, పారిశ్రామికీకరణ,ఆదాయ వనరులు సమకూర్చడానికి రాత్రిపగలు రోజుకు 18 గంటలు శ్రమిస్తున్నారు. ప్రభుత్వసిబ్బందిని కూడా పరుగులు పెట్టిస్తూ అభివృద్ధిలో, వృద్ధి రేటులో ప్రగతిపథంలో నడిపిస్తున్నారు. ప్రణాళికాబద్ధంగా లక్ష్యాలను రూపొందించుకుని రెండంకెల వృద్ధి రేటు సాధించారు. మొత్తం జాతీయ స్థూల అదనపు విలువ (జీవీఏ - గ్రాస్ వ్యాల్యూ యాడెడ్) వృద్ధి రేటుతో పోల్చితే రాష్ట్ర జీవీఏ వృద్ధి రేటు గత ఏడాది, ఈ ఏడాది ఇప్పటివరకు ఎక్కువగానే ఉంది. దేశంలో 25 ఏళ్ల క్రితం పివి నరసింహారావు హయాంలో మొదలైన ఆర్థిక సంస్కరణల ఫలితాలు మన రాష్ట్రంలో కూడా కనిపిస్తున్నాయి. 1991 నాటి ఆర్థిక సంస్కరణలు ప్రైవేటు రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయి. దేశంలో సంపదతోపాటు ఉద్యోగ అవకాశాలు, ప్రజల జీవన ప్రమాణ స్థాయి పెరిగాయి. 1995లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ఆ సంస్కరణలను అందిపుచ్చుకొని, ఆర్థిక పరంగా రాష్ట్రంలో గట్టి పునాదులు వేశారు. మళ్లీ 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు గతంలో తను కొనసాగించిన విధానాలనే మళ్లీ కొనసాగించారు. ఆయన వేసిన పునాదులపై బలపడిన వ్యవస్థ నుంచి మంచి ఫలితాలు రావడం మొదలైంది. ఈ ప్రభుత్వం ఏర్పడిన మూడున్నర ఏళ్లలో ఏడాదికి ఏడాది వృద్ధి నమోదవుతోంది. దాంతో అన్ని రంగాలలో సమ్మిళిత వృద్ధి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తోంది.

మానవ వనరులు, మౌలిక వసతులు, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు, రాజకీయ సుస్థిరత,పాలనావిధానం, వ్యాపార అనుకూల వాతావరణం అనే ఐదు అంశాలను పరిగణనలోకి తీసుకొని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) సంస్థ దేశవ్యాప్తంగా 2016లో 29 రాష్ట్రాలు, ఢిల్లీతో సహా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులను పరిశీలించినప్పుడు ఏపీలో శరవేగంగా అభివృద్ధి చెందే వాతావరణం ఉందని పేర్కొంది. కార్మికుల లభ్యత, కార్గో నిర్వహణ, సులభతరమైన భూకొనుగోలు కార్యకలాపాలు, ఏపీ ప్రధాన బలాలని సర్వే నివేదిక వెల్లడించింది.

అత్యాధునిక సాంకేతికత వినియోగించుకుంటూ సమర్థవంతమైన పాలనతోపాటు ఆర్థిక వృద్ధి సాధించేందుకు చంద్రబాబు చేపట్టిన బహుముఖ వ్యూహాలు ఫలిస్తున్నాయి. పాలన వేగవంతం చేసేందుకు ప్రారంభించిన ఏడు మిషన్లు (ప్రాథమిక రంగం, సామాజిక సాధికారిత, పరిజ్ఞాన నైపుణ్యాభివృాఎద్ధి, పట్టణాభివృద్ధి, పారిశ్రమలు, మౌలికసదుపాయాలు, సేవల రంగం), ఐదు గ్రిడ్లు (గ్యాస్, వాటర్, ఫైబర్, రోడ్, పవర్) మరో ఐదు (నీరు-చెట్టు, బడి పిలుస్తోంది, పొలం పిలుస్తోంది, పేదరికంపై గెలుపు, పరిశుభ్ర-ప్రజారోగ్యం) ప్రచార కార్యక్రమాలు నిర్ణీత వ్యవధిలో నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవడానికి ఉపయోగపడుతున్నాయి. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెయ్యడం ద్వారా దేశంలో ఏపీని అగ్రగామిగా నిలపాలన్నది చంద్రబాబు ఆలోచన. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో రాష్ట్రంలోని 13 జిల్లాలను దృష్టిలో పెట్టుకొని అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయడంతోపాటు పథకాలు అమలు చేస్తున్నారు. ప్రపంచం అంతా ఏపీ వైపు చూసేలా తెలుగువారి సత్తా చాటుతూ మౌలిక వసతులు కల్పిస్తున్నారు. విదేశీ, స్వదేశీ సంస్థల భాగస్వామ్యంతో ఈ రంగాన్ని అభివృద్ధిపరుస్తున్నారు. విద్యుత్ రంగంలో లోటు నుంచి మిగులుకు చేరింది. దక్షిణ భారతదేశంలో నిరంతరం విద్యుత్ సరఫరా చేసిన మొదటి రాష్ట్రం ఏపీ. 24 గంటలూ నాణ్యమైన విద్యుత్ అందిస్తూ రికార్డు నెలకొల్పింది. ఎల్ఈడీ బల్బుల వినియోగంలో కూడా రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది. ఐటీ వినియోగంలో రాష్ట్రం దేశంలోఅగ్రస్థానంలో నిలిచింది. ఇప్పటికే ప్రభుత్వ విభాగాలన్నింటిలో నూరు శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ దాదావు పూర్తి అయింది. రాష్ట్రంలో ఫైబర్ నెట్ వర్క్ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ప్రతి ఇంటికి రూ.149 లకే ఇంటర్నెట్, టీవీ,టెలిఫోన్ మూడు సౌకర్యాలను కల్పిస్తున్నారు. పౌర సేవలన్నీ ఒకే తాటిపైకి తీసుకొస్తున్నారు. ప్రజలే ముందు అన్న నినాదంతో 1100కు ఒక్క ఫోన్ చేస్తే సమస్యలు పరిష్కారం అయ్యే ఏర్పాట్లు చేశారు. ఇ-పరిపాలనలో రాష్ట్రం ముందుంది. వచ్చే మార్చి నుంచి పేపర్ లెస్ పాలనకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఐటీ, ఇన్నొవేషన్ పాలసీలు, ఈ-గవర్నెస్ లో రాష్ట్రం అద్వితీయమైన ప్రగతి సాధించి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలించింది. ప్రపంచంలో ఈ-ప్రగతి ద్వారా పరిపాలన కొనసాగించే రాష్ట్రాల సరసన చేరింది. ఈ విధంగా అన్ని అంశాలలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోంది. రాష్ట్రంలో 974 కిలో మీటర్ల సముద్ర తీరం ఉండటం ఓ వరం. సముద్రంలోనే కాకుండా తీరం వెంట భూగర్భంలోనూ అపారమైన ఖనిజ సంపద నిక్షిప్తమై ఉంది. దానికి తోడు రాష్ట్రంలో నైపుణ్యత కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయి. నిరంతరం విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండటంతో సాగర తీరంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి, జల రవాణాకు అనేక అవకాశాలు ఉన్నాయి. వీటన్నిటినీ సమర్థవంతంగా వినియోగించుకుంటూ సీఎం దేశ,విదేశాల్లో పర్యటిస్తూ పెట్టుబడులను రాబడుతూ ఇటు ప్రభుత్వం రంగంలోనూ, అటు ప్రైవేటు రంగంలోనూ పరిశ్రమలు నెలకొల్పడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆయన ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. రాష్ట్ర తీరప్రాంతంలో భారీ పరిశ్రమలు నెలకొల్పుతున్న నేపథ్యంలో కేంద్రం తీర ప్రాంత ఉపాధి మండలి (కోస్టల్ ఎంప్లాయ్‌మెంట్ జోన్ - సీఈజెడ్) ఏర్పాటు చేసి అనేక రాయితీలు ఇవ్వడం ద్వారా పరిశ్రమల స్థాపనను ప్రోత్సహిస్తూ ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) దేశంలో పెట్టుబడుల వృాఎద్ధి, భవిష్యత్ అంచనాలపై చేసిన అధ్యయనంలో దేశంలో ఏ రాష్ట్రం సాధించనంతటి వృాఎద్ధిని ఏపీ సాధించింది. ఆర్బీఐ నివేదిక ప్రకారం 2014-15 ఆర్థిక సంవత్సరంలో దేశం మొత్తం మీద రాష్ట్రానికి 8.1 శాతం పారిశ్రామిక పెట్టుబడులు రాగా, 2015-16 లో 15.8 శాతం పెట్టుబడులు వచ్చాయి. అంటే ఒక్క ఏడాది కాలంలో 7.7 శాతం పెట్టుబడులు పెరిగాయి. విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సులలో లక్షల కోట్ల పెట్టుబడుల అంచనాలతో రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయులు కూడా కుదుర్చుకుంది.

రాష్ట్రం గురించి సీఎం కన్న కలలు ఒక్కొక్కటిగా ఫలిస్తున్నాయి. 2022 నాటికి దేశంలో మొదటి 3 రాష్ట్రాలలో ఏపీ ఒకటిగా ఉండాలని, 2029 నాటికి మొదటి స్థానానికి చేరాలన్ని ఆయన లక్ష్యం. 2050 నాటికి ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలు గల రాష్ట్రంగా తీర్చిదిద్దటానికి కావలసిన ప్రణాళికలు రూపొందించారు. ఆ దిశగా అడుగులు వేస్తూ, రాష్ట్రం గడచిన గడచిన మూడ న్నరేళ్లలో సాధించిన ప్రగతిని గమనిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నట్లు అర్థమవుతోంది. చంద్రబాబుపై ఉన్న నమ్మకం, ఆయన కృషి ఫలితంగా పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ మొదటి స్థానానికి ఎగబాకింది. రాష్ట్రం క్లిష్టపరిస్థితుల్లో ఉన్న సమయంలో ఉద్యమంలా ఓ ఊవు తీసుకువచ్చి ఈ స్థాయికి తీసుకురావడం చంద్రబాబుకే చెల్లిందనటంలో సందేహమే లేదు.

సూర్య
హైదరాబాద్
గురువారం
25 జనవరి 2018
5



భారత్‌లోనూ అందుబాటులోకి వాట్సాప్ బిజినెస్ యాప్

న్యూఢిల్లీ: సోషల్ మీడియా దిగ్గజం వాట్సాప్ బిజినెస్ యాప్ ఇప్పుడు భారత్ కు కూడా వచ్చేసింది. ఇప్పటి వరకు ఇండోనేషియా, ఇటలీ, మెక్సికో, యూకే, యూఎస్ దేశాల్లో మాత్రమే ఇది అందుబాటులో వుంది. భారత్లోని చిన్న, మధ్య తరహా వ్యాపారులు వాట్సాప్ బిజినెస్ యాప్ను ఇప్పుడు ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఆండ్రాయిడ్ ప్లాట్ఫాంపై గూగుల్ ప్లే స్టోర్లో ఈ యాప్ లభిస్తుంది.

త్వరలో ఐఓఎస్ ప్లాట్ఫాంపై కూడా ఈ యాప్ను విడుదల చేయనున్నారు. వ్యాపారస్తులు ఎవరైనా సరే దీన్ని ఉచితంగా డౌన్లోడ్ చేసుకుని తమ ఖాతాదారులకి నేరుగా టచ్లో ఉండొచ్చు. తద్వారా సులభంగా వ్యాపార కార్యలాపాలను నిర్వహించుకోవచ్చు. వాట్సాప్ లాగానే ఈ బిజినెస్ యాప్ కూడా కాల్స్, మెసేజ్లను థర్డ్పార్టీకి చేరకుండా ఎండ్ టూ ఎండ్ ఎన్క్రిప్షన్ను ఆఫర్ చేస్తోంది. ప్రొఫైల్ ఫొటో సెక్యూరిటీతోపాటు లైవ్ లొకేషన్ షేరింగ్ను కూడా అనుమతిస్తుంది. అయితే ఇప్పటికే ఆన్లైన్ పేమెంట్ల దిగ్గజం పేటీఎం కూడా చిన్న, మధ్యస్థ వ్యాపారులకు సౌలభ్యంగా ఉండటం కోసం 'పేటీఎం ఫర్ బిజినెస్' యాప్ను అందుబాటులోకి తీసుకువచ్చింది.



బ్యాంకులకు కేంద్రం భారీ ఉద్దీపన

- భారత చరిత్రలో అతిపెద్ద రీకాపిటలైజేషన్ ప్లాన్
- వెల్లడించిన కేంద్రం
- మొండి బకాయిలను వసూలు చేస్తామన్న అధికారులు
- ఎస్బీఐకి రూ. 8,800 కోట్లు
- ఐడీబీఐకి రూ. 10,610 కోట్లు
- మొత్తం రూ. 88,139 కోట్లు



న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం బిగ్ బూస్ట్ అందించింది. గతేడాది అక్టోబర్లో ప్రకటించిన అతిపెద్ద బ్యాంకు రీక్యాపిటలైజేషన్ ప్లాన్ వివరాలను బుధవారం నాడు వెల్లడించింది. మొండిబకాయిలను సమస్యపై పోరాడమే లక్ష్యంగా.. ప్రభుత్వ రంగ బ్యాంకుల నిర్వహణను మెరుగుపరిచేందుకు కేంద్రం ఈ ప్లాన్ను ఆవిష్కరించింది. ఈ ప్లాన్లో భాగంగా తొలుత రూ. 88,139 కోట్ల మూలధనాన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోకి చొప్పించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.

వాటిలో భాగంగా ఎస్బీఐకి రూ. 8,800 కోట్లు, ఐడీబీఐకి రూ. 10,610 కోట్లు, పీఎన్బీకి రూ. 5,740 కోట్లు, బీవోబీకి రూ. 5,375 కోట్లు, కెనరా బ్యాంకుకు రూ. 4,865 కోట్లు, యూనియన్ బ్యాంకుకు రూ. 4524 కోట్లు, సిండికేట్ బ్యాంకు రూ. 2,839 కోట్లు, ఆంధ్రాబ్యాంకుకు రూ. 1,890 కోట్లు, విజయ్ బ్యాంకుకు రూ. 1,277 కోట్లు, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకుకు రూ. 785 కోట్లు, బ్యాంకు ఆఫ్ ఇండియాకు రూ. 9,232 కోట్లు, యూసీఓకు రూ. 6,507 కోట్లు, ఐఓబీకి రూ. 4,694 కోట్లు, ఓబీసీకి రూ. 3,571 కోట్లు, దేనా బ్యాంకుకు రూ. 3,045 కోట్లు, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్రకి రూ. 3,173 కోట్లు, యునిటెడ్ బ్యాంకుకు రూ. 2,634 కోట్లు, కార్పొరేషన్ బ్యాంకుకు రూ. 2,187 కోట్లు, అలహాబాద్ బ్యాంకుకు రూ. 1,500 కోట్లు లభించనున్నాయి.

ఈ రూ. 88,139 కోట్లలో రూ. 8,139 కోట్లను బడ్జెట్ కేటాయింపుల ద్వారా అందించనుంది. ఈ రీక్యాపిటలైజేషన్ను బ్యాంకుల పనితీరు ఆధారంగా చేసుకుని అందించారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను ఆరోగ్యకరంగా ఉంచడమే తమ ముఖ్యమైన బాధ్యత అని ఆర్థికమంత్రి అరుణ్జైట్లీ తెలిపారు. బ్యాంకులకు ఎఫ్డీఐ పరిమితిని పెంచే ప్రతిపాదనేమీ లేదన్నారు. కాగ, వచ్చే రెండేళ్లలో మొండిబకాయిలతో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ రంగ బ్యాంకులకు రూ. 2.11 లక్షల కోట్లు ఇవ్వనున్నట్టు అరుణ్జైట్లీ గతేడాదే ప్రకటించిన సంగతి తెలిసిందే.

24-1-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	34,630.72
గరిష్ఠం	35,150.21
కనిష్ఠం	34,621.67
ముగింపు	36,161.64
మార్పు (పా)	21.66
మార్పు (శా)	0.07

నిఫ్టీ	
ఆరంభం	10,993.01
గరిష్ఠం	11,092.00
కనిష్ఠం	10,083.45
ముగింపు	11,086.00
మార్పు (పా)	2.30
మార్పు (శా)	0.02

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,565.50	+114.08	+1.00
S&P BSE SENSEX Next 50	37,400.35	+346.71	+0.94
S&P BSE 100	11,547.46	+112.80	+0.99
S&P BSE Bharat 22 Index	3,881.53	+60.62	+1.59

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
DELTACORP	388.70	+38.45	+10.98
JINDALSTEL	290.75	+27.10	+10.28
STRTECH	395.50	+27.90	+7.59
HATHWAY	45.15	+3.15	+7.50
DEN	129.15	+8.45	+7.00

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
RALLIS	251.90	-19.25	-7.10
CANFINHOME	461.30	-24.30	-5.00
GESHIP	434.55	-21.10	-4.63
VIDEOIND	19.90	-0.90	-4.33
GODREJPROP	845.30	-35.65	-4.05

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
ZEEL	593.80	946.77	15902382
BHARTIARTL	490.90	146.78	2973299
POWERGRID	196.00	146.75	7537042
HDFCBANK	1951.30	141.87	727190
HDFC	1881.75	127.28	676606

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.8895	యూరో	78.1241
యన్	57.6400	పౌండ్	88.5956

స్పీడు తగ్గినా లాభాల్లోనే

- గత ఐదు సెషన్లుగా సంచలనాలు
- కొనసాగిన ఐదు రోజుల రికార్డు
- స్వల్ప లాభాలతో ముగిసిన మార్కెట్లు
- ఆరున్నర శాతం నష్టపోయిన ఎయిర్‌టెల్



ముంబై: గడచిన ఐదు సెషన్ల నుంచి రికార్డుల మోత మోగిస్తున్న స్టాక్ మార్కెట్లు నేడు కాస్త నెమ్మదించాయి. నేడు డెరివేటివ్ కాంట్రాక్టులు ముగుస్తున్న నేపథ్యంలో, ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకే మొగ్గు చూపారు. దీంతో, మార్కెట్లు స్వల్ప లాభాలను మాత్రమే నమోదు చేశాయి. ఈ రోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 22 పాయింట్ల స్వల్ప లాభంతో 36,162 వద్ద ముగిసింది. నిఫ్టీ 2 పాయింట్ల లాభంతో 11,086 వద్ద క్లోజ్ అయింది.

బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్‌లో ఎల్ అండ్ టీ టెక్నాలజీ సర్వీసెస్ (20.00%), ఎన్ఐఐటి టెక్నాలజీస్ (9.97%), ఐఐఎఫ్ఎల్ హోల్డింగ్స్ (8.03%), హెక్సావేర్ టెక్నాలజీస్ (7.51%), అమరరాజా బ్యాటరీస్ (6.73%) తదితర కంపెనీలుండగా, రాడికో ఖైతాన్ లిమిటెడ్ (-8.00%), భారతీ ఎయిర్ టెల్ (-6.51%), డెల్టా కార్ప్ లిమిటెడ్ (-6.24%), దేవాన్ హౌసింగ్ (-5.90%), క్రాంప్టన్ గ్రీవ్స్ (-5.75%) తదితర కంపెనీలు నష్టపోయాయి.

జీఎస్‌టీ కోసం వివిధ సంస్థలతో బోధ్‌ట్రీ భాగస్వామ్యం

హైదరాబాద్: ఐటీ సేవల సంస్థ బోధ్ ట్రీ కన్సల్టింగ్ లిఎమిటెడ్, జీఎస్టీ సువిధ సేవలను దేవవ్యాప్తంగా అందదించేలా క్లౌడ్ కంప్యూటింగ్ సేవలందదించేందుకు పలు కంపెనీలతో ఒప్పందదాలు కుదుర్చుకుంది. డేటా అనలిటిక్స్ సేవలను మరింత పారదర్శం చేసేలా హైటెక్ హెల్త్‌కేర్ అండ్ లైఫ్ సైన్సెస్, ఫార్మాస్యుటికల్స్, హెల్త్‌కేర్ ప్లేయర్స్, మాన్యుఫాక్చరింగ్, ఎడ్యుకేషన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాల్లో సేవలందించేలా డీల్స్ కుదుర్చుకున్నట్టు తెలిపింది. శోభన్ డిజిటల్, శిరూప్ కన్సల్టెన్సీ, ఫైన్ డే ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, కాష్ ఐటీ, వీఆర్కే గ్లోబల బోధ్ ట్రీ తదితర కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు సంస్థ ఎండీ ఎల్ఎన్ రామకృష్ణ తెలిపారు.

మార్కెట్లో కెనాన్ కొత్త ఉత్పత్తులు



న్యూఢిల్లీ: సినిమా, పీఆరో డీవీ సెగ్మెంట్‌లలో సరికొత్త ప్రొడక్టులను విడుదల చేసినట్టు కెనాన్ వెల్లడించింది. బ్రాడ్‌కాస్టింగ్ సెగ్మెంట్‌లో భవిష్యత్తును ప్రభావితం చేసేలా ఎవీటిని తయారు చేసినట్టు సంస్త భారత సీఈఓ కజుతడా కొబయాషి వెల్లడించారు. డిజిటల్, సోషల్ మీడియా విస్తరిస్తున్న వేళ, సినిమా ఈఓఎస్ సీ 200, సినిమా ఈఓఎస్ సీ 300, మార్క్ 2, ఎక్స్ఏ 15, ఎక్స్ ఎఫ్ 405 తదితర ప్రొడక్టులను అందుబాటులోకి తెచ్చినట్టు తెలిపారు.

2023 నాటికి తొలి బుల్లెట్ రైలు

- జపాన్ దేశ కాన్సుల్ జనరల్ నోడా ప్రకటన
- షింజో అబే భారత పర్యటనతో బలపడిన బంధం
- జపాన్ ను సందర్శించే భారతీయులు తక్కువే



న్యూఢిల్లీ: దేశంలో తొలి బుల్లెట్ రైలు ప్రాజెక్టు మరో నాలుగేళ్లలో పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముంబై, అహ్మదాబాద్ నగరాల మధ్య చేపట్టిన ఈ రైలు ప్రాజెక్టు నిర్మాణం 2023 నాటికి పూర్తి కావాలని జపాన్ దేశ కాన్సుల్ జనరల్ ర్యోజినోడా అన్నారు. భారత్, జపాన్ రెండూ కూడా అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వాములు అని గుర్తు చేశారు. గతేడాది సెప్టెంబర్ లో జపాన్ ప్రధాని షింజో అబే గుజరాత్ లో పర్యటించిన తర్వాత ఈ బంధం మరింత బలపడిందన్నారు. గతేడాది సెప్టెంబర్ లో షింజో అబే, నరేంద్ర మోదీ హై స్పీడ్ రైలు ప్రాజెక్టును ప్రారంభించారు. అహ్మదాబాద్, ముంబై నగరాలను కేవలం రెండు గంటల వ్యవధిలో ఇది అనుసంధానించగలదు. ఈ ప్రాజెక్టును 2023 నాటికి పూర్తి చేయాలి అని నోడా పేర్కొన్నారు. జపాన్ ను పర్యాటక ప్రదేశంగా భారతీయుల్లో ప్రచారం చేస్తున్నామని, అయినా తమ దేశానికి వచ్చే భారతీయులు చైనీయుల కంటే తక్కువ అని తెలిపారు.

ఇండియాలో ప్రారంభమైన తొలి ఫిష్ ఫీడ్ ప్లాంట్



విజయవాడ: భారత దేశంలో తొలి ఫిష్ ఫీడ్ ప్లాంట్‌ను ప్రారంభించినట్టు కార్గిల్ ఆక్వా న్యూట్రిషన్ వెల్లడించింది. నూజివీడు ప్రాంతంలో ఈ ప్లాంట్ ఏర్పాటు కాగా, రైతులకు సురక్షితమైన, నాణ్యమైన ఆక్వాఫీడ్ పరిష్కారాలను అందించనున్నామని కంపెనీ ఎండీ చాద్ గౌగెర్ వ్యాఖ్యానించారు. ఇండియాలో ఆక్వా పరిశ్రమ శరవేగంగా వృద్ధి చెందుతోందని వ్యాఖ్యానించిన ఆయన, ఏపీ, బెంగాల్, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో రైతులకు దగ్గరవడమే తమ లక్ష్యమని తెలిపారు.

సైనికులకు వందనం: ఎల్‌జీ



హైదరాబాద్: కన్స్యూమర్ డ్యూరబుల్ ఉత్పత్తుల సంస్థ ఎల్జి ఎలక్ట్రానిక్స్, 69వ గణతంత్ర దినోత్సవాజీల సందర్భంగా 'కర్‌సలామ్' కార్యక్రమాన్ని ప్రకటించింది. భారతీయ సైనికులు అందిస్తున్న సేవలకు, వారిచ్చే స్ఫూర్తికి ఈ కార్యక్రమాన్ని అంకితం చేస్తున్నట్టు సంస్థ భారత హెడ్ కే శశికిరణ్ రావు తెలిపారు. సాయుధ దళాలకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిందిగా ఆయన ఆహ్వానించారు. గత సంవత్సరం కూడా తాము ఇదే ప్రచారాన్ని చేపట్టామని వెల్లడించిన ఆయన, ఈ సంవత్సరం సీఆర్‌పీఎఫ్ సంక్షేమ నిధికి రూ.కోటి విరాళంగా అందించనున్నట్టు తెలిపారు.

రోబోలు, ఏఐతో భయంలేదు: పెగా రీసెర్చ్

హైదరాబాద్: ఉద్యోగాల్లో రోబోలు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పెరగడంతో మరింత మెరుగైన ఉత్పత్తులు, సేవలు దగ్గరవుతాయే తప్ప, ఉద్యోగాలు పోతాయన్న భయం లేదని పెగా రీసెర్చ్ పర్కొంది. సంస్థ తయాజురు చేసిన ప్రపంచ అధ్యయనాన్ని పెగా సిస్టమ్స్ విడుదల చేయగా, మొత్త, 845 మంది సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను ప్రశ్నించి ఈ స్టడీ చేసినట్టు సంస్థ తెలిపింది. తదుపరి తరం సాంకేతికతను త్వరగా అందిపుచ్చుకునేందుకు ఏఐ సాయపడుతుందని 77 శాతం మంది అనిప్రాయపడ్డారు. మెషీన్లు, రోబోలతో కలసి పనిచేయడం సులువుగా ఉందని 88 శాతం మంది పేర్కొనగా, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ బాస్ ఆదేశాలు పాటించలేకున్నామని 79 శాతం మంది పేర్కొనడం గమనార్హం.

స్మార్ట్‌ఫోన్లకు 'గుడ్ మార్నింగ్' బెడద

- ఇండియాలో మరింత ఘోరం
- ఫోటోలు, వీడియోలతో నిండిపోతున్న మెమొరీ
- ఖాళీ చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్న వినియోగదారులు
- అలాంటి మెసేజ్‌లను కట్టడి చేసే ప్రయత్నం చేస్తున్న గూగుల్

న్యూఢిల్లీ: పొద్దున్న లేచి వాట్సాప్, ఫేస్బుక్ చూడగానే పదుల సంఖ్యలో గుడ్ మార్నింగ్ మెసేజ్లు ఉంటాయి. కొంచెం క్రియేటివ్గా గుడ్ మార్నింగ్ చెప్పడం కోసం ఫొటోలు, వీడియోలు జతచేసి మెసేజ్లు పెడుతుంటారు. ఇలాంటి మెసేజ్లు ఒకరోజులో మిలియన్ల కొద్దీ వెళుతున్నాయని, దీంతో ఫోన్ స్టోరేజీతో పాటు క్లౌడ్ స్టోరేజీలో కూడా మెమొరీ సరిపోవడం లేదని గూగుల్ ప్రోడక్ట్ మేనేజర్ జోష్ వుడ్వార్డ్ అంటున్నారు. భారతదేశంలోని ప్రతి మూడు స్మార్ట్ఫోన్లలో ఒక ఫోన్ ఈ గుడ్ మార్నింగ్ మెసేజ్ల కారణంగా స్టోరేజీ సమస్యలు ఎదుర్కుంటుందని, అమెరికాలో ప్రతి పది ఫోన్లలో ఒకటి ఈ సమస్య ఎదుర్కుంటోందని ఆయన తెలిపారు. మెమొరీ క్లియర్ చేసుకోవడానికి వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారని, వారి సౌకర్యార్థం ఫైల్స్ గో యాప్ను విడుదల చేసినప్పటికీ పెద్దగా ఉపయోగించడం లేదని వుడ్వార్డ్ అన్నారు. త్వరలోనే ఈ గుడ్ మార్నింగ్ మెసేజ్ల పేరుతో పంపే చిత్రాలు, వీడియోలను కట్టడి చేయడానికి, వీలైతే తొలగించడానికి ఓ ఆల్గారిథమ్ను కూడా తయారుచేయబోతున్నట్లు వుడ్వార్డ్ చెప్పారు. గుడ్ మార్నింగ్ ఫొటోలు, వీడియోల కోసం గూగుల్లో సెర్చ్ చేసే వారి సంఖ్య గత ఐదేళ్లలో పది రెట్లు పెరిగిందని, ఇక తక్కువ ధరకు 4జీ ఇంటర్నెట్ సదుపాయం ఉండటంతో అది మరింత పెరిగినట్లు తెలుస్తోంది.

గో ఎయిర్ రిపబ్లిక్ డే ఆఫర్

రూ.726కే విమానయానం

న్యూఢిల్లీ: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కంపెనీలు భారీ తగ్గింపు ధరలతో ఆఫర్లకు తెరదీస్తున్నాయి. గోఎయిర్ విమానయాన సంస్థ కేవలం రూ. 726కే విమాన ప్రయాణ టికెట్ ను రిపబ్లిక్ డే ఆఫర్ కింద అందిస్తున్నట్టు ప్రకటించింది. ఈ రోజు నుంచి ఐదు రోజుల వరకు ఆఫర్ పీరియడ్ అమల్లో ఉంటుంది. మార్చి 1 నుంచి డిసెంబర్ 31 మధ్య ప్రయాణాలకు టికెట్లను బుక్ చేసుకోవచ్చు. అన్ని చార్జీలతో కలిపి వివిధ మార్గాల్లో రూ. 726 నుంచి రూ. 3,926 మధ్య ధరలపై టికెట్లను అందిస్తోంది. గో ఎయిర్ యాప్, గో ఎయిర్ డాట్ ఇన్ ద్వారా బుక్ చేసుకుంటే అదనపు ఆఫర్లు కూడా ఉన్నాయి. అన్ని మార్గాల్లో కాకుండా ఎంపిక చేసిన కొన్ని మార్గాల్లో పరిమిత సీట్లకే ఈ ధరలు వర్తిస్తాయి. ప్రయాణం రద్దయితే టికెట్లపై రూపాయి కూడా వాపసు రాదు. ఇప్పటికే స్పైస్ జెట్, ఇండిగో కూడా రిపబ్లిక్ డే ఆఫర్లను ప్రకటించాయి.

రెంటల్ సేవల కోసం రెన్టెక్జ

హైదరాబాద్: పట్టణాలు, నగరాల్లో అద్దె ఇళ్ల సేవలందించేలా రెన్టెక్జ్ డాట్ కామ్ ను ప్రారంభించినట్టు నిర్మాణ రంగ నిపుణుడు సిద్ధార్థ ఉపాధ్యాయ్ వెల్లడించారు. అద్దె ఇళ్ల లభ్యత క్లిష్టతరమవుతున్న నేపథ్యంలో ఇతర యూజర్లు వెల్లడించే అభిప్రాయాల ఆధారంగా సరైన నిర్ణయం తీసుకునేందుకు ఈ పోర్టల్ సహక రిస్తుందని ఆయన తెలిపారు. అద్దె ఇంటి పరిసరాలు, అక్కడ లభించే వనరులు తదితరాలను కూడా తమ వెబ్ సైట్‌లో తెలుసుకోవచ్చని అన్నారు. ప్రస్తుతం దేశ రాజధాని ప్రాంతానికి పరిమితమైన సేవలను త్వరలోనే మిగతా అన్ని ప్రాంతాలకూ విస్తరిస్తామని తెలిపారు.

పేలుతున్న ఐఫోన్ బ్యాటరీ

బీజింగ్: ఎట్టిపరిస్థితుల్లోనూ ఐఫోన్ బ్యాటరీని నోటితో కొరకకండి. ఎందుకంటే అది పేలుతుంది. కావాలంటే కింద ఉన్న వీడియో చూడండి. చైనాలోని ఓ ఎలక్ట్రానిక్ స్టోర్లో ఈ సంఘటన జరిగింది. తైవాన్ న్యూస్ పత్రిక పేర్కొన్న వివరాల ప్రకారం, వీడియోలో కనిపిస్తున్న యువకుడు ఐఫోన్ బ్యాటరీ కొనడానికి స్టోర్కి వచ్చాడు. అయితే చైనాలో నకిలీ ఐఫోన్ బ్యాటరీలు కూడా అమ్ముతుం డటంతో వాటి విశ్వసనీయత పరీక్షించ డానికి ఒక బ్యాటరీని నోటితో కొరికాడు. బ్యాటరీని నోటి నుంచి బయటికి తీసిన మరుక్షణంలో అది పేలిపోవడం స్టోర్ సీసీ కెమెరాలో రికార్డయింది.

అప్పటి వరకు ఉప ఎన్నికల తేదీ ప్రకటించవద్దు

- హైకోర్టును ఆశ్రయించిన 20 మంది ఆప్ ఎమ్మెల్యేలు
- ఇసి వివరణ కోరిన కోర్టు
- అనర్హతపై స్టే ఉత్తర్వుకు కోర్టు నిరాకరణ
- తదుపరి విచారణ 29న

న్యూఢిల్లీ : అనర్హత వేటు పడిన 20 మంది ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఎపి -ఆప్) ఎమ్మెల్యేలు వేసిన పిటిషన్‌ను బుధవారం ఢిల్లీ హైకోర్టు విచారించింది. ఈ కేసు తదుపరి విచారణ జరిగే వరకు ఢిల్లీ ఉప ఎన్నికలకు సంబంధించి ఎటువంటి నోటిఫికేషన్‌ను విడుదల చేయవద్దని ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ఆదేశించింది. ఈ పిటిషన్‌పై అనర్హత వేటు పడిన 20 ఆప్ ఎమ్మెల్యేలతో పాటు ఇసి తమ వివరణను న్యాయస్థానానికి తెలియజేయవలసిందిగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అనర్హత వేటు వేసినట్లు ఇచ్చిన ఆదేశాలపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా ఆప్ చేసిన అభ్యర్థనను ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. ఈ కేసు తదుపరి విచారణను సోమవారానికి (29న) కోర్టు వాయిదా వేసింది. లాభదాయక పదవులు చేపట్టారని ఆప్‌కు చెందిన 20 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయవలసిందిగా ఎన్నికల కమిషన్ రాష్ట్రపతికి ప్రతిపాదనలు పంపించింది. ఆ ప్రతిపాదనలకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో 20 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించారు. దీనితో ఆయా స్థానాల్లో ఉప ఎన్నిక నిర్వహించవలసి ఉంది. తమను అనర్హులుగా ప్రకటించడాన్ని సవాలు చేస్తూ 20 మంది ఆప్ నేతలు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేశారు.



ఎన్నికల హామీలు

విభజన బిల్లుపై ప్రత్యేక దృష్టి

- ఏపీ పీసీసీ నిర్ణయం
- ఎన్నికల హామీల అమలు కోసం అన్ని నియోజకవర్గాల్లో బైక్ ర్యాలీలు
- ప్రత్యేక హోదాపైనా నిరంతర పోరు
- వచ్చే ఎన్నికలకు పార్టీని సమాయత్తంచేస్తున్న ఏపీ కాంగ్రెస్

హైదరాబాద్, మేజర్ న్యూస్: వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటినుంచే పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే దిశగా ఏపీ కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. పార్టీని బలోపేతం చేసి జనంలో ఆదరణ పెంచే దిశగా ఆ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఎందుకోసం అధికార టిడిపిని ఇప్పటినుంచే టార్గెట్ చేయాలని ఆ పార్టీ యోచిస్తోంది. గత సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పలు వర్గాలకు పలు హామీలు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ హామీలపై దృష్టిసారిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వీటితోపాటు రాష్ట్రవిభజన బిల్లులోని హామీల అమలుకై కార్యచరణను రూపొందిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో ఉన్న 175 అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో టిడిపి ఇచ్చిన హామీలు, విభజన బిల్లులోని హామీల అమలుకు డిమాండ్ చేస్తూ బైక్ ర్యాలీలు, నిరసన ప్రదర్శనలకు శ్రీకారం చుట్టాలని ఏపీ కాంగ్రెస్ నాయకత్వం సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర సర్కార్ ప్రజావ్యతిరేక ఉద్యమాలను చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో తాను ఎదుర్కొంటున్న రాజకీయ సంక్షోభాన్ని ఛేదించుకొంటూ ముందుకెళ్లే దిశగా అడుగులు వేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన అనంతరం ఏపికి ప్రత్యేక హోదాతోపాటు రాష్ట్ర విభజన బిల్లులో పేర్కొన్న అన్ని హామీల అమలుకోసం ఉద్యమం ఎంతో అవసరమని ఆ పార్టీ భావిస్తోంది. తద్వారా ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి నిర్ణయాత్మకశక్తిగా ఎదగాలని ఆ పార్టీ సమాలోచనలు చేస్తోంది. ఏపికి ప్రత్యేక హోదా కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొలువు దీరిన కొన్ని నెలల కిందటే ప్రధాని నరేంద్రమోడికి ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ లేఖా రాసిన విషయం తెలిసిందే. నాటి నుంచే ఏపి కాంగ్రెస్ నాయకత్వం



ప్రత్యేక హోదాపై ఉత్సాహంతో ముందుకెళ్లింది. ఏపికి ప్రత్యేక హోదా విషయం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రంగంలోకి దిగి దూకుడు పెంచారు. దీంతో ఏపికి ప్రత్యేక హోదాతోపాటు రాష్ట్ర విభజన బిల్లులో పేర్కొన్న హామీలపై ప్రత్యేక దృష్టిసారించాలని ఏపి కాంగ్రెస్ భావిస్తోంది. ఈ హామీలపై నిరంతర ఉద్యమం చేపట్టాలని సమాలోచనలు చేస్తోంది.

ఏపిపై స్పెషల్ ఫోకస్...? ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే తిరిగి పొందాలన్న సూక్తిని కాంగ్రెస్ నాయకత్వం అనుసరిస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీకి చెందిన సీనియర్ నేతలు సైతం డిపాజిట్లు కోల్పోయిన విషయం తెలిసిందే. అంతేకాకుండా ఆ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ అసెంబ్లీలో ప్రాతినిధ్యం కూడా లేకుండా పోయింది. దీంతో కాంగ్రెస్ హైకమాండ్‌లో కలవరం మొదలైంది. ఒకప్పుడు కేంద్రంలోని యూపిఏ ప్రభుత్వానికి ఏపి నుంచి ఎన్నికైన ఎంపీలే కీలకం. అలాంటి రాష్ట్రంలో సర్వం కోల్పోవడంతో కాంగ్రెస్ నాయకత్వం ఇప్పుడు ఈ రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఏపిలో తిరిగి ఎలా పాగా వేయాలి అన్న దానిపై కాంగ్రెస్ నాయకత్వం సమాలోచనలు చేస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుతం ఏపి టూ కేంద్రం చుట్టు నెలకొన్న రాజకీయ పరిస్థితులను తనకు అనుకూలంగా మల్చుకోవాలని ఏపీ కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఏపిలో అధికారంలో ఉన్న టిడిపి భాగస్వామ్యమైనా ఏపికి సంబంధించిన పలు హక్కులపై ప్రధాని నరేంద్రమోదీ దాట వేత వైఖరి ప్రదర్శిస్తున్నారు. టిడిపి కూడా కేంద్ర ప్రభుత్వంలో ఉండటంతో దానిపై తీవ్ర ఒత్తిడి పెంచే ప్రయత్నం గానీ, ధీకొనే వైఖరిని గానీ ప్రదర్శించలేక పోతున్నామని తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ నేత వ్యాఖ్యానించారు. ఇక ఏపిలో బలపడాలని భావిస్తున్న ఏపి బిజెపి నాయకత్వం కూడా అందుకు తగ్గట్లుగా ముందుకెళ్లడంలేదన్న విమర్శలున్నాయి. ఏపికి ప్రత్యేక హోదా, ఆర్థికలోటు భర్తీ విషయంలో కేంద్రంపై, కేంద్ర పార్టీ నాయకత్వంపై ఒత్తిడి పెంచే పరిస్థితులున్నా ఏపి బిజెపి నాయకత్వం మాత్రం ఆ దిశగా అడుగులు వేయడం లేదన్న విమర్శలు రాజకీయ వర్గాల్లో సైతం ఉన్నాయి. ఈ పరిస్థితిని అవకాశంగా మల్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఏపి రాష్ట్రంలోనూ కేంద్ర స్థాయిలోనూ ఆయా ప్రభుత్వాలకు కాంగ్రెస్‌పార్టీ ప్రధాన శత్రువు కావడంతో రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీలపై దూకుడు పెంచాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. తన హయాంలోనే రాష్ట్ర విభజన చేసిన కాంగ్రెస్ నాయకత్వం ఆ సమయంలో విభజన చట్టంలో విభజిత ఆంధ్రప్రదేశ్ కోసం కొన్ని ప్రత్యేక ప్యాకేజీలు, ప్రత్యేక హోదా విషయంలో హామీలు ఇలా చాలా ఇచ్చామని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు. ఇక ఒకొక్కటిగా విభజన చట్టం హామీలపై తాము ఉద్యమిస్తుంటామని ఏపి కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు పేర్కొంటున్నారు.

త్వరలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలలో బైక్ ర్యాలీలు చేపట్టి ఎక్కడికక్కడా పార్టీ ముఖ్యనేతల నుంచి క్షేత్రస్థాయిలోన్న నేతల వరకు ఆ కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఏపీ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇందుకోసం ఇప్పటినుంచే పార్టీ నేతలతో అంతర్గతంగా ప్రణాళికను రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ బైక్ ర్యాలీలు విస్తృతంగా నిర్వహించి జనం నుంచి పెద్ద ఎత్తున్న స్పందన రాబట్టాలని ఆ పార్టీ యోచిస్తోంది. ఈ కార్యక్రమంలో పాల్గొందుకు వీలుగా వివిధ జిల్లాలకు పిసిసిలో బాధ్యతలు నిర్వహిస్తున్న నేతలను పంపాలని యోచిస్తోంది.

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

ఎదురుకాల్పుల్లో నలుగురు జవాన్లు మృతి



రాయిపూర్ : ఛత్తీస్‌గఢ్ నారాయణ పూర్ జిల్లా ఇరపనార్ అటవీ ప్రాంతం లో బుధవారం భారీ ఎన్‌కౌంటర్ జరిగి ంది. మావోయిస్టులు, పోలీసుల మధ్య భీకరంగా ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో నలుగురు జవాన్లు మృతి చెందగా, మరో ఏడుగురు జవాన్లు గాయపడ్డారు. గాయపడినవారిని ప్రత్యే క హెలికాప్టర్‌లో రాయిపూర్, జగ్దల్‌పూర్ ఆసుపత్రులకు తరలించారు. మరో వైపు ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. ఎన్‌కౌంటర్‌పై నారాయణపూర్ ఎస్పీ జితేందర్ శుక్లా మాట్లాడుతూ, మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారంతో స్పెషల్ పార్టీ గాలింపు చేపట్టిందని తెలిపారు. అయితే, మావోయిస్టులు అత్యంత సమీపం నుంచి తమ బలగాలపై దాడికి దిగారని, తాము ప్రతిఘటించే లోపే తీవ్ర నష్టం జరిగిందని చెప్పారు. నలుగురు జవాన్లు వీర మరణం పొందారని, మరి పది మంది గాయపడ్డారని ఆయన తెలిపారు.

ఇంటర్నెట్ వల్లే మాకు వర్షాలు పడడం లేదు

కులు మనాలీ వాసుల ఆందోళన




సిమ్లా : ఇంటర్నెట్, సాంకేతిక పరిజ్ఞానం కారణంగానే తమకు వర్షాలు పడడం లేదని హిమాచల్ ప్రదేశ్‌లోని కులు మనాలి వాసులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఇంటర్నెట్ యుగంలో పడి ప్రజలు దేవుడిని కొలవడం మరిచిపోయారని, అందుకే వర్షాలు పడడం లేదని అంటున్నారు. వర్షాలు పడాల్సిన సమయం వచ్చినప్పటికీ కులులో ఇప్పటివరకు వర్షపు చినుకు పడలేదని చెబుతున్నారు. కులులో వర్షాలు పడకపోతే అక్కడి శర్వన్ నాగ్ ఆలయంలో పూజలు చేస్తుంటారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిపోతుండడంతో దేవుళ్లను పట్టించుకోవడం లేదని, అలయం కూడా పూజించడం లేదని శర్వన్ నాగ్ ఆలయ పూజారి నితిన్ శర్మ తెలిపారు. పూజారులు కూడా ఫోనులతో బిజీ అయిపోయారని, ఆ కోపంతోనే దేవుడు వర్షాలు పడకుండా చేస్తున్నారని అక్కడి మీడియా ఛానల్‌తో తమ బాధను చెప్పుకొన్నారు.

ఖర్చునంతా భరించి, పెళ్లి చేయించిన హీరో సూర్య



చెన్నై: తమిళ హీరో సూర్య కుటుంబం బం తమిళ రాజకీయాలకు దూరంగా ఉంటుంది. మిగిలిన సినీ ప్రముఖులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాజకీ యాలతో సంబంధం కలిగి ఉంటారు. కానీ, రాజకీయాలతో సంబంధం లేకుం డా సూర్య కుటుంబం స్వచ్ఛందంగా ఎన్నో సేవా కార్య క్రమాలను చేపడుతుంటుంది. 'అగరం' ఫౌండే షన్ ద్వారా సూర్య పలు సేవా కార్యక్రమాలను చేస్తుంటారు. సూర్య, కార్తీ తమ అభి మానులతో చాలా ఆప్యాయంగా మెలగుతుంటారు. తాజాగా తన వద్ద పని చేసే ఓ యువకుడికి సూర్య దగ్గర ఉండి మరి పెళ్లి చేయించారు. ఈ పెళ్లికి మొత్తం ఫ్యామిలీతో కలసి సూర్య వచ్చారు. పెళ్లి తాలిని స్వయంగా తానే అందించడమే కాక పెళ్లి మొత్తం ఖర్చును తానే భరించారు. తన వద్ద పని చేసే వ్యక్తుల పట్ల సూర్య చూపించిన అభిమానం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

టీ-సీరీస్‌కు గానీ, త్రివిక్రమ్‌కు గానీ ఆ హక్కే లేదు



పారిస్: పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన తాజా చిత్రం 'అజ్ఞాతవాసి'పై ఫ్రెంచ్ చిత్రం 'లార్గోవించ్' దర్శకుడు జెరోమ్ సాలే మరోసారి మండిపడ్డారు. తన చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేసే హక్కులు త్రివిక్రమ్‌కు గానీ, హారికా అండ్ హాసిని క్రియేషన్స్‌కు గానీ, టీ-సీరీస్‌కు గానీ ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. తన చిత్రాన్ని హిందీలో రీమేక్ చేసుకునే హక్కులు మాత్రమే టీ-సీరీస్ వద్ద ఉన్నాయని 'సిల్వర్ స్క్రీన్‌'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చెప్పారు. తాను ఈ చిత్రాన్ని చూశానని, ఆ సమయంలో థియేటర్‌లో ఉన్న ఒకే ఒక్క ఫ్రెంచ్ వ్యక్తిని తానేనని, సినిమా కథతో సహా ఎన్నో సీన్లు, నటీనటుల నటన, లొకేషన్లు ఒకేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఈ సినిమా తీసిన నిర్మాతలతో భారత్‌కు చెందిన టీ-సీరీస్ అగ్రిమెంట్ చేసుకున్నట్టు వచ్చిన వార్తలపై స్పందిస్తూ, వారికి తెలుగు రీమేక్‌తో ఎటువంటి సంబంధమూ లేదని, హిందీ రీమేక్‌కు మాత్రమే వారివద్ద అనుమతులు ఉన్నాయని స్పష్టం చేశారు.

అట్టుడుకుతున్న కర్నాటక

బెంగుళూరు : గురువారం (25), ఫిబ్రవరి 4 తేదీలలో కర్నాటక రాష్ట్ర బంద్‌కు నిరసనకారులు పిలుపు ఇచ్చారు. గోవాతో ఉన్న మహాదాయి నది నీటి వివాదం నేపథ్యంలో కన్నడిగులు రాష్ట్ర బంద్‌కు సిద్ధమయ్యారు. ఈ వివాదంలో ప్రధాని నరేంద్ర మోడీ కలగజేసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర బంద్‌కు పిలుపు ఇచ్చినప్పటికీ మైసూరులో బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ర్యాలీ ఉంది. ఫిబ్రవరి 4న బెంగుళూరుకు నరేంద్ర మోడీ వస్తుండడం గమ నార్హం. బంద్ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు మూతపడనున్నాయి. కర్నాటక ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు, కర్నాటక ఫిలిం చాంబర్ కూడా బంద్‌కు మద్దతు పలికాయి.

మొదటి పేజీ తరువాయి

ఖర్మకొద్దీ బాబు సీఎం

భాగంగా నెల్లూరు జిల్లా, సుళ్లూరుపేట నియోజకవర్గం, నాయుడుపేటలో జరిగిన బహిరంగ సభలో వైఎస్ జగన్ మాట్లాడారు. నేటి రాజకీయ వ్యవస్థను మార్చేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏ పేదవాడు బతకాలంటే భయపడాల్సిన పరిస్థితి లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. "నెల్లూరు జిల్లాలో అడుగుపెట్టినప్పటి నుంచి వేలమంది నా అడుగులో అడుగు వేశారు. ఓ పక్క సమస్యలు చెబుతూనే నా భుజాన్ని తట్టి అంతా నాకు తోడుగా ఉన్నామంటూ అడుగులు వేస్తున్నారు. మీ ప్రేమానురాగాలకు, ఆత్మీయతకు ముందుగా నా కృతజ్ఞతలు. మీరంతా నా వెంటే ఉండటం నాకు చాలా ఆనందంగా ఉంది. నెల్లూరు జిల్లాలో పర్యటిస్తున్న ప్రతిరోజు క్రమం తప్పకుండా ప్రతి గ్రామంలో వినిపిస్తున్న సాగు తాగునీటి సమస్య. అన్నా తాగడానికి కూడా నీళ్లు లేవని అంతా చెబుతుంటే చాలా బాధేస్తుంది. ఈ నాలుగేళ్లలో చంద్రబాబు ఏం చేశారో అర్థం కావడంలేదు. రాష్ట్రంలో అత్యధికంగా వరి పంట పండే జిల్లా ఇది. ఇక్కడే సోమశిల ప్రాజెక్టు ఉంది. ఇదే జిల్లాలో లక్ష హెక్టార్లు వరి వేయాల్సి ఉండగా ఈసారి మాత్రం కేవలం 39 వేల ఎకరాలు మాత్రమే వేశారు. మన కర్మకు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారు. దేవుడు కరుణించాడు కాబట్టి సోమశిలలో అంతంతమాత్రం నీళ్లున్నాయి.

దివంగత నేత వైఎస్‌ఆర్ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించి 80శాతం పనులు పూర్తిచేసినా మిగిలిన 20శాతం పనులు కూడా చంద్రబాబు నాలుగేళ్లలో చేయలేదు. సోమశిల స్వర్ణముఖి కాలువకు దివంగత నేత వైఎస్సార్ రూ. 120కోట్లు ఖర్చు చేసి దాదాపు పూర్తి చేశారు. మిగిలిన ఆ కాస్త పనులు చంద్రబాబు చేయడం లేదు. అది పూర్తయితే నెల్లూరు జిల్లాలో 316 చెరువులకు నీళ్లిచ్చి నెల్లూరు సస్యశ్యామలం అయ్యేది. పులికాట్ ఉప్పునీటి సరస్సుపై 30వేల మంది మత్స్యకార్మికులు బతుకుతున్నారు. కానీ,



నేడు సరస్సుకు ఉన్న రెండు ముఖద్వారాలు ఇసుకతో మూసుకుపోయాయి. చేపలు దొరకని పరిస్థితి. కానీ, చంద్రబాబు ఒక్కసారి కూడా వీటి గురించి ఆలోచన చేయలేదు. చంద్రబాబుకు ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజలు గుర్తొస్తారు. ప్రజలను మోసం చేసేందుకు ఆయనకు గుర్తొస్తారు. ఎందాలు, కమీషన్లకు కక్కుర్తిపడతారు కాబట్టే చంద్రబాబు పనులు పూర్తి చేయడం లేదు.


ఎక్కడికి వెళ్లినా చంద్రబాబు టెంకాయలు కొడతారు కానీ, పనులు మాత్రం చేయరు. దానికి ఉదాహరణ కృష్ణపట్నం, దుగ్గరాజపట్నం పోర్టు. ఇదే నెల్లూరు జిల్లాలో ఆర్థిక మండలి(సెజ్) ఎన్నో ఉండటంతో పరిశ్రమలన్నింటిలోనూ ఇతర రాష్ట్రాల వారికే ఉద్యోగాలు ఇస్తున్నారు. మన పిల్లలకు మాత్రం సెక్యూరిటీ గార్డులు, వాచ్‌మెన్‌లవంటి ఉద్యోగాలు ఇస్తున్నారు. ఉద్యోగాలు ఇవ్వాలని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు దావోస్‌లో ఉన్నారు. నాలుగేళ్లలో 22సార్లు విదేశాలకు వెళ్లారు. అది కూడా భారీ వ్యయంతో కూడిన ఫ్లైట్లలో వెళ్లారు. ఇందుకోసం దాదాపు రూ. 200కోట్లు ప్రజాధనం ఖర్చు చేశారు. ఏ దేశం వెళితే ఆ దేశం మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌ను చేస్తానంటూ చంద్రబాబు ప్రగల్భాలు పలుకుతుంటారు.

అలాచేస్తే ఇప్పటికే ఏపీ ఎన్ని సింగపూర్‌లు కావాలి, ఎన్ని జపాన్‌లు కావాలి. ఎంత అద్భుత ముఖ్యమంత్రియినా కళ్లు మూసుకొని ఊహిస్తేనే కనీసం మూడు, నాలుగు భవనాలైనా కడతారు. కానీ, చంద్రబాబు మాత్రం ప్రతిసారి డిజిటల్ ఫోటో రాజధానిని చూపిస్తారు. సినిమా డైరెక్టర్ రాజమౌళిని తీసుకొచ్చి రాజధాని నిర్మాణం అంటారు. సినిమా వాళ్లు ఏంది, రాజధాని కట్టడం ఏంది, సినిమా వాళ్లు పని సినిమా తీయడం. ఆర్కిటెక్ట్ చేసే పని ఆర్కిటెక్ట్ చేయాలి. అధికారంలోకి రాగానే కరెంట్ బిల్లులు మాఫీ చేస్తామని చెప్పిన చంద్రబాబు నాలుగేళ్లలో కరెంటు బిల్లులు ప్రతి నెలా రూ. 500 నుంచి రూ. 1000వరకు వసూలు చేస్తున్నారు.

కరెంట్ బిల్లు వాళ్లు ఇళ్లల్లో దూరి రెండు ఫ్యాన్లు రెండు లైట్లు ఉంటే పెండింగ్ బిల్లు అని చెబుతూ రూ. 5వేలు రూ. 6వేలు చెబుతున్నారు. నాలుగేళ్లలో మూడుసార్లు కరెంట్ బిల్లులు పెంచారు. మూడుసార్లు ఆర్టీసీ చార్జీలు పెంచారు. ఊగాది, సంక్రాంతికి బస్సు ఎక్కాలంటే భయపడే పరిస్థితి. చంద్రబాబు ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు.

నాన్న హయాంలో 104, 108కు ఫోన్ చేస్తే 20 నిమిషాల్లో వచ్చేవి. ఇప్పుడు ఆ నంబర్లకు ఫోన్ చేస్తే డీజిల్ లేదనే సమాధానం వస్తోంది. మూగ, చెవుడు పిల్లలకు ఆపరేషన్లు చేయడం లేదు. రూ. 1000 బిల్లు దాటిన ఏ ఆపరేషన్ అయినా ఆరోగ్యశ్రీ కింద డబ్బులు చెల్లిస్తాం. ఆపరేషన్ సమయంలో కుటుంబ యజమానికి డబ్బిచ్చి ఆదుకుంటాం. హైదరాబాద్, చెన్నై, బెంగళూరులో ఎక్కడ ఆపరేషన్ చేయించుకున్నా ఇబ్బంది లేదు. తలసేమియాలాంటి దీర్ఘకాలిక వ్యాధి బాధితులకు రూ. 10వేల పెన్షన్ ఇస్తాం.

కాళేశ్వరంతో తీరనున్న కష్టం



అవసరమో అధ్యయనం చేయడా నికి తాను పర్యటించినట్లు మిత్రా మీడియాకు తెలిపారు. ఆయన బుధవారం నాడు కాళేశ్వరం ప్రాజెక్టు కు చెందిన అన్నా రం బ్యారేజీ, ప్యాకేజ్ 11 టన్నెల్, రంగనాయకసాగర్ రిజర్వాయర్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈప్రాజెక్ట్ సాగు,త్రాగు నీరుకి ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు. పచ్చదనం, భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. ప్రశాంత పూరిత వాతావరణంలో ప్రాజెక్ట్ పనులు వేగంగా జరుగుతున్నట్లు మిత్రా తెలిపారు. అంతకుముందు సిద్దిపేట జిల్లా లో అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన హరితహారం కార్య క్రమాలను పరిశీలించారు. కోమటిబండ సమీపంలో ఉన్న అవెన్యూ ప్లాంటేషన్ చాలా బాగుందని ప్రశంసించారు. అటవీశాఖ చేస్తున్న బ్లాక్ ప్లాంటేషన్ వల్ల అటవీ విస్తీర్ణం పెరుగుతుందన్నారు. హరితహారం దేశానికే ఆదర్శం అని మిత్రా వెల్లడించారు. చిన్న కోడూరు మండలం చందలాపూర్ దగ్గర కాళేశ్వరం ప్యాకేజి 11 టన్నెల్, పంప్ హౌజ్, సర్జ్ పూల్ పనులతో పాటు రంగనాయక సాగర్ రిజర్వాయర్ పనులను పరిశీలించిన కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ కార్యదర్శి సి.కె.మిత్రా సంతృప్తి ని వ్యక్తం చేశారు. ఇలాంటి భారీ ప్రాజెక్టులను చేపట్టిన పుడు పర్యావరణానికి నష్టం జరగకుండా చూడడం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని మిత్రా చెప్పారు. బీడుగా ఉన్న తెలంగాణ ప్రజల బాధ, సాగునీటి అవసరాలను తీర్చడం కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తున్నారని ఆయన అన్నారు. పనులు వేగంగా జరుగుతున్నందుకు తనకు సంతోషంగా ఉందని కేంద్ర కార్యదర్శి చెప్పారు. అదేవిధంగా పెంపకం పట్ల, అటవీ పరిరక్షణ పట్ల టి.ఎస్.ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన అభినందించారు. ప్రాజెక్టు నిర్మాణంలో వాడుతున్న టెక్నాలజీ పర్యావరణంపై ప్రభావం పడకుండా చూడడంలో ఉండని మిత్రా అభిప్రాయ పడ్డారు. అన్ని రాష్ట్రాలతో పోల్చితే తాగు, సాగు నీటి పథకాలు తెలంగాణ లాగాపెద్ద ఎత్తున చేపట్టాలని అభిప్రాయ పడ్డారు. మిత్రా వెంట ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జోషి, కాళేశ్వరం సి.ఈ.హరి రామ్ ఉన్నారు.

రండి రండి

కోసం చూస్తుందని మంత్రికి వారు తెలిపారు. ముఖ్యంగా పారిశ్రామిక వాడలు, వేస్ట్ మేనేజ్ మెంట్ ప్రాజెక్టుల తదితర ప్రాజెక్టులపైన మిత్సుబిషి ఆసక్తి ఉన్నట్లు తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టుల నిర్మాణానికి తమ రాష్ట్రంలో అనేక అవకాశాలున్నాయని, కంపెనీ ప్రతినిధి బృందం స్వయంగా తెలంగాణలో పర్యటించాలని మంత్రి కోరారు. మిత్సుబిషి ముందుకు వచ్చి జపనీస్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ పార్క్ ను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరారు. మెన్నటి జపాన్ పర్యటనలో ఇలాంటి పార్కు ఏర్పాటుకు జైకా వంటి ఆర్ధిక సంస్థలు నిధులు అందించేందుకు సూత్రప్రాయంగా ఒప్పుకున్నాయని మంత్రి వారికి తెలిపారు. కువైట్‌కు చెందిన ఫవద్ అల్గానిమ్ కంపెనీ సియిఓతో మహ్మద్ అల్గానిమ్ తో మంత్రి సమావేశం అయ్యారు. తెలంగాణ ఇప్పటికే సోలార్ విద్యుత్పాదనలో అగ్రస్థానంలో ఉన్నదని, ఈ రంగానికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని మంత్రి వివరించారు. రాష్ట్రంలో పవర్, మెడికల్ డివైజెస్ మాన్యూఫాక్చరింగ్ రంగాల్లో ఉన్న పెట్టుబడుల అవకాశాలను వివరించారు. ఇన్వెస్ట్ మెంట్ కార్పోరేషన్ ఆఫ్ దుబాయ్



సియిఓ మహ్మద్ అల్ షయిబాని తో మంత్రి సమావేశం అయ్యారు. తెలంగాణలో టెక్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. దీంతోపాటు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పలు ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఈ సమావేశంలో చర్చించారు. హ్యూలెట్ ప్యాకర్డ్ (హెచ్ పి) సంస్థ ఉపాధ్యక్షులు అనా పిన్కుజక్ తో సమావేశం అయ్యారు. హెచ్ పి మరియు టి హబ్ ల భాగస్వామ్యానికి ఉన్న అవకాశాలను పరిశీలించాల్సి మంత్రి పిన్కుజక్ ను కోరారు. దీంతోపాటు నగరంలో హెచ్ పి కార్యాకలాపాలను విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో సర్వూలర్ అవార్డు గెలుచుకున్న టిహబ్ సంస్థ బనయన్ నేషన్ సహ వ్యవస్థాపకుడు మని వాజిపేయ్ మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కెటి రామారావు మని బృందానికి అభినందనలు తెలిపారు. టి హబ్ సంస్థకు ప్రపంచ గుర్తింపు దక్కడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు.

మొదటి పేజీ తరువాయి

కొత్త తరహాలో ఉగ్రదాడులు




భద్రత పెంచాలని రాష్ట్ర ప్రభుత్వా లకు సూచించాయి. ఉగ్రవాదులు కొత్త తరహా దాడులకు పాల్పడే అవకాశం ఉందని, మెటల్ డిటెక్టర్లకు అంద కుండా ఉండేలా ఐఈడీలు రూపొంది చినట్లు సమాచారం అందిందని తెలిపా యి. పెద్ద మైకులు, యాంప్లిఫైర్లు వంటి పరికరాల్లో ఐఈడీలను అమర్చడం ద్వారా దాడులకు దిగే అవకాశం ఉందని సూచించాయి. ఇది ఇలా ఉండగా, పాకిస్తాన్‌లో ఉగ్రవాద స్థావరాలపై అమెరికా దాడులు జరిపింది. ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుల్లో ఉన్న ఉగ్ర స్థావరాలపై డ్రోన్ సాయంతో దాడి చేసింది. ఈ దాడిలో హక్కానీ నెట్‌వర్క్‌కు చెందిన ఓ కమాండర్, ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఫెడరల్ అడ్మినిస్ట్రేటెడ్ ట్రైబల్ ఏరియాలోని ఓ ఇంటిలో ఉగ్రవాదులు తలదాచుకున్నట్టు పక్కా సమాచారం అందడంతో, డ్రోన్‌తో అమెరికా బలగాలు దాడి చేశాయి. నిర్దేశిత స్థలంపై రెండు మిస్సైళ్లను వదిలాయి.

ఇందులో భాగంగానే హక్కానీ నెట్‌వర్క్ కమాండర్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్న పాకిస్తాన్‌కు ఆర్థిక సాయాన్ని కూడా అమెరికా నిలిపివేసింది. మరో వైపు, అమెరికా డ్రోన్ దాడిని పాకిస్తాన్ ఖండించింది.

మూడో దాణా కేసులో లాలూకు ఐదేళ్ల జైలు

నుంచి అక్రమంగా రూ. 33.67 కోట్లను డ్రా చేసిన దుకు బీహార్ మాజీ ముఖ్యమంత్రి జగన్నాథ్ మిశ్రాను కూడా సీబీఐ ప్రత్యేక కోర్టు దోషిగా తేల్చింది. దీనిపై ఎగువ కోర్టులో సవాలు చేయనున్నట్లు ఆర్జేడీ ఓ ప్రకటన చేసింది. ప్రస్తుతం లాలూ రాంచిలోని బిర్సా ముండా సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. లాలూ ప్రసాద్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 1990-1997 కాలంలో ఈ దాణా కుంభకోణం చోటు చేసుకుంది. రూ. 970 కోట్లకు పైగా నిధులను ఈ కుంభకోణంలో కొల్లగొట్టారు. బుధవారం తీర్పు వెలువడిన కేసు రూ. 33.67 కోట్లకు సంబంధించినది. 1992-93లో జరిగిన ఈ స్కాంలో



దాణా కోసం రూ. 7.10 లక్షల కేటాయింపులు జరిగితే ఏకంగా రూ. 33.67 కోట్లను పక్కదోవ పట్టించారు. ఈ కేసులో లాలూ ను ప్రథమ ముద్దాయిగా సీబీఐ పేర్కొంది. ఝార్ఖండ్ రాజధాని రాంచీలో ఉన్న స్పెషల్ సీబీఐ కోర్టు జడ్జ్ ఎస్ఎస్ ప్రసాద్ ఈ తీర్పు వెలువరించారు. వీరిలో విచారణ సమయంలో 14 మంది చని పోయారు. ముగ్గురు అప్రూవర్లుగా మారిపోయారు. ఇద్దరికి శిక్ష పడగా, ఒకరు పరారీలో ఉన్నారు. విచారణ ఎదుర్కొన్న మిగిలిన 56 మందిలో ఆరుగురు రాజకీయ నేతలు, ముగ్గురు మాజీ ఐఏఎస్ అధికారులు, ఆరుగురు పశుసంవర్థక శాఖ అధికారులు, ఒక ట్రెజరీ అధికారి, 40 మంది దాణా సరఫరాదారులు ఉన్నారు.



తెలంగాణ బిడ్డలు మంచి పదవులలో ఉండాలని మా ఆశ

కరీంనగర్ -సూర్యప్రధానప్రతినిధి : తెలంగాణ బిడ్డలు మంచి మంచి పదవులలో ఉండాలని మా ఆశ అని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బోయినిపల్లి వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం కృషి భవన్‌లో ప్రతిమ ఫౌండేషన్ సౌజన్యంలో వారధి స్టడి సెంటర్‌ను ప్రారంభోత్సవం చేసిన అనంతరం ఎంపి మాట్లాడుతు విద్యార్థులు మంచిగా చదువాలని ఇందుకోసం ఆన్‌లైన్ కోచింగ్ కూడా ఇప్పించుటకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. పోటి పరిక్షలకు ప్రిపేర్ అయ్యే విధ్యార్థులకు కొరకు కృషి భవన్‌లో రీడింగ్ రూమ్, పుస్తకాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు ప్రతిమ ఫౌండేషన్ భరిస్తుందని అన్నారు. ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ సెలెక్టు అయిన జిల్లా కలెక్టర్ సర్ఫరాజు ఆహ్మద్ , చిన్న వయస్సులోనే తెలంగాణ బిడ్డ ఐఎఎస్‌కు సెలెక్టు అయిన శశాంక్ వీరందరు మీ కోసం వారంకు ఒక్క రోజు ఒక గంట సేపు పని చేస్తామని అన్నట్లు ఎంపి అన్నారు. మేము అందరం, మీ కోసం కష్ట పడుతాం మీరు మంచిగా చదవి ఉద్యోగాలు సంపాదించుకోవాలని మా కోరిక అన్నారు.జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ ఆహ్మద్ మాట్లాడుతు ఎక్కడ నుంచి వస్తున్నం కాదు, ఎక్కడకు వెళ్లాలి అనేది ముఖ్యమని అన్నారు. మన మందరం పేరెంట్సు ధనవంతులు కాలేక నేను చదువుకోలేక పోయాను అన్న భావన మనలో ఉండవద్దని అన్నారు. మంచి సినిసియర్‌గా చదువాలని మీరు మంచిగా కష్టపడి ఒక విజన్ కోసం కృషి చేయాలని అన్నారు. మీ జీవితాన్ని చాలెంజ్‌గా తీసుకొని చదువాలని సూచించారు. మంచిగా చదవి మంచి ఉద్యోగాలు సాంధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తుల ఉమ, నగర మేయర్ రవీందర్‌సింగ్, నగర పోలీసు కమిషనర్ కమలాసన్‌రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ శశాంక్, గ్రంథాలయ చైర్మేన్ రవీందర్‌రెడ్డి, ప్రతిమ ఫౌండేషన్ ఫౌండర్ హరిణి, కార్పోరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

కొమరం పులి పర్యటన ఫ్లాప్ షో

- అభిమానులు తప్ప పట్టించుకోని ప్రజలు
- ప్రభుత్వాలను విమర్శించకుండా పర్యటనలు ఎందుకని ప్రశ్న
- పర్యటనపై అనేక సందేహాలు

(ఖమ్మం-సూర్యప్రతినిధి) : జనసేన అధినేత కొమరం పులి తెలంగాణ పర్యటన ఫ్లాఫ్ షోగా మిగిలిందనే విమర్శలు ఉన్నాయి. ఎంతో అర్భాటంగా తెలంగాణలో పవర్‌స్టార్ చేపట్టిన యాత్రలో అభిమానులు తప్ప ప్రజలనుంచి అనుకున్న స్పందన రాలేదు. పైగా ఆయన పార్టీ పెట్టిన ఇంతవరకు కమిటీ ఏర్పాటు కాని భాద్యలను నియమించటం గాని జరగలేదు. ప్రతిచోట స్టేజీపై ఒక్కడే ఉండటం కూడా ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. యాత్రకు ముందు ముఖ్యమంత్రిని కలవటం పోలీసు బందోబస్తు ఏర్పాటు లాంటివి చూసి విపక్షాలు మాచ్‌ఫిక్సింగ్ రాజకీయాలు అంటున్నారు. ఆయన పర్యటనలో ప్రభుత్వ వైఫల్యాలను ఎక్కడా ఎత్తి చూపకుండా పైగా ముఖ్యమంత్రిని పొగడటం, ఆయన కష్టపడి పనిచేస్తారనికితాబు ఇవ్వటంపై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యమంత్రి పనిచేసేవాడు ప్రభుత్వాలను విమర్శించనని చెప్పటం ఏలాంటి రాజకీయాలు అనే అనుమానులు కలుగుతున్నాయనే విమర్శలు వెల్లు ఎత్తుతున్నాయి. ఆయన యాత్ర ప్రారంభించిన కొండగట్టులో మాత్రం కొంత ఎక్కువ మంది ప్రజలు కనిపించారు. తరవాత ఆయన కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో కాని ఖమ్మంలో ఏర్పాటుచేసిన సమావేశంలో



కాని పెద్దగా స్పందన కనిపించలేదు. ఆయన ఉపన్యాసం కూడా సప్పంగా సాగిందనే అభిప్రాయాలు ఉన్నాయి. కొత్తగూడెంలో బయలు దేరే ముందు కొద్ది సేపు విలేకర్లతో మాట్లాడిన పవన్‌కళ్యాణ్ కొత్తగూడెంల మైనింగ్ యూనివర్శిటి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజన సమస్యలపై ఆయన పెద్దగా స్పందించలేదు, రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించక పోవటం కార్యకర్తలను సైతం నిరాశకు గురిచేసింది. అంతకు ముందు పరీక్ష ద్వారా ఎంపిక చేసిన కార్యకర్తలకు మాత్రమే సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంటుందని నిర్వహకులు చెప్పినప్పటికి అభిమానులుసైతం హాజరైయ్యారు. తన ప్రసంగంలో సామాజిక మార్పు, కులాలు, మతాల గురించి ప్రస్తావించేరే తప్ప యువకులు నిరుద్యోగులు, రైతులు, కూలీలు , కార్మికులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను మచ్చుకైనా ప్రస్తావించలేదు. స్థానిక సమస్యల జోలికి పోలేదు. సినిమా యాక్టర్ క్రేజ్ ఉన్నప్పటికి పెద్దగా ప్రజల నుంచి స్పందన రాకపోవటం అభిమానులకు సైతం నిరాశను మిల్చిందనే చెప్పాలి. ఇక విపక్షాల విమర్శలను సైతం పెద్దగా పట్టించుకోవలేదు. ఒక్క వి. హనుమంతరావు చేసిన విమర్శపై స్పందించిన పవన్ ఆయన్ను సియం అభ్యర్ధిగా ప్రకటిస్తే తాను ఆయనతో కలిసి ఇంటింటికి వెళ్ళాతానని చెప్పారు. తన అభిమాని శ్రీజ అనే బాలిక ఆరోగ్యం సరిగా లేక ఆస్పత్రిలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న సందర్భంగా ఖమ్మం వచ్చిన పవన్‌కళ్యాణ్ తిరిగి ఆమె కొలుకుని కొత్తగూడెం వెళ్లి కలవటం సంతోషంగాఉందన్నారు. అత్తారింటికి దారేది సినిమా సందర్భంగా కొత్తగూడెంలో ఫ్లెక్సీ కడుతూ జారి కిందపడి నడం కాళ్లు పొగ్గొట్టుకున్న యువకుడు మంచపైనే ఆయన్ను కలిసేందుకు వచ్చి ఆర్ధిక సహాయం అర్జించారు. 2019 ఎన్నికల్లో తమకు గొప్పఫలితాలు వస్తాయని బావించటం లేదని ఎన్నికలకు ముందుగానే కొప్పు కింద పడేశాడిని రాజకీయ విమర్శకులు ఆయన పర్యటనపై పెదవి విరుస్తున్నారు. ముందు ముందు ఆయన తన రాజకీయ ప్రస్తానంలో లోపాలను సరిచేసుకొని ప్రజల పక్షం వహిస్తు ముందుకు పోతారో తోక పార్టీలాగా ఉంటారో చూడాలి మరి

ప్రజలకు పారదర్శకంగా ఇసుక రవాణా అందించేలా చర్యలు



సూర్యాపేట, మేజర్‌న్యూస్: జిల్లాలోని ప్రజలకు పారదర్శకంగా ఇసుక రవాణాను అందించేందుకు సాండ్ టాక్సీ ప్రత్యేక పాలసీ విధానాన్ని రూపొందించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. సురేంద్ర మోహన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మైనింగ్ మరియు రెవిన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సాండ్‌టాక్సీ విధానం ద్వారా ప్రజలు మీసేవ మరియు కాల్ సెంటర్ ద్వారా బుక్ చేసుకుంటే నేరుగా వారి ఇంటికే ఇసుకను అందించేల ప్రత్యేక సాఫ్ట్ వేర్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈవిధానం వలన రెవిన్యూ అధికారులచే ప్రత్యేకంగా గుర్తించబడిన టాక్టర్లకు జిపిఎస్ సిస్టమ్ ద్వారా మానిటరింగ్ జరుగుతుందని అన్నారు. సాండ్ టాక్సీ విధానికి సంబందించిన ప్రణాళికలు సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇసుక లభ్యత తక్కువగా ఉన్నందున వాటిని ప్రభుత్వ పథకాలకు ఉపయోగించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వాన్ని మోసం చేసి ఇసుకు అక్రమ రవాణాకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో పెద్ద ఎత్తున ప్రభుత్వ పథకాలు నిర్మాణం చేపట్టనున్నా సందర్భంగా ఇసుక కొరత లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. గ్రామాలలో సిసిరోడ్ల నిర్మాణాలకు 60కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఈసందర్బంగా కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో సంయుక్త కలెక్టర్ సంజీవరెడ్డి, డిఆర్ఓ పి. యాదిరెడ్డి, మైనింగ్ ఏడి వెంకటేశ్వర్లు, ఆర్‌డిఓ మోహన్‌రావు, ఏఓ ప్రద్యుమ్న, తహాశీల్దార్లు మరియు మైనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాపం పసివాడు పవన్‌పై రేణుక సెటైర్లు



- ఇంత కన్నా పెద్దపెద్ద యాక్టర్లు వచ్చారు
- 2019లో కాంగ్రెస్‌దే విజయం
- నేను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాను
- అసెంబ్లీకా, పార్లమెంట్‌కా అనేది హైకమాండ్ నిర్ణయం
- ఖమ్మం పార్లమెంట్‌కు కొత్తవారు వస్తే దగ్గర ఉండి గెలిపిస్తా : రేణుకాచౌదరి

ఖమం, సూర్యప్రతినిధి : పవన్‌కళ్యాణ్ పర్యటనపై కాంగ్రెస్‌నేత రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. బుధవారం ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాపం పసివాడు రాజకీయాల గురించి తెలుసుకోవాలి. ఇంతకన్నా పెద్దపెద్ద యాక్టర్లు రాజకీయాల్లో వచ్చారు. అయినా ఏమైంది. అన్నారు. ఇటీవల ఆయన తీసిన అజ్ఞాతవాసి సినిమా ఫెయిల్ అవ్వడంతో తెలంగాణ యాత్ర చేపట్టాడని ఆయన యాత్రకు ఒక దిశానిర్దేశం లేదని దెప్పొడిచారు. ప్రభుత్వపై యుద్ధం చేయకుండా ఎవరి మీద చేస్తాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో విజయం సాధించటం ఖాయమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ సీట్లు గెలుస్తామని తెలిపారు. వర్గ రాజకీయాలు గ్రూపు తగదాలను గురించి విలేకర్లు ప్రస్తావించగా అవి సహజమని ఎన్నికల నాటికి అందరం ఒక్కటై కాంగ్రెస్‌ను గెలిపించటమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కానని అసెంబ్లీకా, పార్లమెంట్‌కు పోటీ చేయాలనే విషయం హైకమాండ్ నిర్ణయిస్తుందన్నారు.

ఖమ్మం పార్లమెంట్‌కు కొత్తవారు అభ్యర్థిగా వచ్చిన దగ్గరండి గెలిపిస్తానని అన్నారు. టిఆర్‌యస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదని ప్రజలు కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవాలనే ఆలోచనతో ఉన్నారని అన్నారు. ఖమ్మంలో రైతులకు బేడిలువేసిన సర్కార్‌ను ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికలు డిసెంబర్‌లోనే జరిగే ఆవకాశం ఉందని అందు వల్ల కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు సిద్దంగాఉండాలని పిలుపు నిచ్చారు. విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మానుకొండ రాధాకిషోర్, రాయల నాగేశ్వర రావు, కాంగ్రెస్ కార్పొరేటర్లు వడ్డెబోయిన నర్సింహరావు, బాలగంగాదరతిలక్, దీపక్ చౌదరి పాల్గొన్నారు.

29న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సదస్సు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః 2 లక్షల 20 వేల మంది కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29 న హైదరాబాద్‌లో వేలాది మందిలో భారీ సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తెలిపారు. ఔట్ సోర్సింగ్ విధానం మార్చి కాంట్రాక్టు విధానంగా మార్చాలని కోరారు. అలాగే కాం ట్రాక్టు-ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి న్యాయ పరమైన వివాదాలు వస్తున్నందున అసెంబ్లీలో చట్టం చేయాలని కోరారు. ఔట్ సోర్సింగ్ విధానంతో పార్టీ కాంట్రాక్టర్లు, ఏజెన్సీలు ఉద్యుల జీతాలు సకాలం లో చెల్లించడం లేదు. పైగా జీతలలో కోత చేసి తగ్గించి కార్మికులకు అన్యాయం చేయుచున్నారు. ఔట్ సోరింగ్ ఏజెన్సీల దుర్మార్గాలు ఎక్కువయ్యాయి. డబ్బులు తీసుకోని పోస్టింగ్స్ ఇస్తున్నారు. పైగా వచ్చిన జితాలలో విపరీతంగా హద్దు అదువు లేకుండా కట్ చేస్తున్నారు. కార్మికుల పొట్టలు కొట్టి కోట్ల రూలు సంపా దిస్తున్నారు. ఔట్ సోర్సింగ్ విధానం వాళ్ళ చాలా ఆన్యాయం జరుగుతుంది. దీనిని అరికట్టడానికి వీరికి, వీరి కుటుంబాలను వీడి పాలు కాకుండా కాం ట్రాక్టు ఉద్యోగులుగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో , జిల్లపల్లీ అంజి, ఎస్. రామ లింగం, బుపేష్ సాగర్, మండవ శ్రీనివాస్ గౌడ్, భార్గవ్, తిరుమల గిరి అశోక్, మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామపంచాయితీల ప్రక్రియ వేగవంతం చేయాలి

: జిల్లా కలెక్టర్ కె. సురేంద్రమోహన్

సూర్యాపేటప్రతినిధి, మేజర్‌న్యూస్: జిల్లాలో నూతనంగా ఏర్పాటు కానున్న గ్రామపంచాయితీల ప్రక్రియను వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ కె. సురేంద్రమోహన్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తహశీల్దార్, యంపిడివోలతో ఏర్పాటు చేసిన సమీక్షాసమావేశంలో మాట్లాడుతూ 1.50కి.మీటర్ల దూరం కలిగి ఉండి, 5వందల జనాభా కలిగివున్న తండాలను గుర్తించాలన్నారు. ప్రతికూల భౌగోళిక పరిస్థితి దృష్ట్య కొండలు, వాగులు కలిగివుండి 1.50కి.మీటర్లకు తక్కువగా ఉండి 3వందల జనాభా కలిగివున్న తండాలను కూడాప్రత్యేక క్యాటగిరిగా గుర్తించి ప్రతిపాదనలు సిద్దం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 163నూతన గ్రామపంచాయితీల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందాయని తెలిపారు. ప్రభుత్వం అందించిన నమూనా ప్రతాలలో తహశీల్దార్, యంపిడివోలు జాగ్రత్తగా పరిశీలించి పంచాయితీరాజ్ అధికారులకు అందించాలని తెలిపారు. అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టనున్నందున ఎటువంటి తప్పిదాలు లేకుండా



జాగ్రత్తగా పరిశీలించి ప్రతిపాదనలు సిద్దంచేయాలని పేర్కొన్నారు. పంచాయితీలకు సంబందించిన 2017-18 కార్యాచరణ ప్రణాళిక సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్ధీత గడువులోగా భూప్రక్షాళన పూర్తిచేయాలని రెవెనూయ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మార్చి 11 నాటికి పట్టాదారు పాసుపుకాలను అందజేసేందుకు సిద్దంగా వుండాలని సూచించారు. పరిశీలించిన నమూనా ప్రతాలలో తాహాశీల్దార్, సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి సంతకాలు కలిగివుండాలని స్పష్టం చేశారు. తహాశీల్దార్లు క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ఆన్‌లైన్‌లో పొందపచాలని తెలిపారు. వివాదంలోవున్న భూముల వివరాలను పాసుపుస్తకంలో రిమార్కులు తప్పక వ్రాయాలని తెలిపారు. మార్చి 11 నుండి తహాశీల్దార్లు సబ్-రిజిష్టరుగా విధులు నిర్వహించాల్సిన వస్తుందని అన్నారు. రెవెన్యూ కార్యాలయాలకు త్వరలో ఫర్నీచరును పంపిణీ చేయడం జరుగుతుందని, అందుకు గాను ఇంకా ఏమైనా నిధులు అవసరం వున్నట్లైతే అట్టి వివరాలను అందిస్తే నిధులు మంజూరు చేస్తామన్నారు. సాదాబైనామాలో తిరస్కరించిన దరఖాస్తులను పునర్ పరిశీలించి వచ్చే వారం రోజులలో గ్రామాల వారిగా వివరాలను అందించాలని తహాశీల్దార్లను ఆదేశించారు. ఈసమావేశంలో సంయుక్త కలెక్టర్ డి. సంజీవరెడ్డి, ఆర్‌డివోలు మోహన్‌రావు, భిక్షానాయక్, డిపివో రామోహన్‌రావు, సర్వేయర్ శ్రీనివాసులు, తహాశీల్దార్లు, యంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

జగన్ మాటలను వక్రీకరిస్తున్నారు

వైసీపీ నేత జోగి రమేష్



విజయవాడ, మేజర్‌న్యూస్ : ప్రత్యేక హోదాపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కొందరు వక్రీకరిస్తున్నారని వైసీపీ నేత జోగి రమేష్ అన్నారు. హోదా కోసం గతంలో తాము ఎన్నో పోరాటాలు చేశామని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. జోగి రమేష్ బుధవారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక హోదా సాధనే వైఎస్ జగన్ లక్ష్యం. సీపీఐ రామకృష్ణ కమ్యునిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా నేతగా కాకుండా చంద్రబాబు పార్టీ ఆఫ్ ఇండి యా నేతగా మాట్లాడుతున్నారు. "రామకృష్ణ దిగజారి మాట్లాడటం దారుణం. చంద్రబాబు తానా అంటే ఈయన తందానా అనడం సిగ్గుచేటు. చంద్రబాబుకు రామకృష్ణ తొత్తుగా మారారు. వైఎస్ జగన్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను రామకృష్ణ వెనక్కి తీసుకోవాలి. లేకుంటే ఆయన చంద్రబాబుకు అమ్ముడు పోయారని అనుకుంటారు. ఇక మంత్రులు అచ్చెన్నాయుడు, కామినేని శ్రీనివాస్,ఆదినారాయణరెడ్డిలు సిగ్గుశరం లేకుండా ఏదేదో మాట్లాడుతున్నారు. అచ్చెన్నాయుడు అంబోతులా బలిసి మాట్లాడితే, కామినేని సెన్స్ లేకుండా మాట్లాడుతున్నారు. ఇక ఆదినారాయణ రెడ్డి మతి తప్పినట్లు వ్యవహరి స్తున్నారు." అని ఘాటుగా విమర్శించారు.

నీళ్లు లేవు... 24 గంటల కరెంటు ఎందుకు?


కరీంనగర్ -సూర్యప్రధానప్రతినిధి : బావుల్లో, బోర్లలలో నీళ్లు లేవు.. 24 గంటల కరెంటు ఎందుకని శాసనసభ ఉపపక్షనేత తాటిపత్రి జీవన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌పై మండిపడ్డారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను అప్పుల ఊబిలోకి నెట్టెశారని విమర్శించారు. బావుల్లో, బోర్ల లో నీళ్లు లేకుండా 24 గంటల కరెంటు ఎందుకని ప్రశ్నించారు. ఎస్సి, ఎస్టి నిదులను పక్కదారి పట్టించారని ఆరోపించారు. అందరు మినరల్‌వాటర్ త్రాగుతుంటే మిషన్‌భగీరథ నీళ్లు దేనికని అన్నారు. మిషన్ భగీరథ నీటిని రాష్ట్రముఖ్యమంత్రి కుటుంబ సభ్యుడు వాడుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల మధ్య విబేధాలు సృష్టించడానికే ఉమ్మడి జిల్లాలోని జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల రైతుల మధ్య విబేధాలను సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఎల్ఎండికి 14 టిఎంసిల నీటిని తరలించడంతో ఈ ప్రాంత రైతులు ఖరీఫ్, రబీసీజన్‌లో నష్టపోతారని ఆవేధన వ్యక్తం చేశారు. చివరు ఆయకట్టు వరకు రైతులకు నీరందించే భాధ్యత రాష్ట్ర ప్రభుత్వందేనన్నారు. రాష్ట్ర మంత్రి ఈటెల రాజేందర్ గవర్నర్‌తో పొగిడించుకుంటే మాకేం అభ్యంతరం లేదని అన్నారు. కాని మారైతన్నలకు నీళ్లు ఇస్తే చాలని తెలిపారు.



రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే జగిత్యాల రైతులపై నెపం వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాకతీయ కాలువలలోని నీటిని కరెంటు మోటర్లద్వారా గత 30 సంవత్సరాల నుండే అన్నదాతలు వాడుతున్నారని రాష్ట్రమంత్రి ఈటెలకు తెలియదని ప్రశ్నించారు.

జగిత్యాల రైతుల వల్లే పైన ఆయకట్టు రైతులకు నీరు అందడం లేదు అనడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పుపుచ్చుకోవడం అన్నారు. అన్నదాతలను విస్మరించిన ఏ ప్రభుత్వానికి కూడా పుట్ట గతులు ఉండవని ఈ సందర్భంగా హితవు పలికారు.

కార్మికులందరికీ ఇపిఎఫ్, ఇఎస్‌ఐ సౌకర్యం కల్పించాలి : డిసిఎస్



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : రాష్ట్రంలో మార్చి నెలాఖరులోగా సంఘటితరంగంలోని కార్మికులందరికీ ఇపిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలను కల్పించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ కార్మికశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ, ఫ్యాక్టరీల విభాగాలపై అధికారులతో ఆయన సమీక్షించారు. రాష్ట్రంలో అసంఘటిత రంగంలో 2కోట్ల 46లక్షల మందికి చంద్రన్న బీమా పథకం కింద బీమా సౌకర్యాన్ని కల్పించడం జరిగిం దని కార్మికశాఖ అధికారులు తెలిపారు.అలాగే సంఘటిత రంగంలో సుమారు 30లక్షల మంది కార్మికులు పనిచేస్తుండగా వారిలో సుమారు 25లక్షల మంది కి ఇప్పటికే ఇపిఎఫ్ సౌకర్యం ఉండగా మరో 13లక్షల మందికి ఇఎస్ఐ సౌక ర్యం ఉందని వివరించారు.దానిపై సిఎస్ స్పందించి ఇంకా మిగిలి ఉన్న కార్మికు లందరికీ వచ్చే మార్చినెలాఖరులోగా ఇపిఎఫ్,ఇఎస్ఐ సౌకర్యాలను కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అంతేగాక కార్మికకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను రిజిష్టర్ చేయాలని, ఆ శాఖ అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటించి ఆయా కార్యక్రమాలు, పథకాలు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. ఐటిఐలను స్థానిక పరిశ్రమలతో అనుసంధానించడం ద్వారా ఆయా ఐటిఐలలో శిక్షణ పొందిన విద్యార్థులకు తగిన ఉపాధి అవకాశాలు లభించే విధంగా చర్యలు తీసుకోవాలని సిఎస్ దినేష్ కుమార్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఐటిఐ పూర్తిచేసి బయటికి వచ్చిన ప్రతి విద్యార్ధి ఆధార్ నంబరును ట్రాక్ చేయడం ద్వారా వారికి భవిష్యత్తులో అవసరమైన తదుపరి శిక్షణ ఇచ్చి ఉపాధి లభించే వరకూ వారికి తగిన తోడ్పాటును అందించే విధంగా కషి చేయాలని అన్నారు. మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఐటిఐలు మెరు గైన రీతిలో పనిచేస్తున్నాయని అధికారులను అక్కడకు పంపి వాటి పనితీరును పరిశీలింపచేసి ఇక్కడ కూడా ఆదే రీతిలో పనిచేసేలా కషి చేయాలని చెప్పారు. అదేవిధంగా ఐటిఐలలో ప్రస్తుత పరిస్థితులు,అవసరాలకు అనుగుణంగా ఐటి ఐలలో తగిన శిక్షణా కోర్సులు ప్రవేశపెట్టి మెరుగైన శిక్షణ ఇవ్వాలని సిఎస్ ఆదేశించారు. అంతేగాక ఐటిఐల నిర్వహణను పర్యవేక్షించేలా ప్రత్యేకంగా ఒక అధికారికి బాధ్యతలు అప్పగించాలని సిఎస్ స్పష్టం చేశారు.ప్రస్తుతం ఉన్న ఐటిఐలలో మెరుగైన కనీస మౌళిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకో వాలని అన్నారు. అనంతరం పరిశ్రమలపై సమీక్షిస్తూ వివిధ పరిశ్రమల్లో ప్రమా దాల నివారణకు అవసరమైన ముందస్తు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిశ్రమలు,బాయిలర్ల తనిఖీకి సంబంధించి థర్డ్ పార్టీ ఇన్స్పెక్షన్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇన్సూరెన్సు మెడికల్ సర్వీసెస్ కింద ఇప్పటి వరకూ 14 లక్షల మంది రిజిష్టర్ అయ్యారని అధికారులు వివరించగా సిఎస్ స్పందించి ఈవిభాగం ద్వారా ప్రజలకు ఏవిధంగా సేవలు అందుతున్నాయో తెల్సుకు నేందుకు దీనికింద రిజిష్టర్ చేసుకున్న వారి మొబైల్ నంబర్లను 1100 కాల్ సెంటర్ కు అందించి ఎప్పటికప్పుడు వారి స్పందనను తెల్సుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సిఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో పరిశ్రమలు, కార్మిక, ఉపాధి కల్పనశాఖ ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్‌ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధి శిక్షణ పొందిన వారికి జాబ్ మేళాల నిర్వ హణ ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు.ఐటిఐలో కనీసమౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతోపాటు, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా తగిన నూతన కోర్సులు (ట్రేడ్లను) ప్రవేశపెట్టేందుకు కృషి చేస్తున్నట్టు వివరించారు. కార్మిక శాఖ కమీషనర్ వరప్రసాద్ తొలుత ఆ శాఖ కార్యక్రమాలు, పథకాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తూ క్మారిక శాఖకు సంబంధిం చిన కార్యకలాపాలు అన్నిటినీ ఆన్లైన్ చేయడం జరిగిందని తెలిపారు. కార్మికుల సామాజిక భద్రత పథకాలన్నిటినీ వెల్ఫేర్ బోర్డులు ద్వారా అమలు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. గత రెండేళ్లలో 5లక్షల 11వేల సంస్థలను (ఎస్టాబ్లిష్మెంట్లను) రిజిష్టర్ చేయడం ద్వారా 11కోట్ల రూ.లను రిజిస్ట్రేషన్ ఫీజుగా వసూలు చేశామన్నారు. అదే విధంగా 23కోట్ల రూ.లను లేబర్ వెల్ఫేర్ ఫండ్గ కింద వసూలు చేయడం జరిగిందని చెప్పారు. ఇప్పటి వరకూ 19వేల షాపులు మరియు ఎస్టాబ్లిష్మెంట్లను తనిఖీచేయగా వాటిలో 12వేల242 నిబంధనలను అతిక్రమించినట్టు గుర్తించగా వాటిలో 11వేల944 షాపులు, ఎస్టాబ్లిష్మంట్లకు 30 రోజుల్లోగా సమాధానం ఇవ్వాల్సిందిగా నోటీసులు జారీ చేయడం జరిగింది. బిల్డింగ్ సెస్ కింద 2007 నుండి ఇప్పటి వరకూ 1500 కోట్ల రూ.లను వసూ లు చేయగా ఈఏడాది నుండి ఏటా కనీసం 500కోట్ల రూ.లు వసూలు చేయా లని లక్ష్యం గా పెట్టుకున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో 79ప్రభుత్వ,414 ప్రవేట్ ఐటిఐలున్నాయని ప్రభుత్వ ఐటిఐల్లో 23వేల మంది, ప్రవేట్ ఐటిఐల్లో లక్షా 8వేల మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని ఇప్పటికే ప్రభుత్వ ఐటిఐల్లో బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టామని ప్రవేట్ ఐటిఐల్లో త్వరల్లో అమలులోకి తేనున్నట్టు తెలి పారు. ఈ సమావేశంలో ఫ్యాక్టరీల విభాగం డైరెక్టర్ బాలకష్ణ, బాయిలర్స్ డైరెక్టర్ ఉమా మహేశ్వరరావు, ఇన్సూరెన్సు మెడికల్ సర్వీసెస్(ఐఎంఎస్)కు చెందిన విజయకుమార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

28న రాష్ట్ర వేడుకగా సూర్య ఆరాధన కార్యక్రమం

విజయవాడ, సూర్య బ్యూరో : 28న ఆదివారం సూర్య ఆరాధన కార్యక్రమాన్ని రాష్ట్ర వేడుకగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ వెల్లడించారు. బుధవారం ఆయన కార్యాల యంలో ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర ఉన్నతాధి కారులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల ప్రాణికోటికి ఆరాధ్యుడు, ప్రత్యక్ష భగవానుడైన సూర్య భగవానుని ఆరాధించడం ద్వారా సకల ప్రయోజనాలను పొందవచ్చని శాస్త్రాల నుసారం ప్రజల్లో సూర్య ఆరాధనపై పూర్తి అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వేడుకగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కావున సూర్య ఆరాధన కార్యక్రమాన్ని ఈనెల 28న రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ఘనంగా నిర్వహించేందుకు తగినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 28న ఆదివారం ఉదయం 7 గంటలకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర స్థాయిలో ఈ సూర్యారాధన వేడుకను నిర్వ హించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారని చెప్పారు.

ఈ సమావేశంలో క్రీడలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎల్.వి సుబ్రహ్మణ్యం, విద్యాశాఖ కార్యదర్శి బి.ఉదయలక్ష్మి, దేవాదాయశాఖ కమీషనర్ వైవి.అనురాధ, పాఠశాల విద్యాశాఖ కమీషనర్ బి.సంధ్యారాణి, కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ సుజాత శర్మ, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




విద్యుత్ నిల్వకు ఏపీనే వేదిక

- పైలెట్ ప్రాజెక్టుకు సుజ్లాన్ గ్రూప్ ఆసక్తి
- ఏపిలో డేటా సెంటర్ ఏర్పాటుకు సిద్ధం
- విద్యుత్ నిల్వ విషయంలో భారీ పరిశోధనలు చేస్తున్నా
- విద్యుత్ రంగాలలో తమ భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై దృష్టి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : పునరుత్పాదక విద్యుత్ నిల్వకు సంబంధించి పైలెట్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టేందుకు సుజ్లాన్ గ్రూప్ ఆసక్తి కనబరుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో పవన, సౌర విద్యుత్ రంగాల్లో కార్య కలాపాలు కొనసాగిస్తున్న ఈ సంస్థ పవన, సౌర, గ్యాస్ ఆధారిత విద్యుత్ రంగాలలో తమ భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై దృష్టి పెట్టింది. పునరుత్పాదక విద్యుత్ నిల్వ విషయంలో భారీ పరిశోధనలు చేస్తున్నామని సుజ్లాన్ గ్రూప్ సీఎండీ తుల్సి తంతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తమ సంస్థకు గ్యాస్ కేటాయింపులు అంశాన్ని పరిష్కరిం చదని ముఖ్యమంత్రితో తంతి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రితో సమావేశమైన 'మంత్ర డాటా సెంటర్స్' బోర్డ్ మెంబర్ మోహన్ చైనాని అన్నారు. ఇందుకు అవసరమైన భూమి, విద్యుత్, ఫైబర్ వసతులు కల్పించాలని మోహన్ కోరాగా, కావాల్సిన సౌకర్యాలు కల్పనతోపాటు అన్ని అనుమతులు 21 రోజుల్లో ఇప్పిస్తామని ముఖ్య మంత్రి హామీ ఇచ్చారు. గూగుల్, యాక్సెంచర్ డేటా సెంటర్లు కూడా ఏపీలో నెలకొల్పేలా సహకరిస్తామని మోహన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. భారతదేశంలో దీర్ఘకాలంగా కార్యకలాపాలు సాగిస్తున్న గ్లోబల్ ఫార్మా కంపెనీ 'రోష్' మరింతగా విస్తరించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి తో 'రోష్' ప్రతినిధి క్రిస్టోఫ్ ఫ్రాంజ్ తెలిపారు. ప్రస్తుతం తాము అత్యున్నత ఎలక్ట్రానిక్ మెడికల్ హెల్త్ రికార్డుల తయారీపై అధ్యయనం చేస్తున్న విషయాన్ని ఫ్రాంజ్ వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో నాలుగునెలల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇలాంటి ఉత్తమ ప్రయత్నం మొదలుపెట్టామని, మీరు కూడా కలిసి వస్తే సంయుక్తంగా చేపడదామని ఫ్రాంజ్‌ను ముఖ్యమంత్రి ఆహ్వా నించారు. 'రోష్' సంస్థ ఏపీని తమ వైద్య పరికరాల తయారీ కేంద్రంగా చేసు కుంటే బావుంటుందని సూచించారు.

ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ పన్ను విధానం అవలంభిస్తు న్నాయని, దేశీయంగా వైద్య పరికరాల తయారీ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నా మని ముఖ్యమంత్రి వివరించారు. 'రాష్ట్రంలో రెండో తరం విద్యుత్ రంగ సంస్కరణలు అమలుతో విద్యుత్ వినియోగం పెరిగినా ఛార్జీలు పెరగనివ్వలేదు. నాణ్యమైన, స్వచ్ఛమైన విద్యుత్ కోసం సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిని పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. ఇందుకోసం అత్యుత్తమ విధాన నిర్ణయాలు తీసుకుం టున్నాం.' అని తనను కలిసిన ఏబీబీ అధ్యక్షుడు చున్యుంగ్‌తో ముఖ్యమంత్రి అన్నారు. సౌర, పవన, హైబ్రీడ్ విద్యుత్ రంగాలలో ఏపీ అనుసరిస్తున్న నూతన విధానాలను, అమరావతిలో కాలుష్య రహిత విద్యుత్ వాహనాలకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. ఏపీలో నెలకొల్పాలని ఏబీబీ తయారీ కేంద్రాన్ని నెలకొల్పాలని చున్యుంగ్‌ను ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్రప్రదేశ్ విధానాలను అధ్యయనం చేసి, తయారీ కేంద్ర ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటామని



చున్యుంగ్‌గు బదులిచ్చారు. న్యూయార్క్‌లోని యూఎన్ జనరల్ అసెంబ్లీ సమావే శాల్లో నిర్వహించే 'వరల్డ్ లీడర్స్ ప్యానెల్స్'లో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రిని 'బ్లూమ్‌బెర్గ్' సంస్థ సీఈవో జస్టిన్ స్మిత్ ఆహ్వానించారు. ముఖ్యమంత్రిని జస్టిన్ స్మిత్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్య మంత్రి బృందంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, ఐటీ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి జి. సాయిప్రసాద్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సీఈఓ జాస్తి కృష్ణకిశోర్, పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్యరాజ్, వ్యవసాయ సలహాదారు టి. విజయకుమార్ ఉన్నారు.

విశ్వశాంతి కోసం బౌద్ధ సాంస్కృతిక ఉత్సవాలు

- ఆన్‌లైన్‌లో అత్యధిక మంది ప్రార్థనలో పాల్గొని ప్రపంచ రికార్డు
- ఏపీ పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిల ప్రియ


(అమరావతి సూర్య ప్రతినిధి) : అమరావతి విజయవాడ : బౌద్ధ ధర్మానికి పుట్టినిల్లు అయిన అమరావతి కేంద్రంగా అఖండ నామ స్మరణతో ప్రపంచ రికార్డు సష్టించేందుకు పర్యాటక శాఖ సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా, విశ్వశాంతి కోసం అమరావతి బౌద్ధ సాంస్కృతి ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహి స్తున్నామని ఏపీ పర్యాటకశాఖ మంత్రి భూమా అఖిలప్రియ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ ప్రప్రథమంగా వెయ్యి మంది బౌద్ధ భిక్షువులతో ఇంతటి మహత్కార్యాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, ఇది ప్రపంచ రికార్డు కాబోతోందన్నారు. వెలగపూడి అమరావతి సచివాలయంలో పర్యాటక శాఖ మంత్రి అఖిల ప్రియ, కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఏపీటీడీసీ ఎండి హిమాన్షు శుక్లాతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు విజయవాడలో అమరావతి బౌద్ధ సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. హీనయాన బౌద్ధ ధర్మం పుట్టిన నవ్యాంధ్ర సాంస్కృతిక రాజధాని అని చాటి చెప్పడమే ఈ ఉత్సవాల లక్ష్యమని మంత్రి అఖిల ప్రియ వివరించారు. ఈ ఉత్సవాలకు దేశ విదేశాల నుంచి భారీగా బౌద్ధ భిక్షువులు, ప్రముఖులు తరలివస్తారని చెప్పారు. వీరంతా అమరావతి బౌద్ధస్తూపంతో పాటు నాగార్జునకొండ, తొట్లకొండ, అనువు, వంటి బౌద్ధారామాలన్నీ సందర్శిం చడంతో విదేశీ టూరిజానికి ఇది ఎంతో ఉపకరిస్తుందని అఖిల ప్రియ వివరిం చారు. ఫిబ్రవరి 3న ఈ ఉత్సవాలు ప్రారంభం అవుతాయని, ఇందులో బౌద్ధ గురువుల సందేశాలు, సాంస్క తిక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ఫిబ్రవరి 4న విశ్వశాంతి కోసం బౌద్ధభిక్షువులు ప్రార్ధనలు చేస్తారని, ఇందులో వెయ్యిమంది బౌద్ధులు పాల్గొంటున్నారని తెలిపారు. కొలంబో నుంచి తొలి బౌద్ధ సన్యాసిని భిక్కున్ని కుసుమ కూడా వస్తున్నారని టిబెట్‌తో పాటు మలేషియా, సింగపూర్, శ్రీలంక, అమెరికా తరదితర దేశాల నుంచి బౌద్ధ గురువు లు వస్తున్నారని, వీరితో కలిసి ఆన్‌లైన్‌లో వేలమంది దేశ, విదేశీ యులు ఛాంటింగ్‌లో పాల్గొంటారని వివరించారు. ఇంత పెద్దఎత్తున బౌద్ధ భిక్షువుల సమ్మేళనం, ప్రార్ధనలు జరగడం ప్రపంచ రికార్డు అని మంత్రి అఖిల ప్రియ తెలిపారు. ఈ బౌద్ధ భిక్షువుల ప్రార్ధనల్లో ప్రజలంతా పాల్గొనవచ్చని, నవ్యాంధ్ర లో ఇంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న బౌద్ధ ఉత్సవాలకు ప్రజలందరి సహకారం కావాలని కోరారు. టూరిజం శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ అమరావతి బౌద్ధ ఉత్సవాల ద్వారా విదేశీ పర్యాట కుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక దే టూరిస్ట్ వల్ల తలసరి 830 రూపాయలు ఆదాయం వస్తే, ఓవర్ నైట్ 3,300 ఆదాయం పెరుగుతుందన్నారు. అదే విదేశీ టూరిస్టుల వల్ల లక్షన్నర వరకు విదేశీ మారకం మనకు లభిస్తుందని మీనా వివరించారు. విజయవాడలో నిర్వహించే బౌద్ధ ఉత్సవాలకు బెంగళూరు, బుద్ధ గయ, ధర్మ శాల, హుబ్లీ తదితర ప్రాంతాల నుంచి తరలి వచ్చే బౌద్ధ భిక్షువుల కోసం వంద బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీటీడీసీ ఎం.డి. హిమాన్షు శుక్లా పేర్కొన్నారు.



బౌద్ధ ఉత్సవాలకు విదేశీ ప్రముఖులు, కళాకారుల రాక...

ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు జరిగే అమరావతి బౌద్ధ ఉత్సవాలకు దేశవిదేశీ ప్రముఖులు విచ్చేయనున్నారని పర్యాటక మంత్రి అఖిలప్రియ తెలిపారు. శ్రీలంక నుంచి తొలి బౌద్ధ సన్యాసిని భిక్కుని కుసుమతో పాటు కనక సభ ఆర్ట్ సెంటర్ డైరెక్టర్ సిరి రామ, అమెరికా నుంచి బౌద్ధాచార్యులు ప్రజ్వల రత్న వజ్రాచార్య, ముంబై నుంచి మ్యూజిక్ కంపోజర్ రాజేష్ దబ్రీ తదితరులు వస్తున్నారని తెలిపారు. వీరితోపాటు ఉత్సవాల్లో డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్, బుద్ధ గయ ఆలిండియా భిక్కు సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఇ. శివనాగిరెడ్డి, ఆనంద్ బంటి, మేధాంకర థిరో, ప్రొఫెసర్ దమ్మా జ్యోతి, బౌద్ధ గురువు విరాంత, డాక్టర్ మిలింద్ జివానే, డాక్టర్ సుమేద్ థిరో తదితరులు ప్రసంగిస్తారని మంత్రి భూమా అఖిల ప్రియ తెలిపారు.

భవిష్యత్తు అంతా జ్ఞానానిదే : సీఎం



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : ఇంటరాక్టివ్ లంచాన్ ప్రోగ్రాంలో టెక్నాలజీ ఫర్ ఇన్నోవేషన్స్ అంశంపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. నవ్యా విష్కరణలు మన జీవన విధానాన్నే మార్చివేస్తున్నాయన్నారు. ప్రస్తుతం మనం నాలుగో పారిశ్రామిక విప్లవ కాలంలో ఉన్నామన్నారు. మనం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (వ్యాపార అనుకూల వాతావరణం) గురించి మాట్లాడు తున్నా మన్నారు. కానీ మనం మరో అడుగు ముందుకు వేయాలని అంటున్నా నన్నారు. ఇప్పుడు కల్పించాల్సింది సంతప్తిగా జీవించే అనుకూల వాతావరణం (ఈజ్ ఆఫ్ లివింగ్ విత్ హ్యాపీనెస్) అన్ని విభాగాల్లో కష్టాలను ఎదుర్కొంటు న్నామన్నారు. వీటిని తొలగించి ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. భవిష్యత్తు అంతా జ్ఞానానిదే. మనకు పూర్వీకులు ఇచ్చిన భౌతిక సంపదను వారసత్వంగా భావించకూడదన్నారు. జ్ఞాన సంపదతో రాత్రికి రాత్రే అద్భుతాలు చేయవచ్చు అన్నారు. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు కొత్త రాష్ట్రం అన్నారు. అభివృద్ధిలో మాకు స్పష్టమైన లక్ష్యాలున్నాయన్నారు. 2022కు దేశంలోని మూడు అత్యుత్తమ రాష్ట్రాల్లో ఒకటి చేస్తాం. 2029 దేశంలోనే నెంబర్ వన్ కావటం మా లక్ష్యం. 2050 ప్రపంచ పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామన్నారు. ప్రాధాన్యతా రంగాలను ఏడు మిషన్లుగా విభజించి ఒక దార్శనికపత్రం రూపొందించుకున్నామన్నారు. ఐదు గ్రిడ్లు, ఐదు క్యాంపెయిన్లుగా తీసుకుని ప్రగతికి దిశను నిర్దేశించుకున్నా మన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్‌ను, ఇ-ప్రగతి, ఏపీ ఫైబర్ గ్రిడ్లపై ముఖ్య మంత్రి ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రతి ఇంటినీ ఫైబర్ గ్రిడతో అనుసంధానం చేశామన్నారు. ప్రస్తుతం మేం ప్రపంచంలోనే అతిపెద్ద విడియో కానారేన్స్ నెట్ వర్క్ ఉన్న రాష్ట్రంగా అవతరించామన్నారు. కేవలం రెండు డాలర్ల ఖర్చుతో వారిపై టిలిఫోను, టెలివిజన్, వైఫై సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఆర్టీజీ గురించి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించి సమా చారం సేకరించి సంక్షేమ పథకాల ఫలాలు పారదర్శకంగా ప్రతిఒక్కరికీ చేరేలా కషి చేస్తున్నామన్నారు. భూదార్ ద్వారా భూమికి సంబంధించి సమాచారం మొత్తం కేంద్రీకరించా మన్నారు. సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. ఇ-ఆఫీసు, ఇ - క్యాబినెట్, క్లౌడ్, బయోమెట్రిక్, గాలి స్వచ్ఛత ను కొలచే టెక్నాలజీ తెచ్చా మన్నారు. వీధి దీపాలు సెన్సర్ల ద్వారా నిర్వహి స్తున్నా మన్నారు. ఇన్వి జబుల్ గవర్నమెంట్, విజిబుల్ గవర్నెన్స్ మా విధాన మన్నారు. ప్యానెల్ డిస్కషన్‌లో మీ ఫోకస్ ఏమిటి? అన్న ఓ ప్రతినిధి ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానంగా ప్రభుత్వానికి ప్రజల నుంచి సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రతి వినతీ పరిష్కారం అయ్యి తీరాలన్నది మా విధాన మన్నారు. మాది పసిపాపలా సాకాల్సిన నూతన రాష్ట్రం. సైబరాబాద్ నిర్మించిన అనుభవం నాకుంది. కానీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న సవాళ్లలు, ఉన్న అవకా శాలు విభిన్న స్వభావాలున్నటువంటివి. ఇప్పుడు మేము రాజధాని అమరావతిని కూడా నిర్మించుకోవాల్సి ఉందన్నారు. సి.ఐ.ఐతో సుదీర్ఘమైన అనుబంధం ఉందన్నారు. ఏపీలో ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని సి.ఐ.ఐని ఆహ్వానించానన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు
వైఎస్ సొంతానికి వియోగించుకున్నారు



చింతలపూడి, మేజర్‌న్యూస్ : ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కాంగ్రెస్ పాలనలో ఆనాటి ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తన సొంతానికి వినియో గించుకు న్నారని మాజీ మంత్రి, చింతల పూడి ఎమ్మెల్యే పీతల సుజాత అన్నారు. ఏఎంసీ కార్యాలయంలో బుధవారం ఆమె విలేక రులతో మాట్లాడుతూ ఇడువులపాయలో ఎస్సీ, ఎస్టీలకు చెందిన భూములను బలవంతంగా తీసుకొని ఆ భూములలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్లు నిర్మించుకున్నారని ఆరోపించారు. వైఎస్ఆర్ తనయుడు వైఎస్ జగన్ టిడిపి ప్రభుత్వాన్ని విమర్శిం చుటకు అనర్హుడుకాదని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు పాలనలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీ, ఎస్టీలు నివసించే ప్రాంతంలోనే సిసిరోడ్లు నిర్మించి, వారి సంక్షేమానికి ఖర్చుచేస్తున్నారని అందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబుని ప్రతిఒక్కరూ కొనియాడాలన్నారు. కాంగ్రెస్ పాలనలో మట్టిరోడ్లలో కంకరు కూడా పోయలేని దళిత వాడలలో టిడిపి పాలనలో సీసీ రోడ్లు నిర్మిస్తు న్నామని అన్నారు. జనవరి 26 రిపబ్లిక్ డే నుంచి ఏప్రియల్ 16 డా. బిఆర్. అంబేద్కర్ జయంతి వరకు 'దళిత తేజం తెలుగుదేశం' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ దళితవాడల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుం టారని ఎమ్మెల్యే పీతల సుజాత తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడి రోడ్ల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి తారురోడ్లు, సిసి రోడ్లు నిర్మించామని అన్నారు. విలేకరుల సమావేశంలో టిడిపి జిల్లా ఉపాధ్య క్షులు మందడపు కృష్ణారావు, గరిమెళ్ళ చలపతి, లింగపాలెం ఎంపీపీ మోరం పూడి మల్లిఖార్జున రావు, చింతలపూడి ఎంపీపీ దాసరి రామక్క, టిడిపి చింతల పూడి మండల అధ్యక్షులు మోరంపూడి శ్రీనివాసరావు, టిడిపి చింతలపూడి పట్టణ అధ్యక్షులు బందెల ఆశీర్వాదం, టిడిపి నాయకులు నందిగం సీతారామ తిలక్ (బాబి), చిన్నంశెట్టి సీతారామయ్య(చినబాబు), తాళ్ళూరి చంద్ర శేఖర్‌రెడ్డి చిన్నబాబు), సొసైటీ అధ్యక్షులు నలమాటి రామకృష్ణ, జడ్పీటీసీ జిఎస్ఎస్‌వి ప్రసాద్ (పెదబాబు), వేముల శ్రీశైలం మల్లిఖార్జునరావు తదిత రులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాల లక్ష్యాలను అధిరోహించాలి

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల లక్ష్యాలను అధిరోహించాలని జిల్లా స్థాయి అధికా రులను కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదేశించారు. బుధ వారం నగరంలో విద్యా, వైద్య, ఆరోగ్య, గృహ నిర్మాణ, శిశు సంక్షేమ, పురపాలక, నగరపాలక సంస్థ అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా సమా వేశాన్ని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శాఖా పరంగా నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేసి జిల్లాను ప్రధమ స్థానంలో నిలిపేందుకు అధికా రులు కృషి చేయాలన్నారు. అలాగే అక్షరాస్యతలో జిల్లా 70 శాతంలో ఉందని, దానిని 80 శాతానికి



తీసుకువెళ్లవలసిన బాధ్యత విద్యాధికారులపై ఉంద న్నారు. ఎన్.టి.ఆర్ గృహ నిర్మాణ పథకం క్రింద లబ్దిదారులకు మంజూరైన గృహాలు వేగవంతంగా నిర్మించాలని, లక్ష్యాలను సాధించని వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే విధంగా గ్రామ పంచాయతీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఫిబ్రవరి 12వ డివార్మింగ్ డే కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఆనంద బాబు, గృహ నిర్మాణ శాఖ ఎం.డీ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధి కారి పి.పద్మజారాణి, విద్యా శాఖ అధికారి రాజ్యలక్ష్మీ, డి.సి.హెచ్ కిరణ్మ యి, ఆదనపు డి. ఎం. అండ హెచ్‌వో, విజయవాడ నగర పాలక సంస్థ అధికారులు, పురపాలక సంఘ అధి కారులు, ఆయాశాఖలు అధికారులు పాల్గొన్నారు.

జిఎస్‌టి సేవల కోసం మాస్టర్స్ ఇండియా సువిధ కేంద్రాలు



విజయవాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో వ్యాపారస్తులకు జిఎస్‌టి సంబంధిత సేవలందించేందుకు సువిధ కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు మాస్టర్ ఇండియా సీఈవో నిశాంక్ గోయల్ తెలిపారు. బుధవారం ఉదయం గాంధీనగర్‌లోని అలంకార్ ఇన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సువిధ కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన 34 సంస్థల్లో సువిధ ఒకటని ఆయన అన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆతిథ్యం, ఆరోగ్య రంగాలతోపాటు సమాచార సాంకేతిక రంగాలలో అందిస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ రంగంలో కూడా సేవలు గుర్తించి, ఈ సేవలు అందించేందుకు అవకాశం కల్పించిందని ఆయన తెలియజేశారు. తమ సంస్థ ద్వారా వ్యాపారులకు జిఎస్‌టి అమలులో ఎటు వంటి ఇబ్బంది తలెత్తకుండా చార్టర్డ్ అకౌంట్ బృందం నిరంతరం పర్య వేక్షణ చేస్తుందని తెలిపారు. తొలివిడతగా 15 కేంద్రాలను ప్రారంభిస్తామని, రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రధాన పట్టణాలలో సువిధ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ఇండియా మాస్టర్ కోఆర్డినేటర్ ఎం.సత్యనారాయణ, ఆంధ్ర కోఆర్డినేటర్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోంది



విజయవాడ, సూర్యబ్యూరో : రాష్ట్రంలో ప్రజా స్వామ్యపాలన, నిరంకుశపాలన సాగు తుందా అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎన్. రఘువీరారెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఏపిసిసి రాష్ట్ర కార్యాల యం నుంచి ప్రకటన విడుదల చేశారు. ఛలో గొట్టిపాడు సందర్భంగా బాధితులను పరా మర్శించడానికి వెళ్తున్న కాంగ్రెస్ నాయకు లను, దళిత, వామపక్ష, ప్రజాసంఘాల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని రఘువీరారెడ్డి ఖండించారు. గొట్టిపాడు దళితులపై దాడి చేసినవారిని శిక్షించకుండా, పరామర్శించడానికి వెళుతున్న నాయకులను అరెస్ట్ చేయడం దారుణమన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్, వైకె, శాంతకుమార్, మేళం భాగ్యారావు, దళిత, వామపక్ష, ప్రజాసంఘాల నాయ కులు ఉన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన వారిని భేషరతుగా విడుదల చేయాలని, దళితులకు రక్షణ కల్పించాలని రఘువీరారెడ్డి డిమాండ్ చేశారు.

నేడు జాతీయ ఓటరు దినోత్సవం



వెలగపూడి సూర్య (ప్రతినిధి) : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఈ నెల 25న ఉదయం 11 గంటలకు సచివాలయంలో ప్రతిజ్ఞ కార్య క్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి దినేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారతదేశంలో ప్రజాస్వా మ్యం మరింత విజయవంతమవ్వడానికి దేశ ప్రజలందరూ ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకోసం కొత్త ఓటర్ల నమోదు ఉధతం చేపట్టా లన్నారు. ప్రతి ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నా రన్నారు. దీనిలో భాగంగా ఈ ఏడాది కూడా రాష్ట్రంలో జాతీయ ఓటర్ల దినోత్స వం నిర్వహించనున్నట్లు సీఎస్ వెల్లడించారు. గురువారం ఉదయం 11 గంట లకు సచివాలయంలోని ఒకటో నెంబర్ బ్లాక్ గ్రీవెన్స్ హాల్ లో జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ నిర్వహించినున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయంలోని అన్ని విభాగాల అధికారులూ, ఉద్యోగులూ విధిగా పాల్గొనాలని సీఎస్ దినేష్‌కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు. భారతదేశ పౌరుల మైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్ర దాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడ తామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభా వితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు చేస్తామని ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నామని ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమం జరుగుతుంది.

30, 31 ఫేజ్4 అభ్యర్థుల ఎంపిక


(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) : ఫేజ్4 అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం ఈ నెల జనవరి 30, 31 తేదిలలో తుమ్మలపల్లి కళాక్షేత్రం, విజయవాడ నందు నిర్వహించడం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ కావు సంక్షేమ, అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కోట్ల శివశంక`ర రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా, సామా జికంగా వెనుకబడిన కావు, తెలగ, బలిజ, ఒంటరి కుటుంబాలలో విదేశి విద్య ను ఆశించే విద్యార్థిని, విద్యార్థుల కోరకు రాష్ట్ర ప్రభుత్వం కావు కార్పొరేషన్ ద్వారా 'విదేశీ విద్యా దీవెన పథకం' ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకం లో అభ్యర్థుల ఎంపిక నిర్ణీత ప్రక్రి య ద్వారా చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా అభ్యర్థులకు రూ. 10,00,000లు ఆర్థిక సహాయం అంద`జేస్తామన్నారు. విదేశీ విద్య కొరకు దరఖాస్తు చేసుకొన్న విద్యార్థిని, విద్యార్థులు తమ తమ విద్యార్హతలు మొదలగు సర్టిఫికేట్లతో (ఒరిజినల్ లేదా ఆటెస్ట్ చేయబడిన జిరాక్స్ కాపీలు) ఎంపిక ప్రక్రియకు హాజరు కావలసిందిగా కోరు తున్నామన్నారు. 201718 ఆర్థిక సంవత్సరంనకు గాను ఫేజ్4 ఎంపిక ప్రక్రి య విజయవాడలోని తమ్మలపల్లి కళా క్షేత్రం ప్రాంగణంలో జనవరి 30, 31 తేదిలలో నిర్వహిస్తున్నామన్నారు. అర్హతగల విద్యార్థులు ఈనెల 25 నుండి ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చని, మరిన్ని వివరాల కొరకు సెల్ నెంబర్లు 7331172075, 76 లను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

శ్రీవారి భక్తులకు భక్తిభావంతో సేవలందించాలి



తిరుమల, మేజర్‌న్యూస్ : రథసప్తమి పర్వదినాన్ని పురస్క రించుకొని తిరుమల శ్రీవారి వాహనసేవలను వీక్షించేందుకు విచ్చేసే భక్తకోటికి భక్తిభావంతో స్నేహపూర్వకంగా సేవలందిం చాలని తిరుమల జెఈవో కె.ఎస్.శ్రీనివాసరాజు పిలువు నిచ్చారు. తిరుమలలోని ఆస్థాన మండపంలో టిటిడి ఉద్యోగులు, శ్రీవారి సేవకులకు ఆలయ నాలుగు మాడ వీధులలో భక్తులకు అందించ వలసిన సేవలను వివరించారు. ఈ సందర్భంగా తిరుమల జెఈవో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రథసప్తమి పర్వదినాన శ్రీవారు సప్తవాహనాలపై దర్శనమిస్తారు కావున అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు విచ్చేస్తారని తెలిపారు. దీనిని ఒక్కరోజు బ్రహ్మోటత్సవం అని కాడా వ్యవహరిస్తారన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా 400 మంది టిటిడి అధికారులు, సిబ్బందిని నాలుగ మాడ వీధులలో విధులు కేటాయిం చినట్లు వివరించారు. ఇందులో భాగంగా ఉత్తర మాడ వీధిలో ఎఫ్ఎ ఆండ్గ సిఏవో ఓ. బాలాజీ, తూర్పుమాడ వీధిలో ఎస్.ఇ1 రమేశ్ రెడ్డి, దక్షిణమాడ వీధిలో దేవస్థానం విద్యాశాఖాధికారి రామచంద్ర, పడమర మాడ వీధినందు ఎస్.ఇ3 సుధాకర్ రావులు పర్యవేక్షిస్తారన్నారు. వీరి పర్యవేక్షణలో ఇతర అధికారులు, ఉద్యోగులు, శ్రీవారి సేవకులు, భక్తులకు అన్నప్రసాదాలు, త్రాగునీరు, మజ్జిగ, పాలు అందించనున్నట్లు తెలిపారు.

'ట్రావెన్‌కోర్'కు ఎన్ఏబీహెచ్ గుర్తింపు



విశాఖపట్నం సూర్య (ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రా లలో పంచకర్మ క్లినిక్‌లను నిర్వహి స్తున్న ట్రావెన్‌కోర్ పంచకర్మ క్లినిక్ లో నిర్వహిస్తున్న వైద్య చికిత్సలు, నాణ్యతా ప్రమాణాలు, రక్షణపరం గా తీసుకుంటున్న చర్యలకు గుర్తిం పు లభించింది. ఆయుర్వేద పంచకర్మ వైద్యంలో ఎంతో పేరు పొందిన ట్రావెన్ కోర్ ఆయుర్వేద విశాఖపట్నం బ్రాంచ్‌కు నేషనల్ ఆక్రిడేషన్ బోర్డ్ ఫర్ హాస్పి టల్స్ అండ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ (ఎన్ఎబీహెచ్) గుర్తింపు లభించింది. గత నెలలో హైదరాబాద్‌లోని మదీనాగూడ బ్రాంచ్‌కు ఈ గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని క్వాలీటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎన్ఎబీహెచ్ అందించిన ఈ సర్టిఫికెట్‌ను ఇటీవల ట్రావెన్‌కోర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అంజనీకుమార్ అందుకున్నారు. ప్రస్తుతం తమ సంస్థ కేరళలోని అలెప్పీ, బెంగుళూరులోని జయనగర్, ఏపిలోని విజయవాడ, విశాఖపట్నం తోపాటు తెలంగాణ లోని మదీనాగూడ, గచ్చిబౌలి, సైనిక్‌పురిలో కేంద్రాలను నిర్వహిస్తోందని వెల్లడించారు. పని ఒత్తిడి, పెయిన్ మేనేజ్‌మెంట్, అధిక బరువు నియంత్రణ, గైనకాలజీ సమస్యల తోపాటు మాతృరక్ష, వామనం, విరేచరం, వాస్తి, నాస్యం, రక్తమోనం తదితర సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే ట్రావెన్ కోర్ ఆయుర్వేద ప్రాక్టీస్ అండ్ గవర్నెన్స్ హెడ్ డాక్టర్ స్మిత మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి వైద్యం అవసరమో తెలుసుకుని నిబంధనలకు అనుగుణంగా తమ క్లినిక్‌లలో వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు.



సూర్య విహారి
సూర్య
హైదరాబాద్
గురువారం
18 జనవరి 2018
25 జనవరి 2018
9





చరిత్రకు ఆనవాళ్లు ఉండవల్లి గుహలు

ఏనాడు ఏ శిల్పి కన్నాడో ఈ కలనూ.. ఏ ఉలితో ఈ శిలపై నిలిపాడో ఆ కళనూ.. అంటూ ఓ సినీ గేయరచయిత రాసిన మాటలు ఉండవల్లి గుహాలయాలను చూస్తే నిజమేననిపిస్తుంది. ఏకంగా ఇక పర్వతాన్ని గుహలుగానూ, అందులోని దేవతా ప్రతిమలుగా మలచడం ఇక్కడ కనిపిస్తుంది. ఏకశిలా నిర్మితంగా పర్వతాన్ని మలచిన ఆనాటి శిల్పుల ఘనత వీటిని చూస్తూ వర్ణించకుండా ఉండలేం క్రీశ 430 ప్రాంతంలో పాలించిన విష్ణుకుండుల కాలానికి చెందినవిగా చరిత్రకారులు పేర్కొంటారు. ఈ గుహాలను బౌద్ధ సన్యాసులు వానా కాలములో తమ విశ్రాంతి గదులుగా ఉపయోగించేవారని ప్రతీతి. ఈ గుహలలో దేవతా ప్రతిమలతోబాటు దాదాపు 20 అడుగుల ఏక శిలా అనంత పద్మనాభస్వామి, నాభిలో బ్రహ్మ, చుట్టూ దేవతా మూర్తులతో సహా చెక్కిన శిల్పుల చాతుర్యం చూడలనుకునే వారికి ఈ గుహలలోని శిల్పకళా సౌందర్యం అద్భుత అనుభూతులను పంచేందుకు సిద్ధంగా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో చూడదగ్గ పర్యాటక కేంద్రాల్లో ఉండవల్లి గుహలకు ఎంతో ప్రత్యేకత ఉంది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఉండవల్లి గుహలు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామంలో ఉన్నాయి. ఓ పెద్ద కొండను తొలిచి ఏకశిలపై లోపల గదులుగా నిర్మించిన ఆనాటి శిల్పుల శిల్పాకళా నైపుణ్యానికి ఉండవల్లి గుహలు సజీవ సాక్షాలు. బయటినుంచి చూస్తే కొండకు ముఖ ద్వారాన్ని ఏర్పరచి, కట్టబడిన ఓ రాతి భవనం లాంటి నిర్మాణంగా కనిపించినా... లోపలికి వెళితే ఓ అద్భుతలోకం ఆవిష్కరిం చబడుతుంది. గుహ లోపల నాలుగు అంతస్థులుగా తొలచి అందులో దేవతా విగ్రహాలతోపాటు వివిధ రకాల శిల్పాలు చెక్కబడి ఉన్నాయి. అలాగే కొండకు వెలుపలి భాగంలో తపోవనంలో ఉన్న మహ ర్షులను పోలి న విగ్రహాలు కన్పిస్తాయి. అందులోంచి లోపలికి వెళ్లే కొద్దీ అక్కడ చెక్కబడి ఉన్న వివిధ రకాలైన దేవతామూర్తులు, శిల్పాలు ఈ ఉండవల్లి గుహల ప్రత్యేకత. ఇవన్నీ అజంతా, ఎల్లోరా శిల్పాలను తలదన్నే కళా నైపుణ్యం మనకి కనిపిస్తుంది. దక్షిణ భారతదేశంలోని అత్యంత చారిత్రాత్మకమైన ఈ గుహలు క్రీ.శ. 2, 3 శతాబ్దంలో బౌద్ధమత ప్రచారం జరుగుతున్న రోజుల్లో వీటిని నిర్మించారు. ఆనంద గోత్రికులు పరిపాలన కాలంలో, విష్ణుకుండిన రాజు గోవింద రాజవర్మ బౌద్ధ బిక్షువుల కోసం ఈ గుహలను నిర్మించారని ప్రతీతి. నాలుగు అంతస్తులుగా చెక్కిన గుహల్లో 64 స్తంభాలతో ఖానాలుగా మలి చారు. మొదటి అంతస్తులో 14 గుహలున్నాయి. త్రిమూర్తుల విగ్రహాలు...

భారీ అనంతశయనుని దర్శనం

రెండో అంతస్తులో అనంతశయన శ్రీమహా విష్ణువు ఆలయముంది. ఇందులో ఐదడుగుల వెడల్పు, 19 అడుగుల పొడవుగల అనంత పద్మనాభస్వామి ఏకశిలా విగ్రహం పర్యాటకులను విశే షంగా ఆకర్షిస్తుంది. అతిపెద్ద గ్రానైట్ రాయిపై చెక్కబడిన ఈ విగ్రహంతోపాటు ఇతర దేవతల విగ్రహాలు సైతం ... మిస్తాయి. ఇతర ఆలయాల్లో త్రి మూర్తులు అయిన బ్రహ్మ, విష్ణువు, శివుడు దేవ తలకు ఉద్దేశించినవి. గుహాంతర్భాగంలో కమలంలో కూర్చున్న బ్రహ్మ, సప్తర్షులు ఇతర దేవతల విగ్రహాలూ కలవు. ఇవి గుప్తుల కాలం నాటి ప్రథమ భాగానికి చెందిన నిర్మాణ శైలికి లభిస్తు న్న ఆధారాలలో ఒ టి. పర్వతము బ యటి వైపు గుహాలయ పైభాగంలో సప్తఋషుల విగ్రహాలు పెద్దవిగా చెక్కారు. మూడో అంతస్తులో త్రికూటాలయం ఉంది. వీటిపై శిల్పకళలు చాళుక్యుల కాలం నాటివిగా చెబుతారు. కింద అంతస్తులో తాపసులు, భిక్షువులు కూర్చునేందుకు వీలుగా స్తంభాల మండపం వున్నది. దీని నిర్మాణం అసంపూర్తిగా వున్నది.

భారీ సొరంగ మార్గం

ఉండవల్లి నుంచి మంగళగిరిలోని పానకాల లక్ష్మీ నృసింహస్వామి కొండవరకు తొమ్మిది కిలోమీటర్లు సొరంగ మార్గం ఉందని చరిత్ర ద్వారా తెలుస్తోంది.. మునీశ్వరులు, బౌద్ధ భిక్షువులు కృష్ణానదిలో స్నానాలు చేసి ఉండవల్లి గుహల్లో నుంచి ఉన్న సొరంగమార్గం ద్వారా మంగళగిరిలోని కొండపైన పానకాల స్వామిని దర్శించుకునేవారని చరిత్ర స్పష్టం చేస్తోంది. ఈ మార్గం నుండి రాజులు తమ సైన్యాన్ని శత్రురాజులకు తెలియకుండా తరలించేవారని ప్రతీతి.


విష్ణుకుండినుల చిహ్నము – సింహం – ఉండవల్లి కనబడుతుందనీ, అందువల్ల అవి విష్ణుకుండునుల కాలము నాటివని కొం దరి అభిప్రాయము. సింహము మాత్రమే కాదు, ఏనుగులు కూడా అర్ధ శిల్ప ఫలకాల లో – ఆ సింహాలతో పాటు –కనబడుతున్నాయి. శిల్పాలు తూర్పుచాళిక్యల నాటివి. శాతవాహనులు, ఇక్ష్వాకులు మెత్తనైన చలువ రాతిలో తీర్చించిన శిల్పాల తరువాత ఘంటసాల లో తీర్చిన వైదిక శిల్పాలు సర స్వతీ, కుమారస్వామి చైతన్య రహితాలు.

అలాగే పల్లవుల ప్రధాన చిహ్నము – కొమ్ముల కిరీటము–ఉన్న విగ్రహాలు పల్లవుల అవ్వచ్చును. మొగల్రాజపుర, విజయవాటికా గుహాలయాలు పల్లవులవే. అక్కడి స్తంభాలు ఉండవల్లి స్తంభాలవలె ఉన్నాయి. మొగల్రా జవుర గుహలముందు చూరు మీద గూళ్ళు, ఆ గూళ్ళలో ముఖాలు చెక్కడము పల్లవులూ, వారి తర్వాత తూర్పు చాళుక్యులూ చేశారు. మొగల్రాజపుర గుహలు పల్ల వుల నిర్మాణమే. బెజవాడ గుహలూ ఉండవల్లి కూడా అంతటా పల్లవుల శిల్పాలున్నాయి. 6, 7 శతాబ్దాల కాలం వరకు ఈ గుహలు రాజపోషణ ... ఉన్నాయి. 1529లో (16వ శతాబ్దం) శ్రీకృష్ణ దేవరాయల పాలనలోకి వచ్చాయి. ఈ గుహాలయాలు ... స్తంభాలపై పూర్ణకుంభం చిత్రించి ఉంటుంది. దీనినే అనంతర కాలంలో రాష్ట్ర ప్రభుత్వ చిహ్నంగా గుర్తించినట్లు చెబుతారు. 1959లో గుహాలయాలు పురావస్తు శాఖ ఆధీనంలోకి వచ్చాయి.

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి దగ్గరలో, విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో పారుతున్న కృష్ణానదిలో ఏడు ద్వీపాలలో 133 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భవానీ ద్వీపం ... సంతరించుకుంటోంది. ఇక్కడికి పర్యాటకుల తాకిడి రోజురోజుకి పెరుగుతుండటంతో సరికొత్త ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నారు అధికారులు. రాజధానిలో కీలక ప్రాంతం కావడంతో ఈ ద్వీపం అభివృద్ధి పై టూరిజం కార్పొరేషన్ (బీఐటీసీ) దృష్టి సారించింది. ఇప్పటికే నౌకాయానంతోపాటు ... పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. తెలుగువాళ్లు తప్పక చూడాల్సిన ప్రదేశం ఈ భవానీ ద్వీపం అనటంలో సందేహమే లేదు. మరికేం... ఈ సారి టూర్‌లో ఈ ద్వీపానికి మీ చిన్నారులతో కలసి వెళ్లండి.

వెళ్లేదెలా...?

... గుంటూరుకు 30 కిలోమీటర్లు, విజయవాడకు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. గుంటూరు నుంచి జాతీయ రహదారి మీదుగా మంగళగిరి చేరి.. అక్కడి నుంచి రాష్ట్ర రహదారి ద్వారా ఉండవల్లి కూడలికి చేరుకుని.. ఎడమ వైపుకు తిరిగి మూడు కిలోమీటర్లు ప్రయాణిస్తే ఉండవల్లి గుహాలు దర్శనమిస్తాయి. విజయవాడ నుంచి ఆరు కిలోమీటర్లు ప్రయాణించాలి. ప్రకాశం బ్యారేజీ దాటిన తరువాత ఉండవల్లి కూడలి చేరుకుని కుడి వెవునకు మూడు కిలో మీటర్లులోనికి వెళితే ఉండవల్లి గుహలు ప్రత్యక్షమవుతాయి. అలాగే విజయవాడ కూడా ఈ ప్రాంతానికి అతి సమీపంలోనే ఉంది. మంగళగిరికి 5 కిమీల దూరంలో, అమరావతి సైతం ఈ ప్రాంతానికి అత్యంత సమీపంలోనే ఉంది. అమరావతి రాజధాని ప్రాంతమైనా ఉండవల్లి గుహలు పర్యాటక శోభను సంతరిం చుకోలేదు. అదొక గొప్ప చారిత్రక కట్టడమని పేర్కొనడం తప్ప, అక్కడికి ఎక్కువ సంఖ్యలో యాత్రికులను ఆకర్షించే దిశగా సర్కారు చర్యలు తీసుకోవడం లేదు. వచ్చే పర్యాటకులకూ అక్కడ కనీస సదుపాయాలైనా ఏర్పాటు చేయించడం లేదు. కానీ, ప్రకాశం బ్యారేజీ పైన బస్సు సదుపాయం లేదు. పర్యాటకం వల్ల ఉపాధి అవకాశాలు పెరగుతాయని, పర్యాటకాభివృద్ధికి పెద్ద పీట వేస్తామని పాలకులు పదేపదే ప్రకటిస్తుడటం పరిపాటైంది. కానీ అమరావతి



చెంతనే ఉన్న ఈ గుహాలయం వద్ద పర్యాటకాభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదు. ఈ తరహా అభివృద్ధీ హామీలకే పరిమితమవుతోంది.

అమరావతి

ఇక ఇక్కడికి దగ్గరలోనే ఆంధ్రప్రదేశ్ రాజధాని ఉంది. శిల్పకళా నైపుణ్యానికి నెలవైన బౌద్ధరామం ఇది. రేఖలలో లావణ్యం, రంగులలో రమణీయత, భావ నలో సౌందర్యం, శైలిలో నవ్యత... వీటన్నింటి కలబోతయే అమరావతీ శిల్పసౌందర్యం. కళాక్షేత్రంగా అమరావతి ఆర్జించిన కీర్తి అద్భుతమైంది. వీటిద్వారా ఆంధ్ర శిల్పి నైపుణ్యం దేశ విదేశాలలో వ్యాపించట మేగాక.. అమరావతీ శిల్ప రీతియే ఆంధ్ర రీతిగా మారి పల్లవ, చాళుక్యాది శిల్పులకు ఒరవడిగా నిలిచింది. ఆనాడు ఆంధ్రభూమిని కళామయం చేసిన అమరావతీ శిల్పాలు ఆంధ్రులకు ఎనలేని కీర్తి ప్రతిష్టలను సంపాదించిపెట్టాయి. ఆధునిక సభ్యతా సంస్కృతులు, సౌందర్య అలంకార విషయాలలో కలిగించిన ప్రతి పరిణామం ఇప్పటికి సుమారు రెండువేల సంవత్సరాల క్రితం విలసిల్లిన అమరావతీ కళలోనే కనిపిం చటం ఆశ్చర్యకరమైన విషయం.

ఒకనాడు బౌద్ధులు విశ్వవిద్యాలయాలను స్థాపించి, మహోన్నతమైన చరిత్ర సృష్టించిన ప్రాంతమే అమరావతి. ఇది గుంటూరు జిల్లాకు 27 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఆనాటి బౌద్ధుల వైభవ చిహ్నాలు ఈనాటికీ చరిత్ర సాక్ష్యాలై మన కళ్లముందు నిలుస్తూ స్వాగతం పలుకుతున్నట్లుగా ఉండే అమరావతీ నగరం.. పావన కృష్ణానదీమతల్లి తీరాన నెలకొని ఉంది.

అమరావతికి సమీపంలో ఉత్తరాన ఉండే ధరణికోట ఒక ప్పటి ఆంధ్ర శాతవాహనుల రాజధానియైన ధాన్యకటకం. ప్రాచీన బౌద్ధ వాఙ్మయంలో విశిష్ఠ స్థానం పొంది న 'ఆంధ్రపురి'యే ఈ ధాన్యకటకం. నేటి అమరావతి, ధరణికోట అందులోని భాగాలే. బుద్ధుని జీవితకా లం నుండి క్రీ. శ 14వ శతాబ్దివరకు ఇక్కడ బౌద్ధం విలసిల్లిందుకొంది. అమరావతీ శిల్పాలలోని స్త్రీ మూర్తులను గమనించినట్లయితే ఆ కాలపు స్త్రీలు సౌందర్య శృంగార అంశాల మీద ఎంతగా శ్రద్ధ వహించేవారో అట్టే అర్థమవుతుంది. కొన్నిచోట్ల నగ్నంగా సీలను చెక్కినాగానీ, ధార్మిక భావనకు ఏ మాత్రం భంగం వాటిల్లని రీతిలో.. బుద్ధుడి గాథతో... అనేక శిల్పాలు మనకి దర్శనమిస్తాయి.


మౌర్యులు, సదవంశీయులు, శాతవాహనులు, ఇక్ష్వాకులు, పల్లవులు, శాలంకాయనులు, విష్ణుకుండినులు, అనంద గోత్రీయులు, చాళుక్యులు, చోళులు, కోట వంశీయులు, కాకతీయులు, విజయ నగర రాజులు, కుతుబ్ షాహి నవాబులు వరుసగా అమరావతి/ధరణికోటను పాలించారు. క్రీ.శ. 4వ శతాబ్ది నుండి 15వ శతాబ్దం వరకు ధరణికోట ఆంధ్రదేశ రాజకీయ చరిత్రలో కీలకస్థానం వహించింది.


ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలలో ఒకటైన అమరేంద్రుని ఆలయం ఇక్కడ ఉంది. ఈ గర్భాల యంలో 15 అడుగుల ఎత్తులో పొడవుగా ఉన్న మహా శివలింగం దంతం రంగులో ఉంటుంది. శ్రీకృష్ణదేవ రాయలు అమరావతిని సందర్శించి ఇక్కడి అమరేశ్వరునికి నైవేద్య మహాపూజలు నిర్వహించినట్టు, పెదమద్దూరు గ్రామ పంటభూముల్ని ఆలయానికి దానమిచ్చినట్టుగా ఇక్కడ ఉన్న రాజశాసనం తేటతెల్లం చేస్తోంది. కొండవీటి రెడ్డిరాజులపై విజయానంతరం 1517లో అమరావతిని దర్శించిన కృష్ణదేవరాయలు ఇక్కడ తులాభారం తూగారు. తన బరువుతో సరిసమానమైన బంగారాన్ని పేదలకు పంచిపెట్టినట్టుగా శాసనంలో ఉంది. అందుకు గుర్తుగా రాయలు నిర్మించిన తులాభార మండపం, దానిముందు వేయించిన శాసనం నేటికీ ఇక్కడ చెక్కుచెదరకుండా ఉన్నాయి.

ఆంధ్రదేశమందు, ముఖ్యంగా కృష్ణానదీ లోయలో.. బౌద్ధమతం మౌర్యకాలము నుండి పరిఢవిల్లింది. అమరావతి (ధరణికోట), భట్టిప్రోలు, జగ్గయ్యపేట (బేతవోలు), ఘంటసాల, శాలిహుండం మొదలైన చోట్ల స్తూప నిర్మాణం జరిగింది. వీటిలో అమరావతి స్తూపం ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. గృహనిర్మాణం కోసం ధ్వంసం చేయబడుతున్న స్తూప కట్టడాలు, శిల్పాల గురించి విన్న కల్నల్ కోలిన్ మెకంజీ 1797లో ఈ మహోన్నత సంపదను వెలికితీసి రక్షణకు నాంది పలికారు. దీపాలదిన్నెగా పిలువబడిన పెద్ద దిబ్బను త్రవ్వి 1797వ సంవత్సరంలో మహాస్తూపాన్ని వెలుగులోకి తెచ్చారు. అయితే అప్పటికే మహాచైత్యం (స్తూపం) అంతా కూలిపోయి 90 అడుగుల చుట్టుకొలత, 20 అడుగుల ఎత్తుగల ఒక దిబ్బలాగా మిగిలింది. అనేక విడతలుగా జరిగిన తవ్వకాలలో ఎన్నో విలువైన విగ్రహాలు, పరికరాలు మరియు ఇతర వస్తువులు దొరికాయి. చివరిగా జరిగిన తవ్వకాలలో ఈ చైత్య నిర్మాణానికి కొన్ని వేల సంవత్సరాలకు పూర్వం నివసించిన మెగాలిథ్సికి సంబంధించిన అవశేషాలు కూడా దొరికాయి. ఇక్కడ దొరికిన శిల్పాలలో ఎక్కువ మద్రాస్ గవర్నమెంట్ మ్యూజియం, చెన్నై మరియు బ్రిటిష్ మ్యూజియం, లండన్ మ్యూజియంలలో భద్రపరిచారు. ఈ మహాస్తూప సమూహంలో బౌద్ధ భిక్షువులకు ఆవాసాలు, విద్యాసంబంధిత కట్టడాలు కూడా అనేకం వున్నాయి. వీటిలో చాలావరకు స్థానికుల, భక్తుల విరాళాలతో కట్టబడ్డాయి. అద్భుతమైన శిల్పకళతో అలరారే ఈ స్థూపంపై బుద్ధుని జీవిత చరిత్రకు సంబంధించిన చిత్రాలు, బౌద్ధచిహ్నాలు చెక్కబడి ఉన్నాయి. స్థూపంపై బ్రాహ్మీ లిపిలో శాసనాలు చెక్కబడి ఉన్నాయి. ఈ స్థూపం గురించి అప్పటి బ్రిటిషు పురాతత్వ పరిశోధకుడు ఫెర్గుసన్ ఇలా అన్నాడు: కళావైదుష్యానికి సంబంధించి ఇది భారతదేశంలోనే అత్యంత విశిష్టమైన కట్టడము. దీన్ని చెన్నై లోని ప్రభుత్వ ప్రదర్శనశాలలో భద్రపరచారు.

మళ్లీ రాజధానిగా...

ఒకప్పుడు ఆంధ్రుల రాజధానిగా అన్నిరకాలుగా వెలుగొందిన అమరావతి కాలక్రమేణా మారుమూల కుగ్రామంగా మారిపోయింది. రాష్ట్ర విభజన నేపథ్యంలో అందరి మనోభావాలకు అనుగుణంగానే అమరావతిని మళ్లీ నవ్యాంధ్ర రాజధానిగా కొలువైంది. నగరాన్ని ప్రపంచపు అత్యుత్తమ నగరం గా నిర్మించాలనే బృహత్ ప్రయ త్నంలో ఏపి ప్రభుత్వం ఉంది. విజయవాడ నుండి 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న అమరావతి చేరుకోవడానికి విజయవాడ నుండి నేరుగా బస్సులున్నాయి. గుంటూరు నుండి 32 కిలోమీటర్ల దూరం ఉన్న అమరావతి చేరుకోవడానికి గుంటూరు నుండి నేరుగా బస్సులు ఉన్నాయి. ఇక్కడ బసచేయటానికి హోటల్స్, లాడ్జి లు లభ్యమవుతాయి, లేదా విజయవాడ, గుంటూరులో బస చేసి కారు లేదా బస్సు ద్వారా ఇక్కడికి కేవలం 30 నిముషాలలోనే చేరుకోవచ్చు.





కళ్యాణ్ అన్నయ్యకు సినిమా చేయాలన్న మా నాన్నగారి కోరికకు కార్యరూపం ఇంటిలిజెంట్




సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ్ కథానాయకుడిగా సి.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై. లిమిటెడ్ పతాకంపై సెన్సేషనల్ డైరెక్టర్ వి.వి.వినాయక్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ నిర్మిస్తున్న భారీ చిత్రం 'ఇటిలిజెంట్. ఈ సినిమా ఫిబ్రవరి 9న విడుదలవుతుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో.. సి.కల్యాణ్ మాట్లాడుతూ 'ఈ సినిమాను ఫిబ్రవరి 9న విడుదల చేస్తున్నాం. మా సినిమా దేనికీ పోటీ కాదు. సంక్రాంతికి బాలయ్య సినిమా 'జై సింహా'తో హిట్ కొట్టాం. ఫిబ్రవరిలో ఈ సినిమా వస్తుంది. మాస్, ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది. ఫ్యామిలీలకు కూడా నచ్చుతుంది. నేను గర్వంగా చెప్పుకునే సినిమా అవుతుంది. నిన్ననే నాకు దర్శకుడు ఈ సినిమాను చూపించారు. చాలా బాగా నచ్చింది. యువతకు, వినాయక్ ఫ్యాన్స్‌కి నచ్చే సినిమా అవుతుంది. రిపీట్ ఆడియన్స్ ఎక్కువగా వస్తారు. డ్యాన్సులు, మూవ్‌మెంట్స్ చాలా బాగా చేశాడు తేజ్. 2018 మా సీకే ఎంటర్‌టైన్‌మెంట్‌కి చెందుతుంది. వినాయక్‌గారి ఎంటర్‌టైన్‌మెంట్, మాస్ ఎలిమెంట్స్‌తో ఎనర్జిటిక్‌గా ఉండే సినిమా ఇది. ఇంటలిజెంట్‌గా వస్తున్నాం. ఇంటలిజెంట్‌గా కొడతాం' అని చెప్పారు.

వినాయక్ మాట్లాడుతూ 'సి.కల్యాణ్‌గారి సంస్థలో సినిమా చేయమని మా నాన్నగారు ఎప్పుడూ చెప్పేవారు. నాకు ఆయన సంస్థలో పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. మా నాన్నగారి కోరిక నెరవేరింది. ఆయన నిర్మాతగా అనిపించలేదు. మా అన్నయ్యలాగా అనిపించారు. సెట్లో ఇద్దరం అన్నదమ్ములం ఉన్నట్టు అనిపించింది. 'కృష్ణ' సినిమా తరహాలో ఇందులోనూ అన్ని అంశాలు ఉంటాయి. తేజ్ చాలా బాగా చేశాడు. తను ఎంత ఎదిగినా అన్నయ్యలాగా ఇలాగే ఉండాలి. 'కొండవీటిదొంగ'లోని చమక్కు చమక్కు పాటను ఇందులో రీమిక్స్ చేశాం. తేజ్ వేసిన స్టెప్పులు చూస్తే చాలా ఆశ్చరర్యంగా అనిపించింది. శివ ఆకుల మంచి కథ ఇచ్చారు. మా కాంబినేషన్‌లో హిట్ సినిమా అవుతుంది. లావణ్య మా చిత్రంలో గ్లామర్‌గా అనిపిస్తుంది. కెమెరామేన్, తమన్ సంగీతం సినిమాకు హైలైట్' అని అన్నారు.

సాయిధరమ్‌తేజ్ మాట్లాడుతూ 'సినిమా ఎప్పుడు మొదలుపెట్టామో, ఎప్పుడు అయిపోయిందో తెలియలేదు. అనుకనన టైమ్‌కి పూర్తి చేశాం. ఖైదీ నెంబర్ 150 అయిన తర్వాత వినాయక్‌గారు నాతో సినిమా చేయడం చాలా ఆనందంగా ఉంది. మంచి పాత్ర కుదిరింది. డబ్బింగ్‌లో కొన్ని సీన్లు చేసి షాక్ అయ్యాను. నేనేనా చేసింది అని అనిపించింది. నాతో పాటు వస్తున్న వరుణ్ సినిమా కూడా హిట్ కావాలి' అని చెప్పారు.

లావణ్య త్రిపాఠి మాట్లాడుతూ 'సినిమా మొదలుపెట్టడానికి ముందు చాలా భయమేసింది. కానీ సెట్స్‌లో చాలా సరదాగా చేశాను' అని చెప్పారు.

శివ ఆకుల మాట్లాడుతూ కృష్ణ, లక్ష్మి, నాయక్‌ని మించి హిట్ అవుతుంది. సి.కల్యాణ్‌గారు నన్ను నాలుగేళ్లుగా ఎంకరేజ్ చేస్తున్నారు. మా మామ వినాయక్ నాకు అన్నీ. తేజ్ చాలా కష్టపడే మనస్తత్వం ఉన్నవాడు. డైరక్టర్ మీద నమ్మకంతో మోనిటర్ కూడా చూడకుండా సినిమా చేశారు' అని చెప్పారు.



సౌండ్ ఇంజినీర్ చిట్టిబాబు చితక్కొట్టేస్తున్నాడు

సుకుమార్ దర్శకత్వంలో రామ్ చరణ్–సమంత జంటగా నటించిన 'రంగస్థలం' టీజర్ విడుదలయ్యింది. సుకుమార్ ఆస్థాన సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ సంగీతం సమకూర్చిన ఈ చిత్రం టీజర్ సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ పోషిస్తున్న పాత్ర పేరు చిట్టిబాబు అన్న విషయం తెలిసిందే. మరో ప్రత్యేకత ఏమిటంటే చిట్టిబాబు చెవిటివాడు కావడం. సౌండ్ సరిగా వినిపించనివాళ్లను 'సౌండ్ ఇంజినీర్' అంటాము కాబట్టి చిట్టిబాబు సౌండ్ ఇంజినీర్ అన్నమాట. మార్చ్ 30న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది!

కట్ చేసి చూడు



రవితేజ హీరోగా నటించిన చిత్రం 'టచ్ చేసి చూడు'. బేబీ భవ్య సమర్పణలో లక్ష్మీ నరసింహ ప్రొడక్షన్స్ పతాకంపై నల్లమలుపు శ్రీనివాస్ (బుజ్జి), వల్లభనేని వంశీ సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది. విక్రమ్ సిరికొండ ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. రాశీఖన్నా, సీరత్ కపూర్ నాయికలు. సెన్సార్ పూర్తి చేసుకుని యు/ఎ సర్టిఫికెట్ పొందిన ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 2న విడుదల చేస్తున్నారు.

ముందుకెళ్లి వెనక్కి....



కన్నడలో విజయం సాధించిన 'యు టర్న్' చిత్రాన్ని అదే పేరుతో సమంత హీరోయిన్‌గా తెలుగులో రీమేక్ చేస్తున్నారు. కన్నడ మాతృకకు దర్శకత్వం వహించిన పవన్ కుమారే తెలుగు వెర్షన్‌కి కూడా దర్శకుడు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ పతాకంపై ప్రొడక్షన్ నంబర్ వన్‌గా రూపొందే ఈ చిత్రం ఫిబ్రవరిలో సెట్స్‌కి వెళ్లనుంది!

ఒక సోయగం అస్తమించింది

తెలుగు తెరను దాదాపు రెండు దశాబ్దాల పాటు తనదైన సోయగంతో, అభినయంతో అలరించి, పరిపాలించిన కృష్ణకుమారి (85) బుధవారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా వయసు పరంగా ఎదురయ్యే అనారోగ్య సమస్యలతో ఆమె బాధపడుతున్నారు సావిత్రికి సమకాలీన నటి అయిన ఆమె షావుకారు జానకికి సొంత చెల్లెలు. ఎన్టీఆర్, ఏఎన్ఆర్, శివాజీ గణేశన్ వంటి దిగ్గజాలతో ఆమె అనేక సినిమాల్లో నటించారు.







పశ్చిమ బెంగాల్‌లోని నైహతిలో ఓ తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో 1933లో జన్మించారు కృష్ణకుమారి. వెంకోజి రావు- శచీదేవి ఆమె తల్లిదండ్రులు. ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి వీరి స్వస్థలం.

1951లో వచ్చిన 'నవ్వితే నవరత్నాలు' సినిమాతో కృష్ణకుమారి సినీ ప్రస్థానం మొదలైంది. తెలుగుతో పాటు తమిళం, కన్నడంలోనూ పలు చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. దాసరి దర్శకత్వం వహించిన 'ఫూల్స్' తెలుగులో ఆమె చివరి చిత్రం.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మాజీ ఎడిటర్, స్క్రీన్ మేగజైన్ వ్యవస్థాపకులు, బిజినెస్ మాన్ అయిన అజయ్ మోహన్ కైతాన్‌ను కృష్ణకుమారి పెళ్లి చేసుకున్నారు. అజయ్ మోహన్ కర్నాటకకు చెందిన వ్యక్తి.. వీరికి సంతానం కలగక పోవడంతో ఒకమ్మాయిని పెంచుకున్నారు. చాలా సంవత్సరాల క్రితం భర్తను కోల్పోయిన కృష్ణకుమారి కూతురుతో కలిసి బెంగుళూరులోనే ఉంటున్నారు.

వెంటవెంటనే..



మొన్న సంక్రాంతికి కీర్తి సురేష్ నటించిన రెండు సినిమాలు (అజ్ఞాతవాసి, గ్యాంగ్) రెండు రోజుల వ్యవధిలో విడుదలై సందడి చేశాయి. ఇప్పుడు రాశిఖన్నా నటించిన రెండు సినిమాలు వారం వ్యవధిలో ప్రేక్షకులను అలరించనున్నాయి. 'బెంగాల్ టైగర్' అనంతరం రవితేజతో రాశి నటించిన 'టచ్ చేసి చూడు' ఫిబ్రవరి 2న విడుదల కానుండగా.. వరుణ్ తేజ్‌తో జత కట్టిన 'తొలిప్రేమ' ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒక సినిమాలో సీనియర్ హీరోతో ఇంకో సినిమాలో జూనియర్ హీరోతో జతకట్టి కుర్రకారును కట్టి పడేస్తున్న రాశిఖన్నాపైనే ఇప్పుడు అందరి దృష్టి!!

ఇట్లు... అంజలి సుబ్రహ్మణ్యం



కార్తికేయ, హిమాన్సీ, శభాంగి పంతే జంటగా నటిస్తోన్న చిత్రం 'ఇట్లు... అంజలి'. వౌమా ప్రొడక్షన్స్ పతాకంపై నవీన్ మన్నేల స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్టు లుక్ బుధవారం హైదరాబాద్ సారథి స్టూడియోలో సీనియర్ జర్నలిస్ట్ పసువులేటి రామారావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 'సినిమా టైటిల్ బాగుంది. హీరో చాలా కాలం నుంచి తెలుసు. మంచి వ్యక్తి. భవిష్యత్‌లో చిరంజీవి అంత పెద్ద స్టార్ కావాలి' అని అన్నారు. చిత్ర దర్శక, నిర్మాత నవీన్ మన్నేల మాట్లాడుతూ, 'లవ్ లెటర్ బ్యాక్ డ్రాప్‌లో కథ సాగుతుంది. చక్కని ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్. ప్రతి సన్నివేశాన్ని నేచురల్‌గా ఉండేలా తీర్చి దిద్దుతున్నాం' అన్నారు.

హీరో కార్తికేయ మాట్లాడుతూ, 'కథనం ఆసక్తికరంగా సాగుతుంది. మాటలు, పాటలు హైలైట్‌గా ఉంటాయి' అన్నారు.

హీరోయిన్ హిమాన్సీ మాట్లాడుతూ.. 'వైవిధ్యమైన ప్రేమకథా చిత్రమిది. కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా ఇది' అన్నారు.

సంగీత దర్శకుడు కార్తీక్ కొడగండ్ల మాట్లాడుతూ.. 'కథకు తగ్గట్టు చక్కని పాటలు కుదిరాయి. పాటల కంపోజింగ్ మొత్తం పూర్తయింది. త్వరలోనే టీజర్ , ట్రైలర్, పాటలు విడదుల చేస్తాం' అన్నారు.

ఈ చిత్రంలో అనంత్, సైదులు వెంకీ, జబర్దస్త్ అవినాష్, టెంకాల నారి, అర్జున్, నవీన్, ధనుష్, సంజయ్ నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: వి.కె రామరాజు, ఎడిటింగ్: మార్తాండ్. కె. వెంకటేష్, ఆర్ట్: ఎస్.వి.మురళి, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: కరుణాకర్ నేరెళ్ళ, కో డైరెక్టర్: ఎమ్. సర్వేశ్వరరావు, కథ, కథనం, మాటలు, దర్శకత్వం, నిర్మాత: నవీన్ మన్నేల.

భరతవర్ష చిత్రం ప్రారంభం



భరతవర్ష క్రియేషన్స్ పతాకంపై నూతన నటీనటులతో చెన్నకుని శెట్టి (కుమార్) దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రొడక్షన్ నెం.1 చిత్రం పూజా కార్య క్రమాలు ఫిలింఛాంబర్‌లో జరిగాయి. దర్శకులు సముద్ర, తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్, సెక్రటరీ సాయి వెంకట్, జి.వి.కె. 4 మ్యూజిక్ అధినేత వి.గోపాలకృష్ణ, మురళీ తదితరులు పాల్గొన్నారు. దర్శకుడు చెన్నకుని శెట్టి (కుమార్) మాట్లాడుతూ.. మైథలాజికల్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న నూతన నటీనటులతో పాటు పాపులర్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌లు సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి వర్క్ చేయనున్నారు. వినోదం పాటు, విస్మయానికి గురి చేసే కథాంశమిది. త్వరలోనే చిత్రీకరణను ప్రారంభించనున్నామన్నారు.

భరతవర్ష క్రియేషన్స్ బ్యానర్‌లో తొలి చిత్రంగా తెరకెక్కే ఈ చిత్రం టీమ్ అందరికీ మంచి పేరును తీసుకురావాలని అతిథులు, చిత్ర యూనిట్ సభ్యులు ఆకాంక్షించారు.

మా భాగమతి 24 క్యారట్ల బంగారం



ఉత్తరాదిలో 'పద్మావతి' ఎంత హల్ చల్ చేస్తున్నదో.. అనుష్క ప్రధాన పాత్రలో రూపొందిన 'భాగమతి' దక్షిణాదిలో అంత కంటే ఎక్కువ హల్ చల్ చేస్తున్నది. అసాధారణమైన క్రేజ్ సొంతం చేసుకున్న ఈ చిత్రం ఈ శుక్రవారం రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు జి.అశోక్ మీడియాతో మాట్లాడారు. ఈ కథను ఆరేళ్ళ క్రితం యువీ క్రియేషన్స్ వారికి చెప్పాను. తర్వాత ప్రభాస్ విన్నారు. ఆ తర్వాత స్వీటీకి (అనుష్క) చెప్పాను. బాహుబలి మొదటి పార్ట్ షూటింగ్‌కు వెళ్లక ముందే ఆమె ఈ సినిమాకి ఒప్పుకున్నారు. ఈ సబ్జెక్ట్ ఏ నైపథ్యానికైనా సరిపోతుంది. ఇందులో కథ ప్రతి చోటా జరిగేదే, అందరికీ పరిచయమైందే. 'భాగమతి' క్యారక్టర్ క్యారీ చేయాలంటే ఒక స్టేచర్ ఉండాలి. ప్రేక్షకుల్లో ఒక గుర్తింపు వుండాలి. అవి అనుష్కలో మాత్రమే కనబడ్డాయి. అందుకే ఆమె తప్ప ఈ కథకి ఎవరూ న్యాయం చేయలేరని భావించాం. మా భాగమతి (అనుష్క) ఎంతో డెడికేటెడ్‌గా ఈ సినిమా చేసింది. ఆమె నిజంగా 24 క్యారట్ల బంగారం. సినిమాలో ఒక బంగ్లా సెట్ వేశాం. అది ఒక సెట్ మాత్రమే కాదు, కథలో ఒక క్యారెక్టర్. దాని చుట్టూనే కథ తిరుగుతుంది. 75 శాతం సినిమా అందులోనే జరుగుతుంది. ఇది లేడీ ఓరియెంటెడ్ సినిమా కాదు. స్క్రీన్ ప్లే బేస్డ్ మూవీ. తదుపరి ప్రాజెక్ట్ గురించి ప్రస్తుతానికైతే ఏమీ అనుకోలేదు. రిలీజ్ తరవాత ప్రమోషన్స్‌లో పాల్గొనాలి. ఆ తర్వాత ఆలోచిస్తాను.

సూర్య
హైదరాబాద్
గురువారం 25 జనవరి 2018
11



బడ్జెట్ తరువాత కూడా నాపై ఇదే అభిప్రాయం ఉంటుందేమో చూస్తా

- కంపెనీల చీఫ్‌లతో ప్రధాని మోడీ
- దావోస్‌లో సీఈఓలతో సమావేశమైన ప్రధాని
- బడ్జెట్‌లో కొన్ని కఠిన నిర్ణయాలు తప్పవన్న సంకేతాలు
- దాదాపు 52 నిమిషాలు సాగిన మోడీ ప్రసంగం

దావోస్ : ప్రస్తుతం దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొంటున్న ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం 100కు పైగా కంపెనీల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌లతో సమావేశమైన వేళ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో పార్లమెంట్ ముందుకు రానున్న బడ్జెట్ ప్రతిపాదనల తరువాత కూడా తనను సీఈఓలు ఇంతే స్థాయిలో ఇష్టపడతారా అన్నది చూస్తానని ఆయన అన్నారు. రిలయన్స్ చైర్మన్ ముఖేష్ అంబానీ నుంచి ఆర్సిలర్ మిట్టల్ అధినేత లక్ష్మీ మిట్టల్, ఐసీఐసీఐ చీఫ్ చంద కొచ్చర్, ఎస్బీఐ చైర్మన్ రజనీష్ కుమార్ తదితర ఎందరో ప్రముఖులను ఉద్దేశించి సుదీర్ఘ ప్రసంగం చేసిన ఆయన బడ్జెట్‌లో కొన్ని వడ్డనలు ఉండక తప్పవన్న సంకేతాలు పంపారు. ఇక తన ప్రసంగం అనంతరం సీఈఓలతో ఫోటోలు తీస్తున్న వేళ 'మీరంతా నవ్వరేంటి?' అని ప్రశ్నించి అక్కడ ఉన్న వాతావరణాన్ని తేలిక పరిచే ప్రయత్నం చేశారు. కాగా, మోడీ దాదాపు 52 నిమిషాల పాటు ప్రసంగించడం చాలా మందికి అసహనాన్ని తెప్పించిందని సమాచారం. కార్పొరేట్ సెక్టారుకు ఈ బడ్జెట్ కొంత ప్రతికూలంగా ఉంటుందని భావిస్తున్నామని మోడీ ప్రసంగం తరువాత పలువురు సీఈఓలు వ్యాఖ్యానించడం గమనార్హం.

ఇరు దేశాలు అంగీకరిస్తేనే మధ్యవర్తిత్వం

- కాశ్మీర్‌పై ఐక్యరాజ్య సమితి చీఫ్
- కాశ్మీర్ వివాద పరిష్కారానికి మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధమన్న యూఎన్వో చీఫ్ రెండు దేశాలు అంగీకరిస్తే మధ్యవర్తిత్వానికి సిద్ధం
- కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, మూడో వ్యక్తి జోక్యం అవసరం లేదంటున్న భారత్



ఐక్యరాజ్య సమితి : కాశ్మీర్ వివాదం చర్చలతోనే పరిష్కారమవుతుందని ఐక్యరాజ్య సమితి (యూఎన్ఓ) చీఫ్ ఆంటోనియో గుటెరస్ పేర్కొన్నారు. కాశ్మీర్ వివాదం పరిష్కరించేందుకు భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య మధ్యవర్తిత్వం చేసేందుకు సుముఖంగా ఉన్నామని ఆయన ఆసక్తి వ్యక్తం చేశారు. కానీ అందుకు భారత్, పాక్ అంగీకారం తెలపాలని ఆయన స్పష్టం చేశారు. రెండు దేశాలు అంగీకారం తెలిపితేనే వివాదం పరిష్కారానికి తమ వంతు కృషి చేయగలుగుతామని ఆయన తెలిపారు. దీనిపై యుఎన్ సెక్రటరీ జనరల్ ప్రతినిధి స్టీఫెన్ దుజార్రిక్ మాట్లాడుతూ, భారత్, పాక్ మధ్య నెలకొన్న కాశ్మీర్ వివాదాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈ వివాదాన్ని పరిష్కరించడంలో మధ్యవర్తిత్వం వహించేందుకు గుటెరస్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాగా, ఐక్యరాజ్య సమితి వేదికపై సమస్య పరిష్కారానికి మధ్యవర్తిత్వం వహించాలని వివిధ సందర్భాల్లో పాక్ కోరగా, కాశ్మీర్ విషయంలో వివాదం లేదని, కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, సమస్య పరిష్కారానికి మూడో వ్యక్తి మధ్యవర్తిత్వం అవసరం లేదని భారత్ పలు మార్లు తేల్చి చెప్పింది. పాక్ కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ భారత బలగాలపై దాడులకు పాల్పడుతుండడంతో జవాన్లతో పాటు, పౌరులు కూడా ప్రాణాలు కోల్పోతున్నారు. దీంతో రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి.

మావోయిస్టు ఉద్యమం 58 జిల్లాలకే పరిమితం

- బలగాల దాడితో పల్చనవుతున్న క్యాడర్
- రాత్రి, పగలు బలగాల ఆపరేషన్లు
- సీఆర్పీఎఫ్, ఐఏఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, రాష్ట్ర బలగాల భాగస్వామ్యం
- మరో వైపు అభివృద్ధి పనులు



న్యూఢిల్లీ : దేశంలో మావోయిస్టుల ఉనికి క్రమంగా తగ్గుతోంది. ఒకప్పుడు దేశంలోని పలు రాష్ట్రాల్లో నిత్యం హింసాత్మక చర్యలు, దాడులతో మార్మోగిపోయిన మావోయిస్టుల ఉద్యమం భద్రతా బలగాల ఆపరేషన్‌తో క్రమంగా బలహీనపడుతోంది. ప్రస్తుతం 58 జిల్లాల పరిధిలోనే మావోయిస్టుల చర్యలు కనిపిస్తున్నాయి. ఇంటలిజెన్స్ నిఘా, డ్రోన్ల వినియోగం, రాత్రి, పగలు ఆపరేషన్ వంటి చర్యలు ఫలితాలను ఇస్తున్నాయి. దట్టమైన అటవీ ప్రాంతాలను సైతం బలగాలు జల్లెడపడుతున్నాయి. సీఆర్పీఎఫ్ తాజా గణాంకాల ప్రకారం, మావోయిస్టుల ఆధిపత్యం కొనసాగుతున్న జిల్లాల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. 90 శాతానికి పైగా దాడులు బీహార్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా రాష్ట్రాలకే పరిమితమయ్యాయి. 2015లో దేశంలోని తొమ్మిది రాష్ట్రాల పరిధిలో 75 జిల్లాలలో మావోయిస్టుల హింసాత్మక చర్యలు చోటు చేసుకోగా, 2016లో 67 జిల్లాల్లోనే ఈ ఘటనలు జరిగాయి. ఇక 2017లో కేవలం 58 జిల్లాలకే మావోయిస్టుల దాడులు పరిమితమయ్యాయి. సీనియర్ మావోయిస్టు నేతలు, ఇన్‌ఫార్మర్లను ఇంటలిజెన్స్ సమాచారం ఆధారంగా టార్గెట్ చేసుకోవడం సత్ఫలితాలను ఇస్తోంది. సీఆర్పీఎఫ్, ఐఏఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, రాష్ట్ర బలగాలు కలసి సంయుక్త ఆపరేషన్లు కూడా చేపడుతున్నాయి. మరో వైపు మారుమూల ప్రాంతాల్లో పోలీసు స్టేషన్ల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం, మొబైల్ టవర్ల ఏర్పాటు జరుగుతోంది. సీఆర్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ రాయ్ భట్నాగర్ మాట్లాడుతూ, ప్రస్తుతం నక్సల్స్ ప్రభావం మూడు ప్రాంతాలు బస్తర్ – సుకుమా (1,200 చదరపు కిలో మీటర్ల ప్రాంతం), ఆంధ్రా – ఒడిశా సరిహద్దు ప్రాంతం (2,000 చదరపు కిలో మీటర్ల పరిధి), అబూజ్‌మడ్ అటవీ ప్రాంతానికి (4,500 చదరపు కిలో మీటర్లు) పరిమితమైంది. ఈ ప్రాంతాలను భద్రతా బలగాలు పూర్తిగా చేరుకోలేని పరిస్థితి ఉంది అని వివరించారు.

'పద్మావత్'పై కర్ణి సేన పగ

- థియేటర్లు, మాల్స్ దగ్ధం, వందలాది వాహనాలకు నిప్పు
- పోలీసుల కాల్పులు
- అహ్మదాబాద్‌లో పెను విధ్వంసం
- మాల్స్, థియేటర్లపై విరుచుకుపడిన కర్ణి సేన
- గాలిలోకి కాల్పులు జరిపిన పోలీసులు
- మరి నాలుగు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి



అహ్మదాబాద్ : సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో రూపొంది, గురువారం విడుదలకు సిద్ధమవుతున్న 'పద్మావత్' చిత్రానికి రాజ్‌పుత్ కర్ణి సేన నుంచి నిరసనల సెగ ఉవ్వెత్తున ఎగసింది. ఈ సినిమాను ప్రదర్శించేందుకు సిద్ధమైన గుజరాత్ థియేటర్లపై కర్ణి సేన సత్తా చూపింది. అహ్మదాబాద్ వన్ మాల్స్, హిమాలయ తదితర థియేటర్ల వద్ద కర్ణిసేన కార్యకర్తలు అన్నంత పనీ చేశారు. ఇష్టానుసారం విధ్వంసం సృష్టిస్తూ, రోడ్లపై ఉన్న దాదాపు 150 వాహనాలకు నిప్పు పెట్టారు. థియేటర్లలోకి జొరబడి కాల్పులు జరిపారు. అల్లర్లకు దిగిన వందలాది మంది తమను ఎవరూ గుర్తు పట్టకుండా ముందు జాగ్రత్తలు తీసుకుని ఈ దాడులు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగేసరికే పరిస్థితి చెయ్యి దాటిపోయింది. గాలిలోకి కాల్పులు జరిపి, లాఠీచార్జ్ చేసి నిరసనకారులను చెదరగొట్టాల్సి వచ్చింది. గుజరాత్ డీజీపీ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి, అదనపు బలగాలను రంగంలోకి దించారు. మరో వైపు గుజరాత్‌లో హింస జరిగిన గంటల వ్యవధిలోనే మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, హర్యానా రాష్ట్రాల్లో ఆందోళనలు పెరిగిపోయాయి. కాన్పూర్‌లో ఓ షాపింగ్ మాల్‌లోకి ప్రవేశించిన కర్ణి సేన ధ్వంసానికి దిగింది. ఇండోర్, గ్వాలియర్, మొరేనా పట్టణాలతో పాటు ఉజ్జయినిలోనూ ఇదే పరిస్థితి. కర్ణి సేన విధ్వంసం తరువాత, పలు థియేటర్ల యజమానులు ఈ చిత్రాన్ని తాము ప్రదర్శించబోవడం లేదంటూ బోర్డులు పెట్టారు. పలు ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించామని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

మోడీ దావోస్ స్పీచ్‌పై చైనా ఏమందంటే..



బీజింగ్ : ప్రధాని నరేంద్ర మోడీ దావోస్ ప్రసంగంపై చైనా స్పందించింది. అగ్ర దేశాల రక్షణాత్మక విధానాలకు వ్యతిరేకంగా మోడీ గళమెత్తారని ప్రశంసించింది. ప్రపంచీకరణను ప్రోత్సహించడం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు దిక్సూచీలా వ్యవహరించడంలో ఇరు దేశాల ఆలోచన ఒకటేనని చైనా పేర్కొంది. రక్షణాత్మక వైఖరులను ఎండగట్టడం, ప్రపంచీకరణను ప్రోత్సహించడం వంటి ఉమ్మడి ఆలోచన వైఖరులను భారత్, చైనా కలిగి ఉన్నాయని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి హు చునింగ్ పేర్కొన్నారు. గత ఏడాది దావోస్ ప్రసంగంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రక్షణాత్మక విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడిన విషయాన్ని ఈ సందర్భంగా హు గుర్తు చేశారు. ప్రపంచ ఆర్థికాభివృద్ధికి తోడ్పడే ప్రపంచీకరణను ముందుకు తీసుకువెళ్లేందుకు భారత్ సహా అన్ని దేశాలతో చైనా సమన్వయం పెంచుకుంటుందని స్పష్టం చేశారు. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాల మెరుగుదలకు చైనా కట్టుబడి ఉందన్నారు.

అట్టుడుకుతున్న ఒడిశా



భువనేశ్వర్ : అత్యాచారానికి గురై ఆత్మహత్య చేసుకున్న గిరిజన బాలిక ఘటనలో న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ బుధవారం రాష్ట్ర బంద్‌కు పిలుపు ఇచ్చాయి. దీంతో ఒడిశా వ్యాప్తంగా జన జీవనం స్తంభించింది. దుకాణాలు, పలు వ్యాపార సంస్థలు, మార్కెట్లు, కార్యాలయాలు, బ్యాంకులు, పాఠశాలలు, కళాశాలలు మూతపడ్డాయి. భువనేశ్వర్, సంబల్‌పూర్, భద్రక్ తదితర ప్రాంతాల్లో నిరసనకారులు రైల్ రోకో చేయడంతో రైళ్లు నిలచిపోయాయి. దీంతో వందలాది ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. కొన్ని చోట్ల విద్యార్థుల పరీక్షలను కూడా వాయిదా వేశారు. హింసాత్మక సంఘటనలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు పెద్ద ఎత్తున భద్రతా ఏర్పాట్లు చేశారు. బారికేడ్లు తోసేసి రాష్ట్ర సెక్రటేరియట్ వైపు దూసుకువెళ్లేందుకు ప్రయత్నించిన దాదాపు 200 మంది కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భువనేశ్వర్‌లో చాలా ప్రాంతాల్లో ఆందోళనకారులు రోడ్లపై నిరసన చేపట్టారు. వాహనాల రోకపోకలను అడ్డగించి ఆందోళన చేశారు. కటక్, పూరి, బరంపురం, సంబల్‌పూర్, బాలాసోర్, భద్రక్, సుందర్‌గఢ్, జగత్‌సింగ్‌పూర్, జాజ్‌పూర్, కోరాపుట్ తదితర ప్రాంతాల్లో బంద్ ప్రభావం తీవ్రంగా కనిపించింది. కోరాపుట్ జిల్లాలోని కుందులి ప్రాంతంలో మూడు నెలల క్రితం 14 ఏళ్ల గిరిజన బాలికపై యూనిఫామ్‌లో ఉన్న నలుగురు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడగా ఆమె ఘటన జరిగిన వంద రోజుల అనంతరం పోలీసులు, అధికారులు, వైద్యులు మానసికంగా వేధిస్తున్నారని ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. దోషులను పట్టుకోవాలని, ఘటనపై సీబీఐ విచారణకు ఆదేశించాలని పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

'పద్మావత్' వివాదంపై కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు

- సినిమా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలి
- ఇలాగైతే పెట్టుబడులు, ఉద్యోగాలు రావు
- పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రారు
- చరిత్రలోనే రెండోసారి మూతపడ్డ అద్భుతమైన కోట
- జౌహార్ కోసం 1900 మహిళల రిజిస్ట్రేషన్
- చిత్తోర్ కోటలో సామూహిక జౌహార్‌కు యత్నాలు
- ఉద్రిక్తతల మధ్య మూతపడ్డ కోట



న్యూఢిల్లీ : గురువారం విడుదల అవుతున్న బాలీవుడ్ మూవీ 'పద్మావత్'కు వ్యతిరేకంగా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఆందోళనలు జరుగుతున్నాయి. పలు చోట్ల హింసాత్మక ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. నిరసన కార్యక్రమాలు, వాటిని అదుపు చేయడంలో వైఫల్యాలు మన దేశానికి వచ్చే పెట్టుబడులపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఆయన అన్నారు. సినిమాను విడుదల చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సుప్రీం కోర్టు, ఇతర వ్యవస్థలు విఫలమైన పక్షంలో పెట్టుబడులపై ఎలాంటి ఆశలు పెట్టుకోవద్దని ట్విట్టర్ వేదికగా ఆయన సూచించారు. దేశీయ పెట్టుబడిదారులు కూడా ఇన్వెస్ట్‌మెంట్లకు వెనుకంజ వేస్తారని చెప్పారు. ఇప్పటికే పతనావస్థలో ఉన్న మన ఆర్థిక వ్యవస్థను ఇది మరింత దెబ్బ తీస్తుందని హెచ్చరించారు. ఇదే సమయంలో ఉద్యోగాల కల్పనపై ఇది పెను ప్రభావం చూపుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం ఒక్క సినిమానే విడుదల చేయించలేకపోతే, సురక్షితంగా ప్రదర్శించలేకపోతే ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఎవరు సాహసిస్తారని కేజ్రీవాల్ ప్రశ్నించారు. సినిమా ప్రదర్శనను అడ్డుకోరాదంటూ సుప్రీం కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన తరువాత కూడా రాజ్‌పుత్ కర్ణి సేన కార్యకర్తలు హింసకు పాల్పడడం, గురువారం 25న (సినిమా విడుదల రోజు) జనతా కర్ఫ్యూ ఉంటుందని హెచ్చరించిన నేపథ్యంలో కేజ్రీవాల్ ఈ మేరకు ట్వీట్ చేశారు. మరో వైపు దావోస్‌లో భారత ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ, పెట్టుబడులకు భారత్ స్వర్గధామమని చెప్పారు. భారత్‌కు ఇన్వెస్టర్లు తరలి రావాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ నేపథ్యంలో, కేజ్రీవాల్ వ్యాఖ్యలు నేరుగా ఆయనకు కౌంటర్ ఇచ్చేవే.

'పద్మావత్' దెబ్బ



సంజయ్ లీలా భన్సాలీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కించిన 'పద్మావత్' సినిమాను అడ్డుకోరాదని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ రాజస్థాన్‌లో ఈ సినిమా విడుదల కావడం కష్టంగానే కనిపిస్తోంది. రాజ్‌పుత్ కర్ణి సేన కార్యకర్తలు చేస్తున్న ఆందోళనలు తీవ్ర రూపం దాలుస్తుండడంతో డిస్ట్రిబ్యూటర్లు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ సినిమాను ప్రదర్శించలేమని వారు చేతులెత్తేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజస్థాన్‌లోని అద్భుతమైన చిత్తోర్ కోట మూత పడింది. 'పద్మావత్' విడుదలైతే వందలాది మంది రాజ్‌పుత్ స్త్రీలు మూకుమ్మడిగా ఈ కోటలో ఆత్మహత్యకు (జౌహార్) పాల్పడతారని రాజ్‌పుత్ కర్ణి సేన హెచ్చరించింది. ఈ క్రమంలో వారు భారీ సంఖ్యలో కోటలోకి చొచ్చుకువెళ్లేందుకు యత్నించారు. వారిని భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. కోటను మూసి వేశాయి. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ కోట మూతపడడం చరిత్రలోనే ఇది రెండోసారి. రాణి పద్మావతి ఇతర మహిళలతో కలసి ఈ కోటలోనే జౌహార్‌కు పాల్పడిందని అంటారు. అగ్నిలోకి దూకి ఆమె ఆత్మహత్య చేసుకుందని ఓ కథనం ప్రచారంలో ఉంది. మొత్తం 1900 మంది మహిళలు జౌహార్ కోసం రిజిస్టర్ చేసుకున్నారని కర్ణి సేన ప్రతినిధి తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోను సినిమాను విడుదల కానివ్వబోమని కర్ణి సేన నేత లోకేంద్ర సింగ్ కల్వీ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో పలువురు కర్ణి సేన సభ్యులను పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా అరెస్ట్ చేశారు.

కాక్‌పిట్‌లో పైలట్ల ఫైట్ : చర్యలు తీసుకున్న డీజీసీఏ



న్యూఢిల్లీ : జెట్ ఎయిర్‌వేస్ విమానంలో పైలట్ల మధ్య వాదన ముదిరి చెంపదెబ్బలు కొట్టుకునేంత వరకు వెళ్లిన వివాదంపై డీజీసీఏ చర్యలు తీసుకుంది. ఘటనకు వివరాల్లోకి వెళితే, ఈ నెల 1న లండన్‌లోని హీత్రూ విమానా శ్రయం నుంచి 324 మంది ప్రయాణికులు, 14 మంది సిబ్బందితో ముంబలోని ఛత్రపతి శివాజీ టెర్మినస్‌కు బయలుదేరిన జెట్ ఎయిర్‌వేస్ విమానం గాలిలో ఉండగా, సీనియర్ పైలట్, మహిళా కో పైలట్ మధ్య వివాదం రేగి ఒకరిని ఒకరు కొట్టుకున్నారు. దీంతో ఆమె ఏడుస్తూ కేబిన్ నుంచి బయ టకు వచ్చేసింది. అనంతరం ప్రయాణికుల రక్షణను గాలికి వదిలేసి పైలట్ కూడా బయటకు వచ్చేశాడు. దీంతో విమానంలోని ప్రయాణికులు బెంబేలెత్తి పోయారు. అనంతరం కేబిన్ క్రూ జోక్యంతో వివాదం ముగిసింది. విమానం క్షేమంగా ముంబయిలో ల్యాండ్ అయింది. అనంతరం దీనిపై విచారణ చేపట్టిన డీజీసీఏ గొడవ పడిన ఇద్దరు పైలట్లను తాత్కాలికంగా విధుల నుంచి తప్పిం చింది. తాజాగా వారిద్దరి లైసెన్సును ఐదేళ్ల పాటు రద్దు చేస్తున్నట్లు డీజీసీఏ చీఫ్ బీఎస్ భుల్లార్ ప్రకటించారు.

ముంబయిలో ఒవైసీకి చేదు అనుభవం



ముంబయి : ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చేదు అనుభవం ఎదురైంది. దక్షిణ ముంబయిలోని నాగ్‌పడాలో మంగళవారం రాత్రి జరిగిన ఓ బహిరంగ సభలో ఒవైసీ ప్రసం గిస్తుండగా గుర్తు తెలియని ఒక వ్యక్తి ఆయనపై బూటు విసిరాడు. అయితే, అది ఆయనకు తగ లకుండా, కొంచెం పక్క నుంచి వెళ్లిపోయింది. ఘటనతో ఏమాత్రం బెదరని ఒవైసీ ఆ తరు వాత తన ప్రసంగాన్ని యథాతథంగా కొనసాగించారు. ఈ ఘటన రాత్రి 9.45 గంటల సమయంలో చోటు చేసుకుంది. ట్రిపుల్ తలాక్‌పై ఆయన ప్రసంగిస్తుం డగా ఈ ఘటన జరిగింది. ట్రిపుల్ తలాక్‌ను సాధారణ ప్రజలు, ముఖ్యంగా ముస్లింలు అంగీకరించడం లేదనే విషయాన్ని అధికార పక్ష నేతలు గుర్తించడం లేదని ఈ సందర్భంగా ఒవైసీ మండిపడ్డారు. వారంతా అసహనంతో ఉన్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడు కోవడం కోసం అవసరమైతే ప్రాణాలను సైతం పణంగా పెడతానని చెప్పారు. మహాత్మా గాంధీ, నరేంద్ర దభోల్కర్, గోవింద్ పన్సారేలను చంపిన హంతకుల భావజాలాన్నే తనపై బూటు దాడి చేసిన వారు కూడా అనుసరిస్తున్నారని అన్నారు. విద్వేష భావజా లంతోనే ఇలాంటి దాడులు జరుగుతున్నాయని అన్నారు. ఇలాంటి వ్యక్తులు రోజురోజుకూ బలోపేతం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిజాలు మాట్లాడనీయకుండా ఇలాంటి దాడులు తనను అడ్డుకోలేవని చెప్పారు.

గణతంత్ర దినోత్సవానికి హాజరు కాబోతున్న దేశాల అధినేతలు వీరే

న్యూఢిల్లీ : 2018 గణతంత్ర దినోత్సవ వేడుకలకు దేశ రాజధాని ఢిల్లీ సిద్ధమైంది. ఈ ఏడాది వేడుకకు పది మంది ఆగ్నేసియా దేశాల అధినేతలు హాజరు కానుండడంతో రక్షణ, భద్రతా చర్యల మీద అధికారులు శ్రద్ధ వహిస్తున్నారు. వేదిక చుట్టూ బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్, వందల సంఖ్యలో వ్యక్తిగత బలగాల మోహరింపు వంటి చర్యలు తీసుకుంటున్నారు. ఆగ్నేయాసియా దేశాలైన థాయిలాండ్, వియత్నాం, ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, మయన్మార్, కాంబోడియా, లావోస్, బ్రూనైల నుంచి అధినేతలు, వారి సిబ్బందికి కావాల్సిన ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఇక వేడుకకు హాజరు కాబోతున్న దేశాల అధినేతల వివరాల్లోకి వెళితే, ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో, సింగపూర్ ప్రధాని లీ సైన్ లూంగ్, వియత్నాం ప్రధాని గువెన్ జువాన్ ఫుక్, మలేషియా ప్రధాని డాతో శ్రీ మహ్మద్ నజీబ్ బిన్ తున్ హాజీ అబ్దుల్ రజాక్, థాయిలాండ్ ప్రధాని జనరల్ ప్రయూత్ చాన్ ఓ చా, మయన్మార్ స్టేట్ కౌన్సిల్ ఆంగ్ సాన్ సూ కీ, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు రోడ్రిగో డ్యుటేర్ట్, బ్రూనై సుల్తాన్ థాంగ్లాన్ సిసౌలిత్, కాంబోడియా ప్రధాని హున్‌సెన్ హాజరు కానున్నారు.

రైల్వే ట్రాక్ మీద కాశ్మీర్ వ్యక్తి ప్రాణాంతక విన్యాసం



శ్రీనగర్ : కాశ్మీర్‌కు చెందిన ఓ కుర్రాడు చేసిన ప్రాణాంతక విన్యాసం వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. ఈ వీడియో ఎప్పుడు రికార్డు చేశారో తెలియదు కానీ, మంగళవారం సాయంత్రం ఇది సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. కాశ్మీరీ సంప్రదాయ కుర్తా ధరించిన ఓ వ్యక్తి రైల్వే ట్రాక్ మధ్యలో పడుకోవడం, తరువాత అతని మీదుగా రైలు వెళ్లడం వీడియోలో చూడవచ్చు. ఈ వీడియోను చూసినవారందరూ చాలా అసహనానికి గురై జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దు ల్లాకు ఫిర్యాదు చేశారు. ఈ వీడియోపై ఆయన స్పందిస్తూ, 'సాహసాలు చేయ డం కోసం మరీ ఈ స్థాయికి దిగజారడం నిజంగా మూర్ఖత్వం' అని అర్థం వచ్చే లా ట్వీట్ చేశారు. ఈ వీడియో ట్రెండింగ్‌గా మారి అందరూ అనుకరించక ముందే ఆ వీడియోలో ఉన్న వ్యక్తిపై, తీసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలు వురు నెటిజన్లు ఒమర్ అబ్దుల్లాను కోరారు.

భారత సంతతి వ్యక్తిని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించిన అమెరికా



వాషింగ్టన్ : భారత సంతతికి చెందిన ఐసిస్ ఉగ్రవాది సిద్ధార్థ్ ధార్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. బ్రిటన్‌లో ఉండే సిద్ధార్థ్ హిందూ మతం నుంచి ఇస్లాంకు మారాడు. పేరును అబూ రుమైసాగా మార్చుకున్నాడు. ప్రస్తుతం ఇతన్ని 'న్యూ జిహాదీజాన్'గా పిలుస్తున్నారు. ఐసిస్‌లో అతను సీనియర్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నట్టు పలు పత్రికలు కథనాలను ప్రచురించాయి. యాజిదీ తెగకు చెందిన నిహాద్ బరకత్ అనే బాలికను అపహరించి అక్రమ రవాణా చేశాడు సిద్ధార్థ్. 2014లో తన భార్య, పిల్లలతో కలసి యూకే నుంచి సిరియాకు వెళ్లి ఐసిస్‌లో సిద్ధార్థ్ చేరాడు. వీరిద్దరి నుంచి ఉగ్రవాద ముప్పు పొంచి ఉందని తన దేశ పౌరులతో పాటు, అంతర్జాతీయ సమాజాన్ని కూడా అమెరికా హెచ్చరించింది. జిహాదీ జాన్‌గా పేరు గాంచిన మొహమ్మద్ ఎమ్వాజీ స్థానంలో సిద్ధార్థ్‌ను ఐసిస్ నియమించినట్టు సమాచారం. 2016 జనవరిలో ఐసిస్ విడుదల చేసిన వీడియోలో ముసుగుతో కనిపించిన ఉగ్రవాది సిద్ధార్థేనని భావిస్తున్నారు. బ్రిటన్ కోసం గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలతో పలువురు బందీలను హత్య చేసినప్పుడు ఆ వీడియోను చిత్రీకరించారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
25 జనవరి 2018
12
సూర్య స్పోర్ట్స్

'ఆసియా'లో ఆడేందుకు సైనాను ఒప్పిస్తాం

న్యూఢిల్లీ : భారత షట్లర్ సైనా నెహ్వాల్ ప్రస్తుతం ఇండోనేషియా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్ 500 టోర్నీ కోసం జకార్తలో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. కాగా ఫిబ్రవరి 6 నుంచి 11 వరకు మలేసియాలో జరిగే ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్‌లో తాను పాల్గొనలేనని తెలుపుతూ తాజాగా సైనా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(బాయ్)కు లేఖ రాసింది. ఐతే బాయ్ మాత్రం ఛాంపియన్‌షిప్‌లో ఆడించేందుకు సైనాను వదులుకోవాలని అనుకోవట్లేదు. ఇందుకు కారణం లేకపోలేదు. థామస్, ఉబర్ కప్ ఫైనల్స్ మే 20-27 మధ్య జరగనున్నాయి. ఈ టోర్నీల్లో ఆడాలంటే భారత్ ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రదర్శన కనబరచాలి. ఇందు కోసం సింధు, సైనా, కృష్ణప్రియ, రుత్విక గద్దెతో కూడిన మహిళల జట్టును పంపాలని భావిస్తున్నారు. ఐతే మార్చి 14-18 మధ్య జరిగే ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లాండ్‌లో పాల్గొనాలని భావించిన సైనా ఈ టోర్నీకి సిద్ధమయ్యే క్రమంలోనే తాను ఛాంపియన్‌షిప్‌లో ఆడలేనని పేర్కొంటూ లేఖ రాసింది. దీంతో బాయ్ నిర్వాహకులు ఆలోచనలో పడ్డారు. ఈ విషయమై సైనాతో చర్చించి.. ఆడేందుకు ఆమెను ఒప్పిస్తామని తెలిపింది. మరి బాయ్ ప్రతిపాదనకు సైనా ఒక మెట్టు దిగి వస్తుందా లేదా అన్నదే ప్రశ్న.



సిందేసిన సీమర్స్





- తొలిరోజే నేలకూలిన పదకొండు వికెట్లు
- వాండరర్స్‌లో కష్టాల్లో కోహ్లీ సేన
- ఒంటరి పోరాటంతో పరువు దక్కించిన విరాట్ కోహ్లీ
- జిడ్డు ఆటతో అండగా నిలిచిన పుజారా
- చెరో అర్ధ శతకం నమోదు...
- బుధవారం ప్రారంభమైన మూడో టెస్టు
- భారత తొలి ఇన్నింగ్స్ 187 ఆలౌట్
- సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్ 6/1

జొహానెస్‌బర్గ్ : ప్రదర్శనలో మార్పేమీ లేదు. అంతా అంతకు ముందులాగే! ఇద్దరు నిలిచారు. మిగతా వారు పెవిలియన్‌కు వరుస కట్టారు. ఆచితూచి ఆడే ప్రయత్నమే చేయలేదు. కాసేపు ఒపిక పడదామన్న ఆలోచనే లేదు. ఇంకేముంది దక్షిణాఫ్రికాతో జరుగుతున్న చివరి టెస్టు తొలి రోజే కోహ్లీసేన గాడి తప్పింది. ఒడుదొడుకులకు లోనై ప్రయాణిస్తున్న నావను మధ్యలోనే వదిలేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 187 పరుగులకే కుప్పకూలింది. కోహ్లీ, పుజారా, భువనేశ్వర్ మినహా అందరూ విఫలమయ్యారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి సఫారీ జట్టు 6/1తో నిలిచింది.

ఈ సారి కోహ్లీనే

వాండరర్స్ పిచ్ పచ్చికతో కళకళలాడుతున్నా టాస్ గెలిచిన టీమిండియా సారథి కోహ్లీ అనూహ్యంగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఓపెనింగ్‌కు దిగిన లోకేశ్ రాహుల్ (0) ఏడు పరుగుల వద్ద, మురళీ విజయ్ (8; 32 బంతుల్లో 1 ఫోర్లు) 13 పరుగుల వద్ద పెవిలియన్‌కు చేరుకున్నారు. రాహుల్‌ను ఫిలాండర్, మురళీని రబాడ ఔట్ చేశారు. ఈ క్రమంలో సారథి విరాట్ కోహ్లీ (54; 106 బంతుల్లో 9 ఫోర్లు), ఛతేశ్వర్ పుజారా (50; 179 బంతుల్లో 8 ఫోర్లు) మూడో వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఎప్పుడూ దూకుడుగా ఆడే కోహ్లీ ఈ సారి భిన్నంగా ఆచితూచి ఆడాడు. ఆఫ్‌సైడ్ దేహానికి దూరంగా వెళ్తున్న బంతులను అస్సలు పట్టించుకోలేదు. అంది వచ్చిన బంతుల్ని తనదైన కళాత్మకత జోడించి బౌండరీలుగా మలిచాడు. అర్ధశతకం సాధించిన వెంటనే కోహ్లీని ఎంగిడి ఔట్ చేశాడు. స్లిప్‌లో గాల్లోకి లేచిన బంతిని డివిలియర్స్ అద్భుతంగా ఒడిసి పట్టాడు. అప్పుడు జట్టు స్కోరు 97.

నిలకడగా పుజారా

ఇక పుజారా అనవసర తప్పులు చేయకూడదన్న ఉద్దేశంతో అత్యంత నెమ్మదిగా ఆడాడు. ఎంతలా అంటే 54 బంతుల వరకు అతడు పరుగుల ఖాతానే తెరవలేదు. ఇదీ ఓ రికార్డే! సఫారీలు విసురుతున్న చురకత్తుల్లాంటి బంతుల్ని చక్కగా కాచుకున్నాడు. రెండో టెస్టులో రనౌట్ అయిన నేపథ్యంలో ఈసారి అలాంటి ప్రమాదకర పరుగుల కోసం ప్రయత్నించలేదు. రహానె (9)తో కలిసి నిలకడగా ఆడుతూ అడపా దడపా బౌండరీలు బాదుతూ అర్ధశతకం సాధించాడు. ఈ క్రమంలో రహానెను మోర్కెల్ వికెట్ల ముందు దొరకబుచ్చుకుని ఔట్ చేశాడు. ఆ తర్వాత జట్టు స్కోరు 144 వద్ద పుజారాను ఫెహ్లుక్‌వాయో ఐదో వికెట్‌గా పెవిలియన్ పంపించాడు. ఇది ఆటను మలుపు తిప్పింది. దీంతో టీమిండియా వికెట్ల పతనం వేగవంతం అయింది. 144 వద్దే పార్థివ్ (2), హార్దిక్ పాండ్య (0) ఔటయ్యారు.

పట్టు వదలని భువి

కోహ్లీ, పుజారా తర్వాత అత్యంత ఆకట్టుకుంది భువనేశ్వర్ (30; 49 బంతుల్లో 4 ఫోర్లు) పోరాట పటిమ. చేతిలో వికెట్లు లేకున్నా అతడు చూపిన ఆటతీరు ముగ్ధుల్ని చేస్తుంది. దక్షిణాఫ్రికా పేసర్ల బంతుల్ని కాచుకొని అతడు లాంగాన్, లాగాఫ్‌లో నాలుగు చక్కని బౌండరీలు సాధించాడు. టీమిండియా కథ ముగిసిందన్న క్రమంలో వెలకట్టలేని విధంగా 30 పరుగులను జట్టుకు అందించాడు. షమి (8), ఇషాంత్ (0), బుమ్రా (0 నాటౌట్) అండతో పరుగులు సాధించాడు. 197 పరుగుల వద్ద భువిని రబాడ ఔట్ చేయడంతో భారత ఇన్నింగ్స్ ముగిసింది. రబాడ 3, మోర్కెల్ 2, ఫిలాండర్ 2, ఫెహ్లుక్‌వాయో 2 వికెట్లు తీశారు.

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ 6/1

తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన ఆతిథ్య జట్టును వికెట్ తీసి దెబ్బకొట్టాడు భువి. జట్టు స్కోరు 3 వద్ద ఓపెనర్ ఎయిడెన్ మార్క్రమ్ (2)ను ఔట్ చేశాడు. 6 ఓవర్లకు తొలి రోజు ఆట ముగిసే సరికి డుప్లెసిస్ సేన వికెట్ నష్టపోయి 6 పరుగులు చేసింది. డీన్ ఎల్గర్ (4 బ్యాటింగ్; 18 బంతుల్లో), నైట్ వాచ్‌మన్ రబాడ (0 బ్యాటింగ్; 10 బంతుల్లో) క్రీజులో ఉన్నారు.

పుజారా 50.. పరుగు లేకుండానే సంబరం

పరుగు లేకుండానే అర్ధశతకం ఏమిటనే కదా మీ సందేహం. అదే చెప్తా. ఆతిథ్య దక్షిణాఫ్రికాతో జరుగుతోన్న చివరి టెస్టులో భారత నయావాల్ చతేశ్వర పుజారా అరుదైన ఘనతను అందుకున్నాడు. అదేంటో తెలుసా.. 50 బంతులు ఎదుర్కొన్న పుజారా ఒక్క పరుగు కూడా సాధించలేకపోవడం. ఔను. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగింది భారత్. 3.1వ ఓవర్లో ఫిలాండర్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ డీకాక్‌కు క్యాచ్ ఇచ్చిన ఓపెనర్ కేఎల్ రాహుల్ పరుగుల ఖాతా తెరవకుండానే ఔటయ్యాడు. రాహుల్ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు పుజారా. 3.2 నుంచి 19.5వ ఓవర్ల మధ్య పుజారా 50 బంతులను ఎదుర్కొన్నాడు. కానీ, ఒక్క పరుగు కూడా చేయలేదు. ఆ తర్వాత 21.3వ ఓవర్లో ఎంగిడి వేసిన బంతిని ఎదుర్కొన్న పుజారా ఒక పరుగు తీసి తన పరుగుల ఖాతాను తెరిచాడు. అప్పటికి పుజారా ఎదుర్కొన్న బంతుల సంఖ్య 54. అర్ధ శతకానికిపైగా బంతులు ఎదుర్కొన్న పుజారా మొదటి పరుగు తీయడంతో భారత ఆటగాళ్ల ముఖాల్లో ఒక్కసారిగా నవ్వులు విరిశాయి. మైదానంలో కోహ్లీ-పుజారా, డ్రస్సింగ్ రూమ్‌లో కూర్చొని ఉన్న ఆటగాళ్లు నవ్వుతూనే కనిపించారు. గతంలో 2016లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో పుజారా 35 బంతులు ఎదుర్కొని ఒక్క పరుగు కూడా చేయలేదు. 1962-63 సీజన్‌లో ఇంగ్లాండ్ ఆటగాడు జేటీ ముర్రే 79 బంతులు ఎదుర్కొని ఒక్క పరుగు కూడా చేయలేదు. 1992-93 సీజన్‌లో భారత మాజీ ఆటగాడు రవిశాస్త్రి దక్షిణాఫ్రికాపై ఇదే పిచ్‌పై 9 పరుగులు సాధించిన అనంతరం.. మరో పరుగు చేయడానికి 68 బంతులు ఎదుర్కోవడం గమనార్హం.

ధోనీ సలహాలు తీసుకో నీకే మంచిది



న్యూఢిల్లీ : ఫిట్‌నెస్, నైపుణ్యాల గురించి భారత క్రికెట్ జట్టు మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీతో ఒకసారి ఫోన్‌లో మాట్లాడాలని.. ఇందులో ఎలాంటి తప్పులేదని పాక్ సారథి సర్ఫరాజ్ అహ్మద్‌కు సలహా ఇచ్చాడు ఆ జట్టు మాజీ సారథి మహమ్మద్ యూసుఫ్. అసలు ఇప్పుడు ధోనీతో మాట్లాడమని సర్ఫరాజ్‌కు ఎందుకు సలహా ఇవ్వాల్సి వ చ్చిందనేదే కదా మీ సందేహం. ఎందుకంటే ప్రస్తుతం పాకిస్థాన్-న్యూజిలాండ్ మధ్య టీ20 సిరీస్ జరుగుతోంది. తొలి టీ20లో పాక్ ఓటమి పాలైంది. అంతకుముందు వన్డే సిరీస్‌లో పాక్ వైట్‌వాష్‌కు గురైంది. ఇరు జట్ల మధ్య జరిగిన తొలి టీ20లో సర్ఫ రాజ్ అహ్మద్ 9 పరుగులు చేసి అనూహ్యంగా ఔటయ్యాడు. 10వ ఓవర్లో మిచెల్ శాంట్నర్ వేసిన బంతిని ఎదుర్కొనే క్రమంలో సర్ఫరాజ్ అదుపు తప్పి కిందపోయాడు. తన వికెట్ కాపాడుకునేందుకు కాలును క్రీజులోకి పెట్టేందుకు ప్రయత్నించి స్టంప్ ఔట్ అయ్యాడు. ఓ మ్యాచ్‌లో భారత ఆటగాడు ధోనీ ఇలాగే ఔటయ్యే క్రమం నుంచి తప్పించుకున్నాడు. అప్రమత్తంగా ఉన్న ధోనీ కాలును క్రీజులో పెట్టి తన వికెట్ కాపాడుకున్నాడు. ఇలాంటి నైపుణ్యాలను ధోనీ నుంచి నేర్చుకోవాలని సర్ఫరాజ్‌కు సలహా ఇచ్చాడు యూసుఫ్. సారథిగా, వికెట్ కీపర్‌గా మహేంద్ర సింగ్ ధోనీ భారత జట్టుకు అపూర్వ విజయాలు అందించాడు. ఇప్పటికే కెప్టెన్సీ బాధ్యతల నుం చి తప్పుకున్న అతడు కోహ్లీ వెనుక నిలబడి అన్నీ తానే చూ సుకుంటున్నాడు. సర్ఫరాజ్ తన ఫిట్‌నెస్, ఆటలో నైపు ణ్యాలను పెంచుకోవడానికి ధోనీని ఫాలో అవ్వాలి. ఈ క్రమంలో అతనికి ఫోన్ చేసి మాట్లాడినా తప్పులేదు.

రాజకీయాల వల్లే ఈ పరిస్థితి : అక్తర్

న్యూఢిల్లీ : రెండు దేశాల్లోని ప్రస్తుత రాజకీయాల కారణంగా యాషెస్ తరహాలో భారత్‌సపాక్ మ్యాచ్‌లు చూ డలేకపోతున్నామని పాకిస్థాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు దేశాల ఆటగాళ్లు, బోర్డులు మ్యాచ్‌లకు సుముఖంగానే ఉ న్నారని వెల్లడించారు. ముంబయి పే లుళ్ల నేపథ్యంలో 2008 నుంచి దా యాది దేశాలు పూర్తిస్థాయి ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడని సంగతి తెలిసిందే. 2012లో చిన్న సిరీస్ ఆడినా ప్రస్తుతం దానికీ తావులేని పరిస్థితులు ఉన్నాయి. దాయాది దేశాల మధ్య జరిగే హోరా హోరీ క్రికెట్ సమరాలను ఆటగాళ్లు ఆస్వాదించలేక పోతున్నందుకు బాధగా ఉంది. యాషెస్‌తో పాటు భారత్‌సపాక్ సిరీస్‌లు సైతం అతిపెద్దవి. సిరీస్‌లు జరగకపోవడం వల్ల రాత్రికిరాత క్రికెటర్లు హీరోలుగా మారలేకపోతున్నారు. పాక్ ఆటగాళ్లకు భారత్‌లో ఎంతో అభిమానం లభించేది. భారతీయులు నన్నెంతో ప్రేమించారు. ప్రతిభను ప్రదర్శించి ప్రస్తుత పాక్ క్రీడాకారులు అదే ప్రేమను పొందాలని నేను కోరుకుంటున్నాను అని అక్తర్ పేర్కొన్నారు. ఆసియా టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భాగంగా 1999లో కోల్‌కతాలో జరిగిన మ్యాచ్‌లో వరుస బంతుల్లో సచిన్, ద్రవిడ్‌ను ఔట్ చేసిన అక్తర్ పాక్‌లో రాత్రికిరాత గొప్ప హీరో అయ్యారు. భారత్, పాక్ మధ్య మ్యాచ్‌లు జరగాలి. ఇది జరగకపోతే అనవసరమైన ప్రకటనలు చేయడం మానుకోవాలి. ప్రస్తుతం రెండు జట్లు ఐసీసీ టోర్నీల్లో మాత్రమే తలపడుతున్నాయి.

హోమ్ గ్రౌండ్‌లో ఆరంభ వేడుకకు నో



ముంబై : ఈ ఏడాది ఐపీఎల్-2018 ఆరంభ వేడుక కోసం ఇప్పటి నుంచే కసరత్తులు ప్రారంభించారు నిర్వాహకులు. ఐతే గత ఏడాదిలా ప్రతి జట్టు హోం గ్రౌండ్‌లో ఆరంభ వేడుక నిర్వహించే ఆనవాయితీని తప్పిం చారు. ఏప్రిల్ 6న ముంబయిలో ఇంతకు ముందెన్నడూ జరగని రీతిలో ఆరంభ వేడుకలు నిర్వహించాలని నిర్వాహకులు యోచిస్తున్నట్లు సమాచారం. ఏప్రిల్ 7 నుంచి టోర్నీలో మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. ముంబయిలోనే తొలి మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో 11వ సీజన్ ఐపీఎల్ ఆరంభ వేడుకలను ఎలా నిర్వహించాలి. ఎంత బడ్జెట్ కేటాయించాలన్న దానిపై నిర్వాహకులు తాజాగా చర్చించారు. గతేడాది ప్రతి జట్టు తన హోం గ్రౌండ్‌లో మొదటి మ్యాచ్ జరగడానికి ముందు ఆరంభ వేడుకలు నిర్వహించారు. ఈ ఏడాది ఇలా వద్దని ఒక ఆరంభ వేడుకనే అంగరంగ వైభవంగా నిర్వహించాలని తుది నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. సుమారు రూ.50కోట్లతో వేడుకలు నిర్వహించాలని అనుకుంటున్నారట. అంతేకాదండోయ్ ప్రపంచవ్యాప్తంగా పేరొందిన పాప్ గాయనీ గాయకులతో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసే యోచనలో ఉన్నారట. అనుకున్నట్లు జరిగితే ఈ ఏడాది ఐపీఎల్ ఆరంభ వేడుకలు అభిమానులను మరింతగా అలరించడం ఖాయం. ఏప్రిల్ 7 నుంచి ప్రారంభమయ్యే ఈ మెగా టోర్నీ మే 27తో ముగియనుంది. టోర్నీలో తొలి మ్యాచ్‌తో పాటు ఫైనల్‌కు ముంబయి ఆతిథ్యం ఇవ్వనున్న విషయం తెలిసిందే.

2019 ఎన్నికల్లో అద్భుతాలు చేస్తానని చెప్పటం లేదు



- ఏ పార్టీకీ పక్షపాతిని కానని చెబుతున్నాం
- నాది లెఫ్ట్‌వింగ్ కాదు - రైట్ వింగ్ కాదు
- బాధ్యతతో కూడిన రాజకీయాలు చేయాలి
- సమస్యల పరిష్కారానికి ఎంతకైనా సిద్ధం
- కుల, మత, ప్రాంతీయ తత్వాలకు వ్యతిరేకం
- ఓటు బ్యాంకు రాజకీయాలు చేయను
- దాడులకు ప్రతి దాడులు చేయం
- సామాజిక మార్పు కోసమే రాజకీయాల్లోకి..
- నల్గొండ ఫ్లోరోసిస్, శ్రీకాకుళం ఉద్దానం బాధితుల సమస్యలు కదిలించాయి
- ఖమ్మం కార్యకర్తల సమావేశంలో జనసేన నేత పవన్ కళ్యాణ్

(ఖమ్మం-సూర్యప్రతినిధి) : 2019 ఎన్నికల్లో తమ పార్టీ అద్భుతాలు సృష్టిస్తుందని చెప్పటంలేదని జనసేన పార్టీ అధినేత పవన కళ్యాణ్ అన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పర్యటనలో భాగంగా బుధవారం ఖమ్మం వచ్చిన ఆయన ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. కొత్తగూడెం నుంచి బయలుదేరిన పవన్ కళ్యాణ్ జూలూరుపాడు, ఏన్కూరు, తల్లాడ, వైరా,కొణిజర్ల మీదగా ఖమ్మం చేరుకున్నారు. యంబి గార్డన్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తలతో సమావేశ మైయ్యారు. ఈ సందర్భంగా తనపై వస్తున్న విమర్శలను ప్రస్తావిస్తూ ఏపార్టీకి తాను పక్షపాతిని కాదని కాంగ్రెస్ పార్టీలోని పెద్దలంటే గౌరవమని అన్నారు. వి. హనుమంతరావు సమస్యలను చూసేందుకు తన వెంట ఇంటింటికి రావాలని అంటున్నాడని అంటూ ఆయన్ను కాంగ్రెస్ పార్టీ సియం అభ్యర్థిగా ప్రకటిస్తేకచ్చితంగా ఆయన వెంట వెళ్ళేందుకు సిద్దమేనని ప్రకటించారు. మార్పుకోసమే రాజకీయాల్లో వచ్చానని తనకు కులం, మతం, ప్రాంతం లేదని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమపై దాడులు చేసినా భరిస్తానని కొట్టండి, తిట్టండి, దాడిచేయండి అయినా తాను మాట్లాడానని తెలిపారు. తనకు ద్వేషించే వారి గూరించి పట్టించుకోనని పేర్కొన్నారు. ప్రేమించే వారికి సమయం కేటాయిస్తానన్నారు. అంబేద్కర్, పూలే, కాన్షీరామ్, ఆలోచనా విధానాలకు అనుగుణంగా నడుచుకుంటామని తెలిపారు. మార్పు అనేది ఒకరోజులో కూడా రాదని లెనిన్ అన్న మాటలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. పరిస్థితులకు అనుగుణంగా మార్పుకోసం మనం ప్రయత్నంచేయాలన్నారు. మనదేశంలో కులాలను అర్థంచేసుకోవాలన్నారు. ముందు కులాలు ఐక్య కావల్సిన అవసరం ఉందన్నారు. తనకు కులం, మతం, ప్రాంతం లేదని కులాల మార్పుకోరే యువత రాజకీయాల్లో రావాలని పిలుపు నిచ్చారు. ఉడుకు నెత్తురు అవసరం ఈ సమాజానికి ఎంతైనా అవసరం ఉందన్నారు. అవినీతి లేని రాజకీయాలు కావాలని అందుకు యువత నడుం బిగించాలన్నారు. రాజకీయాలంటే సరదాకోసం కాకుండా బాధ్యతగా పనిచేయాలని అన్నారు. అందుకు తాను పూర్తికాలం రాజకీయాల్లో వచ్చానని తన ప్రస్తానం ఆగదన్నారు. రాజకీయాల్లో దిశా, నిర్దేశం చేయాలని అందుకు తగ్గట్లుగా రకరకలా వ్యూహాలు ఎత్తుగడలు వేసే సత్తా తనకుందన్నారు. కులాలను అర్థం చేసుకోవటంతో వారికి సరైన ప్రాతినిథ్యం కల్పించాలన్నారు. ఏదో ఒక సీటు ఇస్తే సామాజిక న్యాయం జరిగినట్లు కాదని పేర్కన్నారు. వెనకబడిన కులాల రాజకీయ సామాజిక రంగాల్లో ఎందుకు ముందుకు రాలేక పోతున్నాయనే సమీక్ష జరగాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ కూల నిర్మూలన జరగాలని కోరుకున్నప్పటికి ఇంతవరకు జరగలేదని ఆవేదన వ్యక్తంచేశారు. నా చివరి శ్వాస వరకు కార్యకర్తలకు అండగా ఉండి సమస్యల పరిష్కారంకోసంకృషిచేస్తానన్నారు. మతాల ప్రస్తావన లేకుండా ఉండాలంటే మనమంతా బారతీయులం అనే భావన రావాలన్నారు. అప్పుడే మతాల ప్రస్తావన ఉండదన్నారు. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యను గురించి ప్రస్తావిస్తూ తన రాజకీయ ప్రవేశానికి అదో కారణమన్నారు. దాన్ని పరిష్కరించేందుకు తాను పూనుకుంటే రాజకీయాలు అడ్డువచ్చాయని ఈ సందర్భంగా ప్రస్తావించారు. శ్రీకాకుళం ఉద్దానం, నల్గొండ ఫ్లోరెసిస్ సమస్యను పరిష్కరించేందుకు తనకు అండగా ఉండాలని కార్యకర్తలకు కోరారు. స్థానిక సమస్యలను గుర్తించండి జనం దగ్గరకు వెళ్లండి అని కార్యకర్తలకు ఉద్బోద చేశారు. సాంఘుకి సంక్షేమ హస్టళ్లలో సమస్యలను ఆధ్యనం చేసి తనకు నివేదిక పంపాలని కోరారు. కొత్తగూడెం నుంచి వస్తుండగా దారిలో తాను చూసిన సాంఘుకి సంక్షేమ హస్టల్ ను బయట నుంచి చూశానన్నారు. తనకు సమస్యల మీదనే ఆవేశం కాని ఏవరిమీద వ్యక్తిగత ద్వేషం లేదన్నారు. అపారమైన ఖనిజ సంపద, బంగారు యువత మనకు ఉన్నప్పటికి ప్రజల ఆకలి కేకలు తీరటం లేదని ఆవేశంగా అన్నారు. నిజమైన సామాజిక మార్పుకోసం జనసేన పనిచేస్తుందన్నారు. అందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు.

సచిన్-ఎ బిలియన్ డ్రీమ్స్



న్యూఢిల్లీ : మాస్టర్ బ్లాస్టర్ సచిన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన సినిమా సచిన్ : ఎ బిలియన్ డ్రీమ్స్. గత ఏడాది విడుదలైన ఈ సినిమా ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ వేదికపై ఈ సినిమా రెండు అవార్డులను కైవసం చేసుకుంది. 11వ టెహ్రాన్ ఇంటర్నేషనల్ ఎఫ్ఐసీటీఎస్ ఫెస్టివల్-2018లో బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ ఫిల్మ్ అవార్డును ఈ సినిమా దక్కించుకుంది. జనవరి 16 నుంచి 18 వరకు ఈ ఫెస్టివల్ నిర్వహించారు. ఒలింపిక్, పారాలింపిక్ కమిటీలు, ఆ దేశ క్రీడా, సాంస్కృతిక శాఖలకు చెందిన మంత్రులు సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీడలకు సంబంధించిన సినిమాలకు మాత్రమే ఈ ఫెస్టివల్‌లో అవార్డులు ప్రకటిస్తారు. డాక్యుమెంటరీ విభాగంలో పలు దేశాలకు చెందిన సినిమాల నుంచి సచిన్: ఎ బిలియన్ డ్రీమ్స్‌కు గట్టి పోటీ ఎదురైంది. వాటన్నింటినీ వెనక్కినెట్టి సుదీర్ఘ డాక్యుమెంటరీ విభాగంలో సచిన్ సినిమా దర్శకుడు జేమ్స్ ఎరిక్సన్ బెస్ట్ డైరెక్టర్ అవార్డును కైవసం చేసుకున్నాడు. అలాగే సుదీర్ఘ డాక్యుమెంటరీ సినిమా విభాగంలో ఈ సినిమా బెస్ట్ ఫిల్మ్ అవార్డును దక్కించుకుంది. బెస్ట్ డైరెక్టర్ అవార్డును ఎరిక్సన్... బెస్ట్ ఫిల్మ్ అవార్డును నిర్మాత రవి భాగ్‌చంద్క అందుకున్నారు. ఈ సందర్భంగా ఎరిక్సన్ మాట్లాడుతూ.. నాకు దక్కిన అరుదైన గౌరవాల్లో ఇది ఒకటి. సచిన్ సినిమా కోసం అతన్ని, అతని కుటుంబసభ్యులను, సహచర ఆటగాళ్లతో మాట్లాడాను. అలాగే ప్రత్యర్థి జట్ల ఆటగాళ్లతోనూ సచిన్ గురించి చర్చించా అని ఆయన తెలిపారు. గత ఏడాది మే 26న విడుదలైన ఈ సినిమా హిందీ, మరాఠీ, ఇంగ్లిష్, తమిళ్, తెలుగు భాషల్లో విడుదలై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·